


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




సంపుటి: 04 సంచిక: 185 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ 14 బుధవారం ఆగస్టు 2024 పేజీలు: 8 వెల: రూ. 6/-

# మునిగేదెవరూ... తేలేదెవరూ...




పార్టీ విలీనంపై రెండు పార్టీల పరిస్థితి

తప్పుడు ప్రచారాలపై కోర్టుకు వెళ్తామంటున్న బీఆర్ఎస్

బీజేపీ, బీఆర్ఎస్ ఒకటే అంటున్న కాంగ్రెస్

ఎవరితో దోస్తీ లేదంటున్న కమల దళం

తెరపైకి కోవర్టు రాజకీయం

బీజేపీలో బీఆర్ఎస్ విలీనమట?. అంటూ సోషల్ మీడియాలో మొదలైన ప్రచారం అబద్ధమని చెప్పుకోడానికి ఇరుపార్టీల నేతలు నానా తంటాలు పడుతున్నారు.తప్పుడు ప్రచారం చేసిన వారిని కోర్టుకు ఈడుస్తామని బీఆర్ఎస్ హెచ్చరిస్తుంటే? అసలు అలాంటి ఊసేలేదంటూ బీజేపీ నేతలు మొత్తు కొంటున్నారు. ఇదే సమయంలో ఈ ప్రచారానికి మరింత మసాలా దట్టిస్తూ కాంగ్రెస్ నేతలు పండగ చేసుకుంటున్నారు.ఎవరు పుట్టించారో? ఎందుకు పుట్టించారో? ఏం ఆశిస్తున్నారో? కానీ, బీజేపీలో బీఆర్ఎస్ విలీనమనే ప్రచారం రెండు పార్టీలకు ఇబ్బందికరంగా మారిందంటున్నారు.ఈ పరిస్థితుల్లో ప్రతిపక్షంగా రెండు పార్టీలూ చేతులు కలిపి ప్రభుత్వంపై పోరాడటానికి కూడా భయపడాల్సిన పరిస్థితి ఏర్పడిందంటున్నారు.

హైదరాబాద్, ఆగస్టు 13 తెలంగాణ రాజకీయం మయా రంజుగా నడుస్తోంది. రోజుకో ఇష్యూపై నేతలు మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. లేటెస్ట్‌గా బీజేపీ నేతల తీరుపై నిప్పులు చెరిగారు బీఆర్ఎస్ నేతలు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఒకటేనని మళ్లీ రచ్చ మొదలెట్టారు. తెలంగాణలో షాడో మంత్రుల పాలన నడుస్తోందంటూ ధ్వజమెత్తారు. తెలంగాణలో ప్రతిపక్ష పార్టీలు రెండు విలీన ప్రచారంతో ఉక్కబోత అనుభవిస్తున్నాయి?.. మాకు.. మాకూ ఏ సంబంధం లేదు నమ్మండి మహాప్రభో అంటూ చెప్పుకోవడానికి నానాపాట్లు పడుతున్నాయి?. ఇంతకీ విలీన ప్రచారం ఎందుకు జరుగుతోంది?ఈ ప్రచారంలో వాస్తవమెంత? ఈ ప్రచారంతో మునిగేదెవరు?తేలేదెవరు?.?నిజం గడపదాటేలోపు? అబద్ధం ఊరంతా తిరిగొస్తుందంటా?. ఈ సామెత ఎవరు చెప్పారోగానీ? రాష్ట్రంలో బీఆర్ఎస్, బీజేపీ నేతలు ఇప్పుడు ఇదే పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. బీజేపీలో బీఆర్ఎస్ విలీనమట?. అంటూ సోషల్ మీడియాలో మొదలైన ప్రచారం అబద్ధమని చెప్పుకోడానికి

మిగతా 2లో

## కాగ్నిజెంట్ విస్తరణకు నేడే ముహూర్తం

కొత్త క్యాంపస్‌కు సీఎం రేవంత్ శంకుస్థాపన

ముగిసిన విదేశీ పర్యటన



2

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశీ పర్యటన ముగిసింది. నేడు హైదరాబాద్‌కు తిరిగిరానున్నారు. ప్రముఖ ఐటీ దిగ్గజ సంస్థ కాగ్నిజెంట్ హైదరాబాద్‌లో తమ కొత్త క్యాంపస్‌ను నిర్మాణం చేయనున్న నేపథ్యంలో నేడు ఉదయం సిఎం రేవంత్‌రెడ్డి దానికి శంకుస్థాపన చేయనున్నారు.

## గురుకుల విద్యార్థినికి అండగా సీఎం రేవంత్ రెడ్డి

ప్రభుత్వ ఖర్చుతో నిమ్స్ లో వైద్యం

కోలుకుంటోన్న ములుగు విద్యార్థిని కార్తీక

గురుకుల పాఠశాల భవనంపై నుంచి కిందపడి తీవ్రగాయాలపాలైన విద్యార్థిని కొయ్యడ కార్తీకకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అండగా నిలిచారు. ప్రభుత్వ ఖర్చుతో వైద్యం అందించాలని ఆయన సీఎం కార్యాలయ అధికారులను ఆదేశించారు.

## అదానీతో దేశానికి నష్టం.. రాష్ట్రానికి లాభమా?

తెలంగాణాను అదానీకి అప్పగిస్తే సహించం

ఢిల్లీలో పోరాటం.. ఇక్కడమో రెడ్ కార్పెట్ పరుస్తారా

రాహుల్‌గాంధీని ప్రశ్నించిన కేటీఆర్

రాష్ట్రాన్ని అదానీకి అప్పగిస్తే సహించం కాంగ్రెస్‌కు అధికారమిచ్చిన పాపానికి తెలంగాణను అదానీకి అప్పగించాలని చూస్తే సహించబోమని, రాష్ట్ర భవిష్యత్తును అంధకారం చేయాలని ప్రయత్నిస్తే చూస్తూ ఊరుకోబోమని కేటీఆర్ హెచ్చరించారు.



2

## ఒక్కటై పోరాడుదాం... హక్కులు సాధిద్దాం

రాష్ట్రంలో నెలరోజుల్లో కులగణన చేయొచ్చు

జూలూరు 'మావాటా మాకే'లో వక్తలు

2




## పెరగనున్న భూముల విలువ

17లోగా తుది నిర్ణయం

భూముల విలువ 15 శాతం పెరిగే అవకాశం !

హైదరాబాద్, ఆగస్టు 13 తెలంగాణలో భూముల విలువ పెంపుపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ప్రక్రియపై ప్రభుత్వం ఇప్పటికే కసరత్తు పూర్తి చేసింది. భూముల విలువ పెంపుపై ఈ నెలఖారులో ప్రజల నుంచి అభ్యంతరాలు, అభిప్రాయాలు స్వీకరించనున్నట్లు తెలుస్తోంది. ఈ నెల 17లోగా దీనిపై ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. సెప్టెంబర్ లేదా అక్టోబర్ లో భూముల విలువ పెంపు అమల్లోకి తేనున్నట్లు తెలుస్తోంది. వ్యవసాయ భూముల ధరలు 50 నుంచి 100 శాతం, వ్యవసాయేతర భూముల విలువ 15 శాతం పెరగనున్నట్లు సమాచారం.ఏ భూముల విలువ ఎక్కడ, ఎంతమేర పెంచాలనే దానిపై ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేసింది. వీటిపై ఈ నెలాఖరులో అభ్యంతరాలు, అభిప్రాయాలు స్వీకరించనుందని సమాచారం. ఆ తర్వాత భూముల విలువ పెంపుపై ప్రభుత్వంతుది నిర్ణయం తీసుకోనుందని తెలుస్తోంది. అలాగే పెంచిన భూముల విలువ అమలుపై ఈ నెల17లోగా ప్రభుత్వం ఓ నిర్ణయం తీసుకోనుందని సమాచారం. గతంలో నిర్ణయించిన మేర ఈ నెల 1వ తేదీ నుంచి పెంచిన భూముల ధరలు అమల్లోకి రావాల్సి ఉంది. కానీ ఇటీవల రిజిస్ట్రార్లు, సబ్ రిజిస్ట్రార్లు బదిలీ చేయడంతో ఈ ప్రక్రియ వాయిదా



పడింది. అలాగే బహిరంగ మార్కెట్ లో భూముల ధరలపై మరింతగా అధ్యయనం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వం భూముల విలువ పెంచనున్నట్టు ప్రకటించడంతో రాష్ట్రంలో రిజిస్ట్రేషన్లు జోరందుకున్నాయిరాష్ట్రంలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో సాగునీటి వసతులు ఉన్న భూముల ధరలు ఎకరం రూ.30-రూ.40 లక్షల వరకు పలుకుతున్నాయి. సాగునీటి సదుపాయం లేని చోట్ల భూముల ధరలు ఎకరం రూ.15 -రూ.20 లక్షల వరకు ఉన్నాయి. అయితే ప్రభుత్వం లెక్కల ప్రకారం... వీటి విలువ మాత్రం రూ.16 వేల నుంచి రూ.2 లక్షల వరకు మాత్రమే ఉన్నాయి. దీంతో ప్రభుత్వ ధరలు, బహిరంగ మార్కెట్ ధరల్లో

మిగతా 2లో

## అధికారులు వస్తుంటారు..పోతుంటారు

## నేను లోకల్

ఎంఎల్ఎ దానం నాగేందర్



హిమాయత్‌నగర్ : జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధి నందగిరిహిల్స్ హూడా లేఔట్ ఘటనపై అధికారులకు ప్రివిలేజ్ మోషన్ నోటీసులు ఇస్తానని ఖైరతాబాద్ ఎంఎల్ఎ దానం నాగేందర్ హెచ్చరించారు. జిహెచ్ఎంసి ఎన్‌ఫోర్స్‌మెంట్, విజిలెన్స్ అండ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ (హైడ్రా) కమిషనర్ ఏవి రంగనాథ్‌ను ఉద్దేశించి ఆయన ఘాటు వాఖ్యలు చేశారు. రంగనాథ్‌కు కొత్తగా వచ్చిన పదవి ఇష్టంలేనట్లుగా ఉందని

మిగతా 2లో

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

## పెరగనున్న భూముల విలువ !

భారీగా వ్యత్యాసం ఉంటుంది. ఈ వ్యత్యాసాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం భూముల విలువను పెంచేందుకు నిర్ణయించింది. హైవేలు, రోడ్ల పక్కన ఉన్న వ్యవసాయ భూములు పలు చోట్ల ఎకరం రూ.కోటి వరకు పలుకుతుంది. దీంతో వ్యవసాయ భూముల విలువ భారీగా పెంచాలని ప్రభుత్వం భావిస్తుంది. అలాగే ప్లాట్ల విలువను 15 శాతం వరకు పెంచనున్నట్టు తెలుస్తోందిబీఆర్ఎస్ సర్కార్ 2021, 2022లో వ్యవసాయ, వ్యవసాయేతర భూముల విలువను వరుసగా పెంచింది. గతంలో బహిరంగ మార్కెట్ లో ధరలను బట్టి 30 నుంచి 50 శాతం పెంచారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం భూముల వాస్తవ, మార్కెట్ విలువల మధ్య భారీ తేడాలు లేకుండా చూడాలని, ఈ మేరకు భూముల విలువ పెంచాలని అధికారులను ఆదేశించింది. ప్రభుత్వ నిర్ణయంపై ఇప్పటికే కలెక్టర్ల కమిటీ మార్కెట్ విలువలను అధ్యయనం చేసి, భూముల విలువ ప్రతిపాదనలు రూపొందించింది. భూముల విలువ పెంపుపై స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖ సైతం క్షేత్రస్థాయి అధ్యయనం చేసి నివేదిక రూపొందించింది. రాష్ట్రంలోని సరాసరిగా 30 నుంచి 40 శాతం మేర భూముల విలువ పెరిగే అవకాశం ఉందని సమాచారం.

## కాగ్నిజెంట్ విస్తరణకు నేడే ముహూర్తం

హైదరాబాద్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశీ పర్యటన ముగిసింది. నేడు హైదరాబాద్‌కు తిరిగిరానున్నారు. ప్రముఖ ఐటీ దిగ్గజ సంస్థ కాగ్నిజెంట్ హైదరాబాద్‌లో తమ కొత్త క్యాంపస్‌ను నిర్మాణం చేయనున్న నేపథ్యంలో నేడు ఉదయం సిఎం రేవంత్‌రెడ్డి దానికి శంకుస్థాపన చేయనున్నారు. కాగ్నిజెంట్ సీఈఓ రవికుమార్ కూడా ఈ కార్యక్రమానికి హాజరవుతారు. సిఎం విదేశీ పర్యటనలో పెట్టుబడులకు సంబంధించి బిజీబిజీగా గడిపారు. విదేశాల్లో జరిగిన సమావేశాల్లో తెలంగాణలో పెట్టుబడులు పెట్టడం వల్ల ఉండే అవకాశాలు, వాటికి ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాల గురించి సిఎం ఆయా కంపెనీల ప్రతినిధులకు వివరించారు. ఈ పర్యటనలో సిఎం తో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఖైరతాబాద్ డిసిసి అధ్యక్షుడు రోహిణ్ రెడ్డి ఈ పర్యటనలో పాలుపంచుకున్నారు.

## గురుకుల విద్యార్థినికి అండగా సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్:** గురుకుల పాఠశాల భవనంపై నుంచి కిందపడి తీవ్రగాయాలపాలైన విద్యార్థిని కొయ్యడ కార్తీకకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అండగా నిలిచారు. ప్రభుత్వ ఖర్చుతో వైద్యం అందించాలని ఆయన సీఎం కార్యాలయ అధికారులను ఆదేశించారు. సీఎం సూచన మేరకు హైదరాబాద్ నిమ్స్ లో కార్తీకకు వైద్యులు ఆపరేషన్ నిర్వహించారు. ప్రస్తుతం ఆ విద్యార్థిని కోలుకుంటోంది. ములుగు జిల్లా కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న కార్తీక ఈ నెల 9న ప్రమాదవశాత్తు స్కూల్ మూడో అంతస్తు నుంచి కిందపడిపోయింది. దీంతో నడుము భాగంలో తీవ్రగాయాలయ్యాయి. గురుకుల అధికారులు విద్యార్థినిని తొలుత వరంగల్ ఎంజీఎం ఆస్పత్రి కి, అక్కడి నుంచి హైదరాబాద్ నిమ్స్ కు తరలించారు.నిమ్స్ న్యూరో సర్జన్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ తిరుమల్ గారి బృందం మంగళవారం నాడు కార్తీకకు ఆపరేషన్ నిర్వహించింది. ప్రస్తుతం ఐసీయులో విద్యార్థిని కోలుకుంటున్నట్లు డాక్టర్లు తెలిపారు. కార్తీక కు కావాల్సిన వైద్యం ఖర్చులను పూర్తిగా ప్రభుత్వమే భరించనున్నది. ముఖ్యమంత్రి కార్యాలయం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు గారు నిమ్స్ డైరెక్టర్ బీరప్ప గారితో మాట్లాడి కార్తీక కోలుకునేంత వరకు వైద్యం అందించాలని సూచించారు. పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క కూడా కార్తీక ఆరోగ్య పరిస్థితిపైన ఎప్పటికప్పుడు నిమ్స్ డాక్టర్లను అడిగి తెలుసుకుంటున్నారు.

## మునిగేదెవరూ...తేలెదెవరూ...?

ఇరుపార్టీల నేతలు నానా తంటాలు పడుతున్నారు.తప్పుడు ప్రచారం చేసిన వారిని కోర్టుకు ఈడుస్తామని బీఆర్ఎస్ హెచ్చరిస్తుంటే? అసలు అలాంటి ఊసేలేదంటూ బీజేపీ నేతలు మొత్తు కొంటున్నారు. ఇదే సమయంలో ఈ ప్రచారానికి మరింత మసాలా దట్టిస్తూ కాంగ్రెస్ నేతలు పండగ చేసుకుంటున్నారు.ఎవరు పుట్టించారో? ఎందుకు పుట్టించారో? ఏం ఆశిస్తున్నారో? కానీ, బీజేపీలో బీఆర్ఎస్ విలీనమనే ప్రచారం రెండు పార్టీలకు ఇబ్బందికరంగా మారిందంటున్నారు. ఈ పరిస్థితుల్లో ప్రతిపక్షంగా రెండు పార్టీలూ చేతులు కలిపి ప్రభుత్వంపై పోరాడటానికి కూడా భయపడాల్సిన పరిస్థితి ఏర్పడిందంటున్నారు. రాజకీయ వ్యూహాలు రచించడంలో అపర చాణుక్యుడిగా పేరు తెచ్చుకున్న మాజీ సీఎం కేసీఆర్‌కే ఇలాంటి సంకట స్థితి ఎదురుకావడం?. ఈ క్లిష్ట పరిస్థితి నుంచి ఆయన ఎలా బయటపడతారనేది ఆసక్తి పుట్టిస్తోంది.వాస్తవానికి బీజేపీలో బీఆర్ఎస్ విలీనమన్న ప్రస్తావన రెండు పార్టీల నేతలు అసలు ఊహించలేకపోతున్నారు. నిజమో అబద్ధమో తేలకపోయినా.. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీతో పొత్తుతో వెళ్లాలనే ప్రయత్నం బిఆర్ఎస్ చేసిందనే టాక్ నడిచింది. అదప్పుడు పట్టాలెక్కలేదు. అయితే పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ పూర్తిగా డీలా పడిపోవడంతో ఇక విలీన ప్రచారం జోరందుకుంది. ఆ దిశగా రెండు వైపుల నుంచి ఎలాంటి కదలిక లేకపోయినా, అసలు అలాంటి అవసరం ఇప్పుడు రెండు పార్టీలకూ ఏ మాత్రం లేకపోయినా?. ఈ ప్రచారానికి ప్రభుత్వ పెద్దలు ఎక్కువ ప్రాధాన్యమివ్వడం ఆసక్తికరంగా మారింది.అసెంబ్లీ ఎన్నికల ముందు బీఆర్ఎస్, బీజేపీ మధ్య సత్సంబంధాలు ఉన్నాయనే ప్రచారంతోనే రెండు పార్టీలూ నష్టపోయాయనే విశ్లేషణలు ఉన్నాయి. ఆ తర్వాత రెండు పార్టీలు పొత్తులు కుదుర్చుకునేందుకు ప్రయత్నిస్తున్నాయనే ప్రచారంతో లోక్ సభ ఎన్నికల్లో కారుకు గండి పడింది. ఇక ఇప్పుడు ఆ రెండు పార్టీలూ కలిసిపోనున్నాయనే ప్రచారంతో బీజేపీ, బీఆర్ఎస్ ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయిబీఆర్ఎస్ నేత వివేకానంద. రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీలు కలిసి పనిచేస్తున్నాయని ఆయన విమర్శించారు. ఆ రెండు పార్టీల మధ్య బంధం రోజురోజుకూ బలపడుతోందన్నారు. అంతేకాదు కేంద్రమంత్రి బండి సంజయ్‌పైనా ఘాటుగా రియాక్ట్ అయ్యారు. సీఎం రేవంత్ రెడ్డికి బండి సంజయ్ కోవర్టులా మారారని కీలక వ్యాఖ్యలు చేశారు. అసలు బండి సంజయ్ కేంద్ర మంత్రి కాదని.. సీఎం రేవంత్ రెడ్డికి సహాయ మంత్రిగా పనిచేస్తున్నారని వివేకానంద హాట్ కామెంట్స్ చేయడం ఇప్పుడు తెలంగాణలో చర్చనీయాంశమైంది. సీఎం రేవంత్‌రెడ్డిపైనా విమర్శలు గుప్పించారు వివేకానంద. బీజేపీ నేతలపై రేవంత్ రెడ్డి పొగడ్తల వర్షం కురిపిస్తున్నారన్నారు. ఢిల్లీలో కుస్తీ, గల్లీలో దోస్తీ అంటూ మండిపడ్డారు. కాంగ్రెస్, బీజేపీ స్నేహం వల్ల రాష్ట్రానికి ఉపయోగం లేకపోగా.. నష్టం ఎక్కువ జరుగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఆ రెండు పార్టీలకు ప్రజలు? చెరో ఎనిమిది మంది ఎంపీలను గెలిపించినా కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి వచ్చింది గుండు సున్నా అని ఎద్దేవా చేశారు వివేకానంద. రేవంత్‌రెడ్డి బీజేపీతో ఫ్రెండ్‌షిప్‌ను పక్కనపెట్టి పాలనపై దృష్టి పెట్టాలన్నారు.ఇటు మరో బీఆర్ఎస్ నేత రావుల శ్రీధర్ రెడ్డి సైతం బీజేపీ, కాంగ్రెస్ ఒకటేనన్నారు. కేటీఆర్‌ను జైలులో వేస్తామంటున్న బండి సంజయ్?అసలు కేంద్రమంత్రా, ముఖ్యమంత్రా అని ప్రశ్నించారు. తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ కలిసి పని చేస్తున్నాయని.. కిషన్ రెడ్డి, రేవంత్ రెడ్డి, బండి సంజయ్ మధ్య ఓ అవగాహన ఉందన్నారు.అంతకుముందు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా పలుసార్లు ఇవే కామెంట్స్ చేశారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ముమ్మాటికి ఒకటేనంటూ విమర్శలు గుప్పించారు. మరోవైపు కాంగ్రెస్ మాత్రం? బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు ఎప్పటినుంచో ఫ్రెండ్స్ అని ఆ విషయం అందరికి తెలుసంటోంది. ఇటు బీజేపీ సైతం ఏం తగ్గట్లేదు.. హే మాకు ఎవరిదో దోస్తీ లేదు అసలు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలే కలిసి పనిచేస్తున్నాయంటూ కౌంటర్ ఎటాక్‌కి దిగుతున్నారుః

# అదానీతో దేశానికి నష్టం.. రాష్ట్రానికి లాభమా?

**హైదరాబాద్, ఆగస్టు 13 :** కాంగ్రెస్‌కు అధికారమిచ్చిన పాపానికి తెలంగాణను అదానీకి అప్పగించాలని చూస్తే సహించబోమని, రాష్ట్ర భవిష్యత్తును అంధకారం చేయాలని ప్రయత్నిస్తే చూస్తూ ఊరుకోబోమని బీఆర్ఎస్ పార్టీ వరింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు హెచ్చరించారు. హిండెన్‌బర్గ్ నివేదిక నేపథ్యంలో అదానీ–సెబీ వ్యవహారంపై దేశవ్యాప్త ఆందోళనకు కాంగ్రెస్ పిలుపునిచ్చిన సందర్భంగా ఆ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీకి కేటీఆర్ ఎక్స్ వేదికగా పలు ప్రశ్నలు సంధించారు. 'కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న తెలంగాణలో అదే అదానీ కంపెనీకి స్వాగతం పలకడం ద్వంద్వ వైఖరికి నిదర్శనం కాదా? అదానీపై జాతీయ కాంగ్రెస్‌కు ఒక నీతి.. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్‌కు మరో నీతా?' అని ప్రశ్నించారు. 'ఒకవైపు మీరేమో అదానీ–సెబీ ఆరోపణలపై జేపీసీ వేయాలని డిమాండ్ చేస్తున్నారు. దేశవ్యాప్త నిరసనలకు పిలుపునిస్తున్నారు. కానీ, ఇకడ (తెలంగాణలో) మీ కాం గ్రెస్ సీఎం మాత్రం అదానీకి రెడ్‌కార్పెట్ పరుస్తున్నారు. అదానీ కంపెనీకి ద్వారాలు తెరుస్తున్నారు. విద్యుత్తు పంపిణీ వ్యవస్థను ఏకంగా అదానీకే అప్పగిస్తున్నారు' అని కేటీఆర్ ధ్వజమెత్తారు. అదానీ–కాంగ్రెస్ మిలాఖతై లోపాయికారి ఒప్పందాలు చేసుకున్నారనే అనుమానాలకు బలం చేకూరేలా తెలంగాణలో పరిణామాలు ఉన్నాయని విమర్శించారు. అదానీ వల్ల దేశానికి నష్టం అన్నప్పుడు.. తెలంగాణకు లాభమెలా అవుతుందో చెప్పాలని ప్రశ్నించారు.తెలంగాణలో అదానీ కంపెనీల ఆగమనాన్ని రాహుల్‌గాంధీ ఆపగలరా? తమ పార్టీ ముఖ్యమంత్రి నిర్వాకాన్ని నిలదీసే ధైర్యం చేయగలరా? అదానీ పెట్టుబడులకు ఫుల్‌స్టాప్ పెట్టగలరా? రేవంత్‌రెడ్డికి మొట్టికాయలు వేయగలరా? అంత శక్తి రాహుల్‌గాంధీకి ఉన్నదా?' అంటూ రాహుల్‌పై కేటీఆర్ ప్రశ్నల వర్షం కురిపించారు. అదానీపై ఢిల్లీ కాంగ్రెస్‌ది ఒకమాట, గల్లీ కాంగ్రెస్‌ది మరో మాటనా? అని మండిపడ్డారు. అదానీపై కాంగ్రెస్ చేస్తున్న పోరాటంలో చిత్తశుద్ధి కనిపించడం లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. జాతీయ పార్టీగా చెప్పుకునే కాంగ్రెస్‌లో ఈ ద్వంద్వ వైఖరి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం కాదా? అని నిలదీశారు.

## అధికారులు వస్తుంటారు..పోతుంటారు నేను లోకల్

అందుకే తనపై కేసు పెట్టాడని, అధికారులు వస్తుంటారు, పోతుంటారని కానీ తాను లోకల్ అని దానం నాగేందర్ అన్నారు. మంగళవారం హిమాయత్‌నగర్, అవంతి నగర్‌లో స్థానిక కార్పొరేటర్‌తో కలిసి కోటి పది లక్షల వ్యయంతో చేపట్టిన సిసి రోడ్ల అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నందగిరి హిల్స్ హూడా లే ఔట్‌లో ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని తాను అక్కడికి వెళ్ళాలని, జరిగిన విషయాన్ని కూడా రంగనాథ్ దృష్టికి తీసుకువెళ్లానని చెప్పారు.కారంచెడులో దళితులపై జరిగిన దాడుల మాదిరిగా ఇక్కడ కొందరు సొసైటీ వ్యక్తులు గిరిజనులను బెదిరిస్తున్నారని, హైదరాబాద్ కాస్మోపాలిటన్ నగరమని, అన్ని వర్గాల ప్రజల సమస్యలు, సౌకర్యాలు తీర్చడం ప్రజాప్రతినిధిగా తన బాధ్యతని పేర్కొన్నారు. ఈ ఘటనపై సిఎం రేవంత్‌రెడ్డికి ఫిర్యాదు చేస్తానని తెలిపారు. ప్రజాప్రతినిధిగా తన నియోజకవర్గంలో ఎక్కడికైన వెళ్ళే హక్కు ఉందని,తనను అడ్డుకునే అధికారం ఏ అధికారికి లేదని ఆయన మండిపడ్డారు. గతంలో టిడిపి ప్రభుత్వ హయాంలో ప్రజా వ్యతిరేక విధానాలను ఎదిరించినందుకు తనపై కేసులు పెట్టారని, ఈ కేసులు తనకు కొత్తేమి కాదని, తనపై ఇంక ఎన్ని కేసులు పెట్టినా నియోజకవర్గ ప్రజల పక్షాన ఉంటానని తెలిపారు. తనను 6 పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిపించింది అధికారులు కాదని, నా నియోజకవర్గం ప్రజలేనని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.

## ఒక్కటై పోరాడుదాం...హక్కులు సాధిద్దాం

**ఖైరతాబాద్, ఆగస్టు 13:** బీసీలంతా ఒక్కటై పోరాడితనే తమ హక్కులు సాధించుకోగలరని, బీసీల్లో చైతన్యం తెచ్చి పాలకుల కండ్లు తెరిపించాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. కవి, రచయిత జూలూరు గౌరీశంకర్ రాసిన 'మా వాటా మాకే' పుస్తకాన్ని హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ బీసీ భావజాల వ్యాప్తికి 'మా వాటా మాకే' పుస్తకం స్ఫూర్తిని కలిగిస్తుందని కొనియాడారు. ఈ పుస్తకాన్ని వివిధ రూపాల్లో ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉన్నదని చెప్పారు. బీసీల ఆత్మను ఆవిష్కరించే పుస్తకాన్ని గౌరీశంకర్ రాశారని ప్రశంసించారు.

బీసీ కులగణనకు ఏఐసీసీ నేత రాహుల్‌గాంధీ తమకు హామీ ఇచ్చారని, కానీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కులగణన చేపట్టకుండానే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధపడుతుందని జస్టిస్ ఈశ్వరయ్య చెప్పారు. నిజానికి నెల రోజుల్లోనే కులగణన చేయించవచ్చని అభిప్రాయపడ్డారు. బీసీలంతా ఐక్యంగా పోరాడితనే హక్కులు సాధించుకోగలరని పిలుపునిచ్చారు. ముందు వివిధ పార్టీల్లో ఉన్న బీసీ నేతలంతా ఐక్యం కావాలని జస్టిస్ చంద్రకుమార్ పిలుపునిచ్చారు.దేశంలో కులగణన జరిగితే సమాజం చీలిపోతుందంటున్న వారు.. వర్ణ వ్యవస్థతో ఎప్పుడో సమాజాన్ని చీల్చేశారని విమర్శించారు. రిజర్వేషన్లపై ఉన్న 50 శాతం పరిమితిని ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లపై వర్తింపజేయలేదని, బీసీల పరిమితి గురించి మాట్లాడటం వారి ద్వంద్వ వైఖరికి నిదర్శనమని శాసనమండలి వైస్ చైర్మన్ బండా ప్రకాశ్ అభిప్రాయపడ్డారు.జూలూరు రచన బీసీ ఉద్యమానికి దోహదపడుతుందని, ఇది కేవలం ఆలోచనాత్మకమే కాదని, రచయితలోని తపనకు, ఆత్మఘోషకు కూడా అద్దం పడుతుందని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టీ చిరంజీవులు పేర్కొన్నారు. త్వరలోనే బీసీల మహా ఉద్యమాన్ని రుచిచూపిస్తామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ స్పష్టం చేశారు. మిలియన్ మార్చ్, రైతుల ఉద్యమాల స్ఫూర్తిగా సెప్టెంబర్ 1 నుంచి ఉద్యమాలకు శ్రీకారం చుడుతామని వెల్లడించారు. కులగణన చేయిస్తారా? లేక కుర్చీలు వదులుకుంటారో తేల్చుకోవాలని సవాల్ విసిరారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అస్కాని మారుతీసాగర్ అధ్యక్షతన జరిగిన సభలో ప్రొఫెసర్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

వందలాది కేంద్రాల్లో పుస్తకావిష్కరణ: జూలూరు

బీసీల ఐక్యత, రిజర్వేషన్లపై పల్లె నుంచి పార్లమెంట్ వరకు బీసీల వాటా గురించి 'మావాటా మాకే'లో రాశానని పుస్తక రచయిత జూలూరు గౌరీశంకర్ తెలిపారు. రాష్ట్రంలోని 400కు పైగా కేంద్రాల్లో ఈ పుస్తకాన్ని ఆవిష్కరించుకోవడం అరుదైన ఘటనగా అభివర్ణించారు. ఉపాధ్యాయులు, అధ్యాపకులు, బీసీ కవులు, రచయతలు, కుల సంఘాల నేతలు పాల్గొని పుస్తకాన్ని ఆవిష్కరించుకోడం బీసీ చైతన్యానికి నిదర్శనమని చెప్పారు. బీసీల చైతన్యానికి, ఐక్యతకు, స్థానిక సంస్థల్లో సమ వాటా అన్న డిమాండ్‌కు ఇది బలాన్ని చేకూరుస్తుందని జూలూరు ఆశాభావం వ్యక్తం చేశారు.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

## దేవరకొండ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విలేజి డెవలప్మెంట్ సొసైటీ కోఆర్డినేటర్ లావుడియా భాషా నాయక్ కు ఘన సన్మానం...

**అక్షరవిజేత, దేవరకొండ టౌన్** బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దేవరకొండ పట్టణంలోని విలేజ్ డెవలప్మెంట్ సొసైటీ నడిపిస్తున్న కోఆర్డినేటర్ లావుడియా భాష నాయక్ ను బీసీ సంక్షేమ సంఘం నాయకులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. గతం 35 సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలో మారుమూలం ప్రాంతమైనటువంటి దేవరకొండ ప్రాంతంలో అనేక సమస్యల మీద పోరాటం స్వచ్ఛంద సంస్థ ద్వారా కంప్యూటర్ ట్రైనింగ్, కుట్టుమిషన్ల శిక్షణ, ఇవ్వడంతోపాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు కులవత్తుల పైన అవగాహన కార్యక్రమాలు కల్పిస్తున్నందుకుగాను ధన్యవాదాలు తెలిపారు. ముందు ముందు ఈ ప్రాంతానికి ఎన్నో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల నుండి వచ్చేటువంటి పథకాలు లబ్ధి పొందుతూ ఈ ప్రాంతంలో ఉన్నటువంటి విద్యార్థి విద్యార్థులకు నిరుద్యోగులకు స్వయం ఉపాధి శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి ఈ ప్రాంతం అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. సన్మానించిన వారిలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి చొల్లేటి భాస్కరాచారి, స్వర్ణకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కూరెళ్ళ కృష్ణ చారి, బీసీ సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షురాలు చేరుపల్లి జయలక్ష్మి,కొర్ర కిషన్ నాయక్,గౌరోజి బ్రహ్మాచారి,కూరెళ్ళ రామకృష్ణ చారి, ఇనిస్టిట్యూట్ విద్యార్థినిలు పాల్గొన్నారు.



## బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు హర్ ఘర్ తిరంగా జెండా కార్యక్రమంలో భాగంగా ఎస్సీ మోర్చా...

**అక్షరవిజేత, దేవరకొండ టౌన** దేవరకొండ పట్టణ శాఖ అధ్యక్షులు మాతంగి ప్రేమ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాని నీళ్లతో కడిగి శుభ్రపరచి పూలదండలతో సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అంకుర నరసింహ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి సురేష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు ప్రతి ఒక్కరూ ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఆవిష్కరించి మనలో ఉన్న జాతీయ భావాలను తెలియజేస్తూ భారతమాతాకి వందనం సమర్పిస్తూ.ఎందరో మహానుభావులు త్యాగాల వల్ల వచ్చిన స్వాతంత్ర్యం.స్వాతంత్రానికి చిహ్నంగా జాతీయ జెండాను ప్రతీ ఇంటి మీద ప్రతి వాడలో, వీధి వీధినా ఎగరవేయడం మన గర్వకారణం ప్రాంతాలు, మతాలు వేరు అయిన మనమందరం భారతీయులం.... ఇదొక గొప్ప అవకాశం కాబట్టి ప్రతీ ఇంటిపై జాతీయ జెండా ఆవిష్కరించి గర్వంగా భారత్ మాతా కీ జై .. జైహింద్ జై తెలంగాణ చెప్పుకుందాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వస్కుల సుధాకర్, గిరిజన మోర్చా జిల్లా జిల్లా అధ్యక్షులు బాలాజీ నాయక్, గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లేష్ నాయక్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నేతల వెంకటేష్, రూరల్ మండల అధ్యక్షులు పబ్బు సైదులు, పట్టణ ప్రధాన కార్యదర్శి జల్దా భాస్కర్, అంజి నాయక్ , రెడ్డి శంకర్ ,పగిల్ల సాగర్ ,నాగిల్ల ఆంజనేయులు, అంజి నాయక్, చండీశ్వర్, ఎర్ర బిక్షపతి, బిక్షపతి జాదవ్, పగిళ్ళ రామ్, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కమిషనరేట్ పరిధిలో సర్ప్రైజ్ వాహనాల తనిఖీలు

**అక్షర విజేత సిద్దిపేట** రోడ్డు ప్రమాదాల నివారణ గురించి అక్రమ రవాణా నివారణ గురించి, వాహనాల తనిఖీ నిర్వహించడం జరిగింది. ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించకుండా నెంబర్ ప్లేట్ లేని 62 వాహనాలపై కేసులు నమోదు చేయడం జరిగింది. జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 72 నమోదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో రాజీవ్ రహదారిపై మరియు ఇతర రహదారులపై నిన్న సాయంత్రం నుండి రాత్రి వరకు ప్రత్యేకంగా వాహనాల తనిఖీ నిర్వహించడం జరిగింది. వాహనాల తనిఖీలలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 72 నమోదు చేయడం జరిగింది, మరియు నెంబర్ ప్లేట్ లేని వాహనాల 62 కేసులు నమోదు చేయడం జరిగింది. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మరియు డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలు అక్రమ రవాణా నివారించడం గురించి తదితర అంశాలను దృష్టిలో ఉంచుకొని జిల్లా వ్యాప్తంగా వాహనాల తనిఖీ నిర్వహించడం జరిగిందన్నారు. తరచుగా సర్ప్రైజ్ వాహనాల తనిఖీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాలకు నెంబర్ ప్లేట్ తప్పకుండా వేయించుకోవాలని సూచించారు. పోలీస్ అధికారులు సిబ్బంది తరచుగా లాడ్జిలలో తనిఖీలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు లక్ష్మీ బాబు, విద్యాసాగర్, ఉపేందర్, శ్రీను, సైదా, లతీఫ్, శ్రీనివాస్, మరియు సంబంధిత ఎస్ఐలు, పోలీస్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## సిద్దిపేటలో హైందవ సంఘాల ర్యాలీ

**అక్షర విజేత సిద్దిపేట** బంగ్లాదేశ్లో హిందువులపై జరుగుతున్న దాడులను నిరసనగా హైందవ సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు సిద్దిపేటలో బంద్ ప్రశాంతంగా కొనసాగుతుంది. మంగళవారం హైందవ సంఘాలు స్థానిక వెంకటేశ్వర దేవాలయం వద్ద నుంచి శాంతియుత ర్యాలీ నిర్వహించారు. శివాజీ చౌక్, గాంధీ చౌక్, సుభాష్ రోడ్, పాత బస్టాండ్ మీదుగా మెదక్ రోడ్ దాసాంజనేయ దేవస్థానం వరకు ర్యాలీ కొనసాగింది. ర్యాలీ సందర్భంగా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.



## ఏసీబీ వలలో రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్



భూపాల్ రెడ్డి, నివాసం, ఆఫీసులో కొనసాగుతున్న ఏసీబీ సోదాలు

**అక్షర విజేత మహేశ్వరం** ధరణిలో ఒక పని చేసేందుకు రైతుల నుంచి ఎనిమిది లక్షలు డిమాండ్ చేసిన అడిషనల్ కలెక్టర్, భూపాల్ రెడ్డి, తో పాటు సీనియర్ అసిస్టెంట్ మదన్ మోహన్ నివాసాల్లోను ఏసీబీ సోదాలు.

## చలో హైదరాబాద్, ఏబిసిడి వర్గీకరణ విజయోత్సవ సభ



**అక్షర విజేత ముదిగొండ** :-ఏబిసిడి వర్గీకరణ విజయవంతం చేసుకుని ఢిల్లీ నుండి తిరిగి వస్తున్న మన ప్రియతమ నేత శ్రీ మందకృష్ణ మాదిగ కి స్వాగతం పలకడానికి హైదరాబాద్ కి వెళ్తున్న ముదిగొండ మండల ఎమ్మార్పీఎస్ ఇన్చార్జ్ ఎల్ భద్రం మాదిగ .మండల నాయకులు పడిశాల నాగేశ్వరరావు మాదిగ. లంజపల్లి రవీంద్రబాబు మాదిగ. శ్యామలైటి వెంకటేశ్వర్లు మాదిగ. ఆకాష్ మాదిగ. నాగ మాదిగ. తదితరులు పాల్గొన్నారు

## రైతులు కొత్తగారుణం పొందే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి

-ముదిగొండ డిసిసిబి చైర్మన్ తుపాకుల ఎలగొండ స్వామి.

**అక్షర విజేత ముదిగొండ** :-ముదిగొండ సొసైటీ కార్యాలయంలో రుణమాఫీ పొందిన 92 మంది రైతులకు తిరిగి రూ.55లక్షల కొత్త రుణాలను అందజేసిన చైర్మన్ తుపాకుల యలగొండ స్వామి, డిసిసిబి బ్యాంకు మేనేజర్ అలైఖ్య,సీఈఓ వెంకటరత్నం. ఈ నెల15వ తారీకు వరకు రూ.1.50లక్షల లోపు రుణమాఫీ పొందిన రైతులు సొసైటీ కార్యాలయాన్ని సంప్రదించి తిరిగి కొత్తగా రుణం పొందే అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపిన చైర్మన్ యలగొండ స్వామి...కార్యక్రమంలో సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



# రావిచెట్టు హనుమాన్ స్వామికి పల్లకి సేవ



**అక్షర విజేత సిద్దిపేట**సిద్దిపేటలోని శ్రీ రామరాజు రావిచెట్టు హనుమాన్ ఆలయం స్వామివారికి పల్లకి సేవ నిర్వహించారు. శ్రావణమాసం మంగళవారం పురస్కరించుకుని పురోహితులు వైద్య కృష్ణమాచారి నేతృత్వంలో స్వామివారిని పురవీధులలో పల్లకిలో ఊరేగింపు చేపట్టారు. బచ్చు రమేష్, కొమురవెల్లి సుభాష్, మురంశెట్టి సంతోష్, మర్యాల వీరేశం, కాసనగొట్టు హరికిరణ్ శివకుమార్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ

### మహబూబాబాద్ ఎమ్మెల్యే డా॰ మురళి నాయక్




**అక్షర విజేత :మహబూబాబాద్ ప్రతినిధి** మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో మండలానికి చెందిన 103మంది లబ్ది దారులకు కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులను అనగా మొత్తం 1 కోటి 3లక్షల 11వేల 948 రూపాయలను అందజేసిన మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్,పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, డిసిసి అధ్యక్షులు జేన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెద్ద మొత్తంలో మహబూబాబాద్ మండల కేంద్రనికి 103 కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు రావడం చాలా సంతోషకరం అన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ మండల అధ్యక్షులు మరియు పట్టణ నాయకులు పలు వార్డుల కౌన్సిలర్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యూత్ నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చలో హైదరాబాద్ కు తరలిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**అక్షర విజేత,మానకొండూరు:**మూడు దశాబ్దాల ఉద్యమాన్ని విజయతీరాలకు చేర్చి మాదిగ జాతి చిరకాల ఆకాంక్ష అయిన ఎస్సీల వర్గీకరణ సాధించుకొని విజయంతో ఢిల్లీ నుండి హైదరాబాద్ నగరానికి వస్తున్న మాదిగ జాతి మహాత్ముడు మాదిగ జాతి ఆత్మగౌరవ పతాక మహజన నేత మంద కృష్ణ మాదిగన్నకు స్వాగతం తెలిపేందుకు విజయోత్సవ ర్యాలీలో పాల్గొనడం కోసం హైదరాబాద్ కి బయలుదేరిన తిమ్మాపూర్ మండలం ఎమ్మార్పీఎస్ నాయకులు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పారునంది జలపతి, పారునంది రాజయ్య, ఉప్పులేటి రవీందర్, పారునంది మల్లేష్, పారునంది రాజయ్య, పారునంది స్వామి, అక్షయ్ తదితరులు తరలి వెళ్లారు.



# అందరం కలిసి సురక్షిత సింగరేణిని ఆవిష్కరిద్దాం

### రక్షణ లేని ఉత్పత్తి అవసరం లేదు
### కార్మికుల ప్రాణాల కన్నా ఉత్పత్తి ప్రధానం కాదు
### సింగరేణి సీఎండీ ఎన్ బలరామ్ పిలుపు
### సేఫ్టీ, మైన్స్ కమిటీ ప్రతినిధులతో సుదీర్ఘ సమీక్ష
### 11 ఏరియాల నుంచి హాజరైన 1500 మంది ఉద్యోగులు
### రక్షణపై ప్రతి ఏరియా నుంచి సూచనలు చేసిన కార్మికులు




**అక్షర విజేత/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:**బొగ్గు ఉత్పత్తి కన్నా కార్మికుల ప్రాణాలు విలువైనవని రక్షణ లేని ఉత్పత్తి అవసరం లేదని రక్షణపై ఉన్న నియమ నిబంధనలను పాటిస్తూ అందరూ కలిసి సురక్షిత సింగరేణిని ఆవిష్కరించే లక్ష్యంతో పనిచేస్తూ ఉత్పత్తిని సాధించాలని సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ కార్మికులకు పిలుపునిచ్చారు. సింగరేణి చరిత్రలోనే తొలిసారిగా ఆయన 11 ఏరియాలోని మొత్తం 40 గనులు విభాగాలకు చెందిన రక్షణ కమిటీలు వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు మైన్స్ కమిటీ సభ్యులు ఇతర రక్షణ సూపర్వైజర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.
ఎప్పుడూ గనుల్లో మేనేజర్ల సమక్షంలోనే జరిగే ఈ సమావేశాన్ని సంస్థ సీఎండీ స్వయంగా నిర్వహించి నేరుగా సలహాలు సూచనలు స్వీకరించడం ఇదే తొలిసారి కావడంతో కార్మికులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. సింగరేణి సంస్థ అన్ని రంగాలలో అత్యుత్తమ కంపెనీగా నిలిచినప్పటికీ ప్రమాదాల నివారణలు మాత్రం కొంత వెనకబడటం విచారకరమని దీనికి కారణం ఎక్కువగా మానవ తప్పిదాలే అని సీఎండీ పేర్కొన్నారు. ప్రతి పనికి కొన్ని
ఎస్ ఓ పి(సేఫ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్) నిర్దేశించబడ్డాయని వీటిని సరిగా పట్టించుకోక పోవడం వల్ల ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రతి ఒక్కరూ వీటిని పాటించాలన్నారు. కార్మికుల రక్షణకు ఖర్చుకు ఏమాత్రం వెనకాడకుండా సౌకర్యాలు సమకూరుస్తామన్నారు. ఆసుపత్రుల్లో అవసరమైన ప్రత్యేక వైద్య నిపుణులను నియమిస్తున్నామని రామగుండం ఏరియా ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా రూపుదిద్దుతున్నామని హామీ ఇచ్చారు.

సూపర్వైజర్ల ఇతర ఉద్యోగుల కొరతను తీర్చేందుకు 1800 పోస్టులకు ఇప్పటికే నియామకల ప్రక్రియ చేపట్టామని వచ్చే రెండు నెలల్లో ఇది పూర్తవుతుందన్నారు. తద్వారా గనుల్లో సూపర్వైజర్ల కొరత ఉండబోదని స్పష్టం చేశారు. కార్మిక కాలనీలను గెజిటెడ్ కమ్యూనిటీగా తీర్చిదిద్దే లక్ష్యంతో పనిచేస్తున్నామని దీనికి అందరూ సహకరించాలని కోరారు. చాలామంది ఉన్నత చదువులు చదివిన యువకులు ఉద్యోగాలు లేకుండా ఖాళీగా ఉన్నారని అలాంటిది సింగరేణిలో ఉద్యోగ అవకాశం లభించిన వాళ్లంతా అంకితభావం సంస్థ పట్ల కృతజ్ఞతతో పనిచేయాలన్నారు. గనిలో జరిగే ప్రమాదాల కన్నా రోడ్డు ప్రమాదాల్లో యువ కార్మికులు మృతి చెందడం పట్ల ఆయన తీవ్ర విచారం వ్యక్తం చేశారు. రక్షణపై అవగాహనకు ఎంవీటీసీలలో ప్రత్యేక శిక్షణలు ఇప్పించనున్నట్లు అలాగే ఎంవీటీసీలను ఆధునికీకరించనున్నట్లు తెలిపారు.
సమావేశంలో పాల్గొన్న రక్షణ, మైన్స్ కమిటీ సభ్యులు అనేక విలువైన సూచనలు చేశారు. వారసత్వ ఉద్యోగాల కారణంగా ఉన్నత చదువులు చదివిన యువకులు సింగరేణిలో చేరారని వీరికి గనిలో పని చేయడంలో మరింత ప్రత్యేక శిక్షణ అవసరం ఉందని వారు అభిప్రాయపడ్డారు. సీనియర్ కార్మికులు రిటైర్ అవ్వటం వల్ల కొంత అనుభవ రాహిత్యం ఏర్పడుతుందన్నారు. కార్మికులకు నాణ్యమైన బూట్లు అందించాలని గనుల్లో మరింత అధునాత ఆటోమేషన్ జరపాలని సూచించారు. దాదాపు నాలుగు గంటల పాటు సాగిన ఈ సమావేశంలో ప్రతి ఏరియా నుంచి మాట్లాడిన కార్మికులు సీఎండీతో నేరుగా మాట్లాడే అవకాశం లభించడంతో భావోద్వేగాలకు గురయ్యారు.
ఈ సమావేశంలో కొత్తగూడెం నుంచి డైరెక్టర్లు ఎన్ వి కె శ్రీనివాస్(ఆపరేషన్స్ పర్సనల్),
డి.సత్యనారాయణ రావు(ఈ అండ్ ఎం),
జి.వెంకటేశ్వర్ రెడ్డి( పి అండ్ పి) మాట్లాడారు. సమావేశానికి జీఎం(కో ఆర్డినేషన్) ఎస్.డి.ఎం.సుభానీ స్వాగతం పలికారు. జీఎం మార్కెటింగ్ రవి ప్రసాద్, అన్ని ఏరియాల నుంచి జీఎంలు, కార్పోరేట్ జీఎంలు తదితరులు పాల్గొన్నారు.

# టీబీ క్యాంప్ విజయవంతం

### టీబీ నోడల్ పర్సన్ జయప్రకాష్

**అక్షర విజేత రాజోలి:** రాజోలి మండల కేంద్రము పరిధిలోని మాన్ దొడ్డి గ్రామము లో మంగళ వారం జరిగిన టిబి క్యాంప్ విజయవంతంగా జరిగిందని రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టిబి నోడల్ పర్సన్ జయప్రకాష్ తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సిద్దప్ప ఆదేనుసారం, రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మధుబాబు సారథ్యం లో టిబి క్యాంప్ ను నిర్వహించడం జరిగింది అని చెప్పారు, పచ్చర్ల, మాన్ దొడ్డి, ననసూరు, చిన్న ధన్ వాడ, పెద్ద దన్ వాడ గ్రామాలలో ఆశా కార్యకర్తలు ఇంటింటికి తిరిగి క్షయ వ్యాధి లక్షణాలు ఉన్న అనుమానితులను గుర్తించి వారి నుంచి గళ్ళ ను సేకరించి గళ్ళ పరీక్ష కొరకు జిల్లా కేంద్రం నకు గళ్ళ డబ్బా లను తరలించడం జరిగిందని అన్నారు,52 మంది నుంచి గళ్ళ ను సేకరించామని ఆయన అన్నారు. గళ్ళ పరీక్ష లో టిబి నిర్ధారణ అయితే వారికి 6నెలల వరకు ఉచితంగా టిబి మందులు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు, ఈ కార్యక్రమం లో జిల్లా ఎన్ సి డి ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ రాజు, రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మధుబాబు, టిబి సూపెర్ వైజర్ శ్రీనివాసులు, గురుబసయ్య, హెచ్ ఈ ఓ రామకృష్ణ, హెల్త్ అసిస్టెంట్ రంజిత్ కుమార్, ఏ ఎన్ ఎం లు సుజాత, కిస్తమ్మ,, అంగన్ వాడి సూపర్ వైజర్ పుష్పలత, ఆశా కార్యకర్తలు, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు



# గొర్రెకుంట ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థి కానిస్టేబుల్ నమిండ్ల .సాధన్ ఆర్ ఓ వాటర్ మిని ప్లాంట్ బహుకరణ :

**అక్షరవిజేత గీసుగొండ** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 15వ డివిజన్ గొర్రెకుంట లో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థి కానిస్టేబుల్ నమిండ్ల .సాధన్ పాఠశాలకు త్రాగునీటిని శుభ్ర పరిచే ఆర్.ఓ మినీ వాటర్ ప్లాంట్ ని బహుకరించారు. ఈ సందర్భంగా నమిండ్ల.సాధన్ మాట్లాడుతూ మన పాఠశాలలో చదివే విద్యార్థిని,విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటూ చక్కగా చదువుకొని ఉన్నత శిఖరాలు ఎదగాలని కోరారు. ఈ సందర్భంగా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్యోతిర్మయి మాట్లాడుతూ చాలా కాలంగా మా పాఠశాలకు అనేక విధాలుగా సేవలు అందిస్తున్న సాధన్ సేవలు చాలా అభినందనీయం అని కొనియాడారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ పెద్దలు పాఠశాలకు సాధన్ చేస్తున్న సేవ కార్యక్రమాలను గ్రామ పూర్వ విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకుని పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాలకు ఆర్ ఓ మినీ వాటర్ ప్లాంట్ ని బహుకరించిన పూర్వ విద్యార్థి కానిస్టేబుల్ సాధన్ ని పాఠశాల ఉపాధ్యాయులు మరియు గ్రామ పెద్దలు సత్కరించారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు మరియు గ్రామ పెద్దలు నమి%శీ%డ్ల.క్లిమెంట్,ఎలగొండ.ప్రవీణ్,నమి%శీ%డ్ల.కిరణ్ మాచర్ల.కార్తీక్,సిలువేరు.రవి,ఇంద.ఆరోగ్యం సిలువేరు.సుమన్ లు పాల్గొన్నారు.లి



తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# స్టిక్కరింగ్ తో బెల్ట్ షాపులకు మద్యం సరఫరా

**మద్యం వ్యాపారులు నిబంధనలను**

**తుంగలో తొక్కి సిండికేట్ ఏర్పడి ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారు**

**పత్రిక కథనంలో ప్రచురించిన కూడా చర్యలు లేవు**

**అక్షరవిజేత : వరంగల్ బ్యూరో** మద్యం వ్యాపారులు నిబంధనలను తుంగలో తొక్కి సిండికేట్ ఏర్పడి ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారు. మద్యం వ్యాపారుల కనుసన్నుల్లోనే జోరుగా నడుస్తున్నాయి. రిటైల్ షాపుల్లో ఎమ్మార్పీకి మించి అమ్మకాలు జరుగుతున్నాయి. వరంగల్ జిల్లా వర్ధన్నపేట ఎక్సైజ్ శాఖ పరిధిలోని రాయపర్తి మండలం లోగల అక్షయ వైన్స్, వర్ధన్నపేట ఎక్సైజ్ శాఖ పరిధిలో



నడుస్తుంది. ఒక్కొక్క వైన్ షాప్ పరిధిలో 80 నుండి 100 బెల్టు షాపులు గ్రామాల్లో నిబంధనలు విరుద్ధంగా నడుపుతున్నారు. వైన్ షాప్ యజమానులు ఎక్సైజ్ శాఖ అధికారులు అండదండతోనే ఇష్టారీతిన వ్యవహరిస్తు ప్రభుత్వం నిర్ణయించిన రేట్లకు మించి అమ్మకాలు జరుపుకున్నారు.

స్టిక్కరింగ్ తో బెల్ట్ షాపులకు రవాణా

రాయబారం మండలం అక్షయ వైన్స్ షాప్ మద్యం వ్యాపారులు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు కాకుండా ఇష్టారాజ్యంగా ధరలు పెంచి బహిరంగంగా విక్రయాలు సాగిస్తున్నారు. ఫుల్ బాటిల్ పై 30 నుంచి 40, హాఫ్ బాటిల్ పై 20 నుంచి 30, క్వార్టర్ సీసా పై 10 నుంచి 15 వరకు రేట్లు నిర్ణయించి బెల్ట్ షాపులకు మద్యం తరలిస్తుండడంతో బెల్ట్ షాప్ యజమానులు ఒక్కొక్క బీరుపై 20 నుంచి 40 రూపాయల వరుకు అధికంగా వసూలు చేస్తున్నారు.

అలాగే నిబంధన విరుద్ధంగా ప్రత్యేకంగా మధ్య సీసాలపై స్టిక్కర్లు వేసి బెల్ట్ షాపులకు సరఫరా చేస్తున్నారు. ఒక వైన్ షాప్ కింద 200 బెల్టు షాపులో నడిపిస్తూ మద్యం బాటిళ్ళను ఎక్కువ ధరలకు విక్రయిస్తున్నారు. మద్యం షాపు నిర్వాహకులు ప్రభుత్వం నిర్ణయించిన ధరకు 20 రూపాయలు కలిపి బెల్ట్ షాపులకు సరఫరా చేస్తుంటే, బెల్ట్ షాప్ నిర్వాహకులు మద్యం వ్యాపారు



నిర్ణయించిన ధరపై 20 రూపాలు అధికంగా వసూలు చేస్తూ మొత్తంగా ఇద్దరు కలిసి ఒక బాటిల్ పై 40 రూపాయలు పెంచి బెల్ట్ షాపుల్లో అమ్మకాలు జరుపుతున్నారు. గ్రామాల్లో రాత్రింబవళు విచ్చలవిడిగా మధ్య అమ్మకాలు జరుగుతున్నప్పటికీ ఎక్సైజ్ శాఖ అధికారులు నిమ్మకు నెరెత్తినట్లు వ్యవహరించడం పట్ల అంతర్యం ఏమిటో తెలియడం లేదని పలువురు గుసగుసలాడుతున్నారు.

వైన్ షాపుల్లో మద్యం కల్తీ జరుగుతుందో..?

రాయపర్తి మండలం అక్షయ వైన్స్ లో మద్యం కల్తీ జరుగుతుందని మందుబాబుల ఆరోపణలు. ఎక్కువ ధర కలిగిన మద్యం సీసాలో నీళ్లతో పాటు చీఫ్ లిక్కర్ నింపుతూ కల్తీ దందా చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. లిక్కర్ కంపెనీ నుంచి నాణ్యతతో వస్తున్న అధిక ధర కలిగిన మద్యం సీసాలను కల్తీ చేస్తున్నారంటూ ఆరోపణలు రావడం గమనార్హం. ఈ సీసాల మూత ఒడుపుతో తీసే ప్రాక్టీస్ ఉన్న వ్యక్తులను మద్యం షాపులో వర్కర్లుగా పెట్టుకొని ఈ దందాకు తెరలేపుతున్నట్లు తెలుస్తుంది. సీసాలోని కొంత మద్యాన్ని పక్కనపెట్టి ఆస్థానంలో తక్కువ ధర కలిగిన చీప్ లిక్కర్ను మిక్స్ చేస్తున్నరంటూ ప్రజలు బాటంగానే చెప్పుకుంటున్నారు. వాసన రాకుండా నీళ్లు కలుపుతున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

ఎక్సైజ్ శాఖ అధికారులు దృష్టి పెట్టేదెప్పుడు

మద్యం వ్యాపారులు ప్రభుత్వ నిర్ణయించిన రేట్లకు మించి అమ్మకాలు కొనసాగిస్తున్నారు. అని పత్రిక కథనంలో ప్రచురించిన కూడా ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం. గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నడుస్తున్నప్పటికీ అటువైపు కన్నెత్తి చూడకపోవడం పట్ల పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. బెల్ట్ షాప్ నిర్వాహకులు చెప్పినట్టే ఎక్సైజ్ శాఖ అధికారులు వ్యవహరించడం పరిపాటిగా మారింది. ఎక్సైజ్ శాఖ అధికారులు నిర్ణయించిన వైన్ షాప్ నుండి మాత్రమే బెల్ట్ షాప్ నిర్వాహకులు మద్యం బాటిల్ తెచ్చుకోవాలనే నిబంధనలను కఠిన తరం చేసి మరి బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తున్నారు. లేని యెడల బెల్ట్ షాపులపై దాడులు చేసి పంచనామా చేయకుండా మద్యాన్ని తమ సొంతానికి వాడుకుంటున్నరనే ఆరోపణాలు వినిపిస్తున్నాయి. ఇలాంటి సంఘటన వర్ధన్నపేట ఎక్సైజ్ శాఖ పరిధిలో జరిగినట్లు సమాచారం. ఎక్సైజ్ శాఖ అధికారులు ఇప్పటికైనా చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాలని పలువురు బాటంగానే చర్చించుకుంటున్నారు.

# పద్మశాలీలు ఐక్యతను చాటాలి

- పద్మశాలు రాజకీయంగా ఎదగాలి
- ఈనెల 18న రాష్ట్ర అధ్యక్షుడు ఎన్నిక
- తెలంగాణ పద్మశాలి సంఘం

**రాష్ట్ర అధ్యక్షులు వేముల బాలరాజు నేత**

**అక్షరవిజేత,రఘునాథపల్లి :**పద్మశాలీలు చేనేత కార్మికులు తమ సమస్యల సాధన తో పాటు అభివృద్ధి చేసుకునేందుకు ఐక్యతను చాటాలని తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు మాజీ ఎంపీపీ వేముల బాలరాజు నేత జనగామ జిల్లా ప్రచార కార్యదర్శి చింతకింది కృష్ణమూర్తి నేత పిలుపునిచ్చారు. మంగళవారం రఘునాథపల్లి మండల కేంద్రంలో ఈనెల 18న జరిగే రాష్ట్ర కమిటీ ఎన్నికల వాల్పోస్టర్ను ఆవిష్కరించారు అనంతరం జరిగిన సమావేశానికి మండల అధ్యక్షులు కరిమికొండ వెంకటేశ్వర్లు నేత జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ పద్మశాలి సంక్షేమ కోసం చర్యలు చేపట్టేందుకు ప్రణాళిక సిద్ధం చేశామని చెప్పారు పద్మశాలీలు రాజకీయంగా ఎదిగినప్పుడే అభ్యున్నతి సాధ్యమని పద్మశాలి ఐక్యతను చాటేందుకు తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఏర్పడిందని వారు తెలిపారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల కోసం 33 వేల కోట్ల రూపాయలు విడుదల చేసి రుణమాఫీ చేయడం జరిగిందని గుర్తు చేశారు అదేవిధంగా చేనేత రుణమాఫీ కోసం 65 కోట్లు విడుదల చేయాలని ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చే విధంగా పోరాడుదామని వారు తెలిపారు ఈనెల 18న తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఎన్నికలు గ్రామ గ్రామాన నిర్వహించడం జరుగుతుందని ఎన్నికల్లో సుమారు 50 వేల మంది చేనేత కార్మికులు పద్మశాలి బాంధవులు పాల్గొంటున్నారని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కరిమికొండ వెంకటేశ్వర్లు నేత.. జనగామ పట్టణ పోపా అధ్యక్షులు దోర్నాల వెంకటేశ్వర్ నేత... జిల్లా నాయకులు గుండ కృష్ణమూర్తి నేత... మచ్చ బాల నరసయ్య నేత సత్యనారాయణ నేత... తదితరులు పాల్గొన్నారు.



## హైదరాబాద్ కు బయలుదేరిన నెట్టెంపాడు ఎమ్మార్పీఎస్ నాయకులు...

**అక్షర విజేత గద్వాల్ టౌన్**ధరూర్ మండలం నెట్టెంపాడు గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ నాయకులు మందా కృష్ణ మాదిగ పిలుపు మేరకు చలో హైదరాబాద్ కు పిలుపునివ్వడంతో ఎస్సీ వర్గీకరణ అమలైనందుకు హైదరాబాదులోని పెద్ద ఎత్తున భారీ ర్యాలీ ప్రదర్శనకు బయలుదేరు వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ధరూర్ మండల అధ్యక్షుడు సాయిలు, మండల కార్యదర్శి పరుశు రాముడు, గ్రామ అధ్యక్షులు జి.శంకర్, సీనియర్ నాయకులు పెద్ద కర్రెన్న,ఎన్.ఆర్.నర్సింహులు,గుడిసే నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**అక్షర విజేత : వరంగల్ బ్యూరో**హనుమకొండ సుబేదారి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వరంగల్ మున్సిపల్



కార్పొరేషన్ 14వ డివిజన్ పరిధిలో ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎంఆర్ఎఫ్) 9 మంది లబ్ధిదారులకు సుమారు 4 లక్షల రూపాయల విలువ గల చెక్కులను పంపిణీ చేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తోందని అన్నారు. ఆరోగ్య శ్రీ లో వర్తించని వ్యాధులకు, ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు వైద్యానికి అయ్యే ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వైద్య చికిత్సకు తగిన ఆర్థిక సాయం బాధితులకు అందిస్తోందని అన్నారు. ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ తూర్పాటి సులోచన,సారయ్య డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్, సీనియర్ నాయకులు సౌరం అభిలాష్ , చిన్ని, పస్తం శంకర్, పత్రి రాజేష్, యూత్ నాయకులు సౌరం టోని, గంధం సారంగపాణి మరియు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## రౌడీ షీటర్ల పై పోలీస్ నిఘా

**తొర్రూరు పోలీస్ సర్కిల్ పరిధిలో రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్**

**సర్కిల్ ఇన్స్పెక్టర్ కే. జగదీష్**



**అక్షర విజేత : తొర్రూరు, మహబూబాబాద్ ప్రతినిది**

ఎవరైనా అల్లర్లు, గొడవలు, భూ తాగాదలు, అలజడులకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. చెడు నడత కలిగిన రౌడీ షీటర్లపై పోలీసు నిఘా ఉంటుందన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదన్నారు. రౌడీ షీటర్లుగా నమోదైన ప్రతి ఒక్కరూ సంబంధిత స్టేషన్లలో సంతకాలు చేస్తూ ఉండాలన్నారు. బయట ప్రాంతాలకు వెళ్లే సమయంలో స్టేషన్ అధికారి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. రౌడీ షీటర్ల కదలికలపై ఏదైనా అనుమానం వస్తే వెంటనే అదుపులోకి తీసుకుని బైండోవర్ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లికుదురు ఎస్.ఐ రమేష్ బాబు, దంతాలపల్లి ఎస్.ఐ పిల్లల రాజు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఏఐసిసి కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ని కలిసిన అలంపూరు కోర్ట్ ఎ జి పి న్యాయవాది ఎ.మధు..

**అక్షర విజేత గద్వాల్ టౌన్**జోగులాంబ గద్వాల జిల్లా: అలంపూర్ కోర్టులో అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా నియామకమైన ఏ.మధు హైదరాబాద్ లో మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ని కలిసి ధన్యవాదాలు తెలిపినారు. వీరితో పాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇస్మాయిల్, కౌన్సిలర్లు మరియు నాయకులు పాల్గొన్నారు..

## శారదమ్మ కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలి

**కూలిన మట్టి మిద్దె ఇల్లు-నిరాశ్రయులు అయిన కుటుంబం**

**అక్షరవిజేత,పెబ్బేరు:**ఇటీవల కురిసిన వర్షాలకు ఇంటి



పైకప్పు మెత్తబడి కూలిన సంఘటన పెబ్బేరు మండలం గుమ్మడం గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన మద్దెరి శారదమ్మ ఇల్లు మట్టిమిద్దె కావడంతో వర్షాలకు మెత్తబడి, అకస్మాత్తుగా మంగళవారం రోజు ఉదయం కూలిపోవడం జరిగింది. కూలిపోయే క్షణానికి ముందు శారదమ్మ ఇంటి బయటకు రావడంతో ప్రమాదం తప్పింది.భర్త చనిపోవడంతో తను,కుమారుడు జీవనం కొనసాగిస్తున్నారు. ప్రభుత్వం స్పందించి ఆర్థిక సహాయం ప్రభుత్వ పతకంలో ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని గ్రామస్తులు,బాధితులువిజ్ఞప్తి చేస్తున్నారు.

## జములమ్మ ఫిల్టర్ బెడ్ ను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

**అక్షర విజేత గద్వాల్ టౌన్**గద్వాల ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలి :- మున్సిపల్ చైర్మన్ కేశవ్ గద్వాల పట్టణంలోని ఇటీవలే కురుస్తున్న వర్షాల



కారణంగా త్రాగునీరు కలుషితం అవుతున్నాయని మంగళవారం అధికారులతో కలిసి జములమ్మ వద్ద ఉన్న ఫిల్టర్ బెడ్ మంచినీటి సరఫరాను మున్సిపల్ చైర్మన్బి.యస్.కేశవ్,మున్సిపాలిటీ కమిషనర్ దశరథం పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా గద్వాల ప్రజలకు త్రాగునీటికి ఎలాంటి సమస్యలు లేకుండా ఎప్పటికప్పుడు ఫిల్టర్ బెడ్ ను శుభ్రం చేసి మంచినీటి సరఫరా చేయాలనీ ఎక్కడ లీకేజీ లేకుండా చూడాలని మున్సిపల్ డి.ఇ,ఏ.ఇ మరియు సంబందించిన అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగులుయాదవ్ జనార్దన్ రామయ్య మరియు మునిసిపల్ అధికారులు డి.ఇ ఏ.ఇ పాల్గొన్నారు.

## ఏఐసిసి కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ని కలిసిన అలంపూరు కోర్ట్ ఎ జి పి న్యాయవాది ఎ.మధు..

**అక్షర విజేత గద్వాల్ టౌన్**జోగులాంబ గద్వాల జిల్లా: అలంపూర్ కోర్టులో అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా నియామకమైన ఏ.మధు హైదరాబాద్ లో మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ని కలిసి ధన్యవాదాలు తెలిపినారు. వీరితో పాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇస్మాయిల్, కౌన్సిలర్లు మరియు నాయకులు పాల్గొన్నారు..



# హాస్పిటల్స్ బిజి బిజి

**క్షణం తీరకలేని డాక్టర్లు దోచుకున్నంత దోచుకో**



**అక్షర విజేత నేలకొండపల్లి** వాతావరణంలో మార్పుల కారణంగా రోగాలు ప్రబలుతున్నాయి. జర్వం, జలుబు, గొంతునొప్పి, దగ్గు, వాంతులు, విరేచనాలతో జనం ఆసుపత్రులకు క్యూ కడుతున్నారు. ఏ హాస్పిటల్ చూసినా వైరల్ ఫీవర్ బాధితులతో కిక్కిరిసిపోతోంది.ఇదే సందని కొంతమంది డాక్టర్లు పేషంట్లను ముప్పు తిప్పలు పెట్టి ఆ టెస్ట్ ఈ టెస్ట్ అంటూ వారికి కావాల్సినంత డబ్బు దోచుకుంటున్నారు. ఆసుపత్రికి వెళ్లాలంటే మహిళలో భయం.

ఒక రకమైన అలజడి వైద్యం కోసం వెళితే వికృత చేష్టాలు.

స్కానింగ్ సెంటర్ లో.. షాకింగ్ దృశ్యాలు ఆడవాళ్లు మీ చుట్టూ మగ తోడేళ్లు ఉన్నారు జాగ్రత్త. టెస్టులు మాటున. సీక్రెట్ కెమెరాలు.

బద్మాష్ గాళ్ళు ఉన్నారు తస్మా జాగ్రత్త. ప్రతి ఇంటి నుంచి ఒక్కరైనా వైరల్ ఫీవర్ బాధితులుంటున్నారు. వర్షాకాలం.. కొన్ని రోజులుగా వాతావరణం ముసురుగా ఉండటంతో విషజ్వరాల సంఖ్య భారీగా పెరిగిపోయింది. పది రోజులుగా పలు రకాల జ్వరాల బారిన పడుతున్న వారి సంఖ్య ఆందోళన కలిగిస్తోంది. ఒక్క ఫీవర్ హాస్పిటల్‌లోనే రోజుకు 600 నుంచి 700 వరకు ఓపీ ఉంటోంది. సాధారణ రోజుల్లో ఇక్కడ 300 నుంచి 400 మంది మాత్రమే వస్తుంటారు. సీజన్‌మార్పుల కారణగా ఈ సంఖ్య సుమారు ఐదు రెట్లు పెరిగింది.ఇక ఇన్ పేషెంట్‌గా చేరుతున్న వారి సంఖ్య రోజుకు 30 నుంచి 40 వరకు ఉంటోంది. వీరిలో ఎక్కువగా హెపటైటిస్, చికెన్ గున్యా, డెంగ్యూ, విషజర్వాల బాధితులు ఉంటున్నారు. ఒక్క ఫీవర్ హాస్పిటల్‌లో మాత్రమే కాదు ఉస్మానియా, గాంధీ, నీలోఫర్ హాస్పిటల్స్‌లో కూడా వైరల్ ఫీవర్స్ బాధితుల సంఖ్య పెరిగింది. ప్రతి హాస్పిటల్ రోజు ఉండే సాధారణ ఓపీ కన్నా 500 వందల మంది వరకు ఎక్కువ ఒపి ఉంటోంది.

పెరిగిన ఓపీ మొత్తం కూడా వైరల్ ఫీవర్స్ బాధితులేనని వైద్యులు చెబుతున్నారు. దగ్గు, జలుబు, గొంతునొప్పి, జ్వరం వంటి లక్షణాలు ఉంటే ప్రజలు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే ఆస్పత్రికి వెళ్లి చికిత్స తీసుకోవాలని సూచిస్తున్నారు.

# మానకొండూరు లో ఘనంగా తిరంగా యాత్ర

**డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి నివాళులర్పించిన బిజెపి నేతలు**

**మానకొండూరు పల్లె మీది చౌరస్తాలో మానవహారం నిర్వహించి విద్యార్థులతో కలిసి జాతీయ గీతం ఆలపించిన బిజెపి నేతలు**

**అక్షర విజేత,మానకొండూరు:**మంగళవారం మానకొండూరు మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు రాపాక ప్రవీణ్ మరియు బీజేవైఎం మండల అధ్యక్షులు భాష బోయిన ప్రదీప్ యాదవ్ ఆధ్వర్యంలో తిరంగా యాత్రను మానకొండూరు హనుమాన్ దేవాలయం నుండి తూర్పు దర్వాజా చౌరస్తా మీదుగా పల్లె మీద చౌరస్తా వరకు జై భరతమాత నినాదాలతో, జాతీయ జెండాలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు, కేంద్ర ఫిలిం బోర్డు మెంబర్ రంగు భాస్కరాచారి హాజరై మాట్లాడుతూ..ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు ప్రతి మండలంలో తిరంగా యాత్రను నిర్వహించడం జరుగుతుందని, దేశ ప్రజలందరి లోపల దేశభక్తి నింపడమే ధ్యేయంగా బిజెపి ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. తూర్పు దర్వాజా చౌరస్తా వద్ద ఉన్న స్వతంత్ర సమరయోధులు మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మానకొండూరు పల్లె మీద చౌరస్తాలో ప్రైవేటు స్కూలు విద్యార్థులతో కలిసి మానవహారం నిర్వహించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హర్ ఘర్ తిరంగా మండల కోఆర్డినేటర్లు అప్పాని తిరుపతి, కంది రాజీ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు రావుల శంకరాచారి, పూదరి రమణ, మండల ప్రధాన కార్యదర్శులు



సోన్నాకుల శ్రీనివాస్, కత్తి ప్రభాకర్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు శీలం కుమార్ యాదవ్, ఎదులపురం అశ్విన్ తేజ, వ్యాట లక్ష్మా రెడ్డి, కార్యదర్శులు నందగిరి బలరాం, ఆరేపల్లి సునంద్ కుమార్, చొప్పరి అశోక్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు అడప రవి, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు మార్కొండ రమేష్ పటేల్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు ఆరెల్లి శ్రీహరి, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు మార్క సుమతి, నాయకులు మచ్చ రవీందర్, బుద్ధుల తిరుపతి, బోళ్ల రఘు, కొండ్ర వరప్రసాద్, వైదా వైధిక్ రావు, మడ్డి రాకేష్, పిట్టల అజయ్, కోటా శ్రావణ్ రెడ్డి, పతెం ప్రశాంత్, బండారి హరీష్, తంగళ్ళపల్లి సంపత్, దొంగల శ్రీధర్, పెంట రమేష్, పనస ప్రసాద్, కొండ్ర హరీష్ లు పాల్గొన్నారు.

# నార్కోటిక్ డ్రగ్స్ కిట్స్ జిల్లా వ్యాప్తంగా 100 కిట్లను పంపిణీ

**అక్షర విజేత సిద్దిపేట** డ్రగ్స్ రహిత జిల్లాగా చేయడమే మన ప్రధాన లక్ష్యం.మారకద్రవ్యాల నిర్మూలన మనందరి బాధ్యత. డ్రగ్స్ మహమారిని తరిమేద్దాం డ్రగ్స్ రహిత సమాజాన్ని భావితరాలకు అందిద్దాం.మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణాకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ నార్కోటిక్ డ్రగ్స్ కిట్స్ జిల్లా వ్యాప్తంగా 100 కిట్లను పంపిణీ చేయడం జరిగింది. అధికారులు సిబ్బంది వాహనాలు తనిఖీ నిర్వహించే సమయంలో అనుమానం ఉన్న వ్యక్తులను నార్కోటిక్ డ్రగ్స్ కిట్స్ ద్వారా పరిశీలించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా గుర్తించిన బ్లాక్ స్పోర్ట్స్ ఏరియాలలో తనిఖీలు నిర్వహించినప్పుడు తప్పకుండా వీటిని ఉపయోగించాలి.డ్రగ్స్ రహిత జిల్లాగా చేయడమే మన ప్రధాన లక్ష్యం మారకద్రవ్యాల నిర్మూలన మనందరి బాధ్యత. డ్రగ్స్ మహమారిని తరిమేద్దాం డ్రగ్స్ రహిత సమాజాన్ని భావితరాలకు అందిద్దాం.పిల్లలు ఏం చేస్తున్నారో తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు గమనిస్తూ ఉండాలని తెలిపారు. యువత ఎంతో బంగారు భవిష్యత్తు కలిగి ఉండవలసిన వారు కొంతమంది చెడు మార్గాల వైపు ఆకర్షితులవుతున్నారని మత్తుకు అలవాటు పడి గంజాయి అలవాటు చేసుకుని జీవితాలు నాశనం చేసుకుంటున్నారని వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు సేవించేవారు వారి మానసిక స్థితిని కోల్పోయి నేరాలు చేసే అవకాశం ఉంటుందన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు మానవుల ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపుతాయని నరాలు గుండె సహా ప్రధాన అవయవాలు దెబ్బతినే అవకాశం ఉన్నదని తెలిపారు. గ్రామాలలో పట్టణాలలో యువతి యువకులు మంచి అలవాట్లతో తల్లిదండ్రులు మరియు గురువుల చెప్పిన మాటలు విని చదువుతూ ముందుకు వెళితే చక్కని భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. మారకద్రవ్యాల విషయములో ఎంత పెద్ద వారు ఉన్న ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. మారకద్రవ్యాలకు యువతను దూరంగా ఉంచాలని డ్రగ్ రహిత తెలంగాణ సమాజం కొరకు అందరూ కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఎస్ మల్లారెడ్డి, త్రీటౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, ఎస్ఐ చంద్రం, మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# అహోబిలం మఠం శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి అభిషేకం,పూజ కార్యక్రమం పాల్గొన్న మున్సిపల్ చైర్మన్

అక్షర విజేత గద్వాల్ టౌన్లక్ష్మి నరసింహ స్వామి వారి ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలి గద్వాల జిల్లా కేంద్రంలోని 33వ వార్డ్ పెద్ద అగ్రహారం అహోబిలం మఠం శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం నందు మొదటి శ్రావణ శనివారం సందర్భంగా మున్సిపల్ చైర్మన్ బి.యస్.కేశవ్ హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. ముందుగా ఆలయ అర్చకులు వారి మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేయించారు. మహా మంగళహారతి స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి తమ మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ అర్చకులు చైర్మన్ కేశవ్ కి స్వామి వారి శేష వస్త్రంతో ఘనంగా సత్కరించి వేద ఆశీర్వాదం అందించారు.ఈ సందర్భంగా గద్వాల ప్రజలందరూ సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో దిన దిన అభివృద్ధి చెందాలని స్వామి వారిని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కమ్మరిరాము జగదీష్ గోనెగండ్ల వడ్డేకృష్ణ మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# హర్ ఘర్ తిరంగ అభియాన్ లో భాగంగా ఘనంగా జాతీయ జెండాలతో ర్యాలీ..

అక్షర విజేత గద్వాల్ టౌన్ ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలి ఆజాదికా అమృత్ మహోత్సవంలో భాగంగా హర్ ఘర్ తిరంగ అభియాన్ కార్యక్రమంలో భాగంగా హర్ గర్ తీరంగా కార్యక్రమం జిల్లా కన్వీనర్ డికె. స్నిగ్ధా రెడ్డి ఆధ్వర్యంలో గద్వాల పట్టణం లోని పాత బస్టాండ్ చౌరస్తాలో విద్యార్థులు, యువకులతో భారీ ర్యాలీ మరియు జాతీయ గీతాలపాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా హర్ గర్ తీరంగా కన్వీనర్ డికె. స్నిగ్ధా రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో భారతదేశం ఆర్థిక వ్యవస్థ సుభిక్షంగా, సురక్షితంగా అత్యంత పటిష్టమైన రక్షణ వ్యవస్థను కలిగి ఉందని నరేంద్ర మోడీ భారతదేశాన్ని విశ్వగురుస్థానం లో ఉంచుటకు నిరంతరం శ్రమిస్తున్నారని, ఇందులో భాగంగా అభివృద్ధి చెందిన దేశాల్లో భారతదేశం గతంలో 11వ స్థానంలో ఉండేదని గత 10 ఏళ్ల మోడీ సమర్థవంతమైన పాలనలో ఇప్పుడు 5వ స్థానానికి చేరుకుందని, ప్రపంచ వ్యాప్తంగా చాలా దేశాల్లో పౌరుల ప్రథమిక రక్షణ అత్యంత ఆందోళనకరంగా ఉన్నా భారతదేశంలో అత్యంత పటిష్టమైన రక్షణ వ్యవస్థ ఉందని, దేశపౌరులకు గృహనిర్మాణం, ఉద్యోగ,ఉపాధి అవకాశాలతో పాటు అవసరమైన అన్ని రకాల మౌళిక సౌకర్యాలు కల్పిస్తున్నారని తెలిపారు.ఇలాంటి సమయంలో 75 ఏళ్ళ భారత స్వాతంత్ర్య మహోత్సవాలు ఘనంగా నిర్వహించుకోవాలని,ప్రతి ఇంటిపై గర్వంగా జాతీయ జెండాను ఎగరవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ రామాంజనేయులు, పట్టణ అధ్యక్షుడు బండల వెంకట రాములు, రాష్ట్ర మహిళ మోర్చా ఉపాధ్యక్షురాలు బండల పద్మావతి,జిల్లా బిజెవైఎం అధ్యక్షుడు మీర్జా పురం వెంకటేశ్వర రెడ్డి, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దేవదాస్,కౌన్సిలర్ రజక జయశ్రీ, రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యుడు అనిల్ ఐటి సెల్ కన్వీనర్ చిత్తారి కిరణ్,బిజెపి సీనియర్ నాయకులు రజక నరసింహ,లత్తి పురం రామి రెడ్డి,గీత రెడ్డి,డబ్బిలేటి నరసింహ బిజెవైఎం నాయకులు తరుణ్, గాంజా సాయి ,తిరుమల్,మోహన్ రెడ్డి,రాజశేఖర్, పవన్ ,వీరేష్ రెడ్డి కోట్ల,ప్రదీప్,రాజు తదితరులు ఉన్నారు..



# ఆదర్శప్రాయుడు గడ్డం వెంకటరెడ్డి

**గడ్డం. వెంకట్ రెడ్డి మృతి విశ్రాంత ఉద్యోగుల సంఘానికి తీరని లోటు.**

**విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల. సీతారామయ్య**

అక్షరవిజేత కోదాడగడ్డం వెంకట్ రెడ్డి మృతి విశ్రాంత ఉద్యోగుల సంఘానికి తీరని లోటు అని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల.సీతారామయ్య అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలోని స్థానిక పెన్షనర్స్ భవనంలో సంఘ సభ్యులతో కలిసి ఇటీవల మృతి చెందిన సంఘ సభ్యుడు గడ్డం. వెంకట్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలిపారు.ఈ సందర్భంగా సంఘానికి వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లు. రాంబాబు, కోదాడ డివిజన్ నాయకులు టి. వీరబాబు , సీనియర్ సిటిజన్స్ సమాఖ్య ప్రధాన కార్యదర్శి యం. వెంకటేశ్వరరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొట్ల. జగన్మోహన్, కోదాడ యూనిట్ కార్యవర్గ సభ్యులు బి.బిక్షం, రఘువర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు



# మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా నన్ను గెలిపించండి కాకా రమేష్

అక్షర విజేత దమ్మపేట భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం యూత్ కాంగ్రెస్ నాయకులు కాకా రమేష్ మాట్లాడుతూ,ఆగష్టు 14 నుండి జరుగుచున్న తెలంగాణ యూత్ కాంగ్రెస్ ఎన్నికలలో భాగంగా అశ్వారావుపేట నియోజకవర్గం, దమ్మపేట యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులుగా పోటీ చేయుచున్నాను, నా సీరియల్ నెంబర్ ఒకటి కావునా 18-35 సంవత్సరముల లోపు వయసు కలిగిన దమ్మపేట మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు, మేధావులు, ఉద్యోగులు,యువతీ,యువకులు, అందరు నన్ను ఆశీర్వదించి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని




మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.ఓటింగ్ ప్రక్రియ ఈనెల ఆగష్టు 14 నుండి సెప్టెంబర్ 14 వరకు ఆన్లైన్ లో నిర్వహించటం జరుగుతుంది కావునా మండల ఓటరు మహాశయులు నాయకులు, కార్యకర్తలు అభిమానులు అందరూ మీ అమూల్యమైన ఓటు వేసి నాకు సహకరించి ఓటింగ్ ప్రక్రియలో పాల్గొని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని.కోరుకుంటున్నాను అని అన్నారు, ఈ కార్యక్రమంలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన రుక్మత్ ను పరామర్శించిన



అక్షర విజేత గద్వాల్ టౌన్జోగులాంబ గద్వాల జిల్లా బిఆర్ఎస్ నాయకులు బాసు హనుమంతు నాయుడు జోగులాంబ గద్వాల జిల్లా నియోజకవర్గ గద్వాల్ మండలం అనంతపురం గ్రామానికి చెందిన రుక్మత్ రోడ్డు ప్రమాదంలో గాయపడి,హాస్పిటల్లో చికిత్స పొంది,వారి స్వగృహానికి చేరుకున్న విషయం తెలుసుకొని నేడు వారి స్వగృహానికి వెళ్లి ఆయనను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మద్దెల బండ శేఖర్ నాయుడు,గార్లపాడు మాజీ సర్పంచ్పరుశరాముడు,తిరుమలేష్, అబ్బు,ఎల్కూర్ గంగన్న,మజ్జు, నేతనోని పల్లి కిష్టన్న, అన్వర్, కామేష్ మరియు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ కు బయలుదేరిన నెట్టెంపాడు ఎమ్మార్పీఎస్ నాయకులు...



అక్షర విజేత గద్వాల్ టౌన్ధరూర్ మండలం నెట్టెంపాడు గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ నాయకులు మందా కృష్ణ మాదిగ పిలుపు మేరకు చలో హైదరాబాద్ కు పిలుపునివ్వడంతో ఎస్సీ వర్గీకరణ అమలైనందుకు హైదరాబాదులోని పెద్ద ఎత్తున భారీ ర్యాలీ ప్రదర్శనకు బయలుదేరు వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ధరూర్ మండల అధ్యక్షుడు సాయిలు, మండల కార్యదర్శి పరుశురాముడు, గ్రామ అధ్యక్షులు జి.శంకర్, సీనియర్ నాయకులు పెద్ద కర్రెన్న,ఎన్.ఆర్.నర్సింహులు,గుడిసే నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# వయనాడ్ ప్రజలను ఆదుకోండి....

**సిపిఎం పిలుపు...**

అక్షరవిజేత కోదాడ కేరళ రాష్ట్రంలో వయనాడ్ ప్రాంతాల్లో ఇటీవల వచ్చిన వరదలకు అనేకమంది మృతి చెందటంతో పాటు అనేక కుటుంబాల ప్రజలు క్షతగాత్రులు అయినా కుటుంబాలను ఆదుకోవాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలో మంగళవారం విరాళాలు సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కేరళ రాష్ట్రంలో వయానాడ్ లో సంభవించిన వరదల కారణంగా నష్టపోయిన కుటుంబాలను ఆదుకునేందుకు సిపిఎం ఆధ్వర్యంలో విరాళాల సేకరణకు సహకరించిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు .అతివృష్టి అనావృష్టి వచ్చినప్పుడు అక్కడ ప్రజలను ఆదుకునేందుకు ప్రభుత్వాలతో పాటు ప్రజల కూడా తమ వంతు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ విరాళాల సేకరణలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు ,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జుట్టుకొండ బసవయ్య, దేవర వెంకటరెడ్డి, సిపిఎం పట్టణ కార్యదర్శి ముత్యాలు, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఎస్కే సైదా , సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు దాసరి శీను, రైతు సంఘం నాయకులు ఏనుగుల వీరాంజనేయులు, సుంకు శీను ,కొండమీది ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# డి ఎస్ పి జితేందర్ రెడ్డి దాతృత్వం



విద్యార్థులకు షూస్ ట్రాక్ సూట్స్ వితరణ

**అక్షర విజేత,చొప్పదండి:**చొప్పదండి మండలంలోని రేవెల్లి గ్రామ వాస్తవ్యులు ఇంటెలిజెన్స్ బ్యూరో హనుమకొండలో డిఎస్పీగా పనిచేస్తున్న మావురం జితేందర్ రెడ్డి,తండ్రి రిటైర్డ్ టీచర్ రామ్ రెడ్డి లు యుపిఎస్ రేవల్లి పాఠశాలకు రూ.15000 రూపాయల విలువైన షూస్ ట్రాక్ షూట్ ని వితరణగా అందించారు. అనంతరం జితేందర్ రెడ్డి మాట్లాడుతూ తన సొంత ఊరుపాఠశాలకు సహాయం చేయడం అంతులేని ఆనందాన్ని, మరచిపోని అనుభూతిని కల్గిస్తుందన్నారు. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టంతో చదివితే ఉన్నత శిఖరాలకు చేరవచ్చన్నారు. హెచ్ఎం ఆనందం మాట్లాడుతూ ఒకపక్క డిఎస్పీగా ప్రభుత్వానికి ప్రజలకు సేవలు అందిస్తూనే, మరోపక్క భవిష్యత్తులో భారతదేశ సంపదగా నిలిచే విద్యార్థులకు సహాయం చేయడం పట్ల డి.ఎస్.పి జితేందర్ రెడ్డికి అభినందనలు తెలిపారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముల్కల కుమార్ మాట్లాడుతూ "ప్రార్థించే పెదవుల కన్నా - సహాయం చేసే చేతులు మిన్న" అన్న మదర్ తెరిసా మాటలను డీఎస్పీ జితేందర్ రెడ్డి ఆచరణలో నిజం చేసి చూపారని, తీసుకోవడంలో కన్నా తిరిగి ఇవ్వడం లోనే నిజమైన సంతృప్తి లభిస్తుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రుక్మాపూర్ పాఠశాలలో రెండో దశ దుస్తుల పంపిణీ

**అక్షర విజేత,చొప్పదండి:** చొప్పదండి మండలంలోని జెడ్పిఎస్ఎస్ రుక్మాపూర్ పాఠశాలలో రెండవ దశ దుస్తుల




పంపిణీ కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు పి శ్రీధర్ చేతుల మీదుగా జరిపారు విద్యార్థులు ప్రతిరోజు విధిగా ప్రభుత్వం పంపిణీ చేసిన యూనిఫామ్స్ ధరించి పాఠశాలకు రావాల్సిందిగా విద్యార్థులను కోరారు ప్రతిరోజు ఉచిత యూనిఫాం దుస్తులను శుభ్రపరచుకొని ధరించాలని విద్యార్థులను కోరారు ఈ కార్యక్రమంలో ఎస్ సురేందర్ జి శ్రీవాణి ఎం శారద సముద్రాల అంజయ్య డి మల్లికార్జున్ ఎస్ ఉమాదేవి సి ఆర్ పి సురేందర్ విద్యార్థులు పాల్గొన్నారు

# మండల విద్యాశాఖ అధికారి ఆకస్మిక తనిఖీ

**అక్షరవిజేత,పెబ్బేరు:**పెబ్బేరు మండల విద్యా శాఖ అధికారి



జయరాములు మంగళవారం బున్యాధి పూర్ గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలతో పాటు సూగూర్ గ్రామంలోని ప్రాథమిక,ప్రాథమికోన్నత పాఠశాల లను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వారు విద్యార్థులను తరగతి వారీగ వివిధ విషయాలలో సామ ర్థ్యాలను పరీక్షించారు.విద్యార్థులకు అభ్యస దీపిక లను నిరంతరం సాధన చేయించాలని,ఎఫ్ఎల్ ఎన్ నిరం తరంగా అమలుచేయాలని, ప్రైమరీ స్థాయిలోనే విద్యా ర్థులకు గుణాత్మక అంశాల సాధనకు కృషిచేయాలని, రీడింగ్ ఎబిలిటీ, లెర్నింగ్ ఇంప్రూవ్ మెంట్ ప్రోగ్రామ్ లను నిర్వహించాలని ఉపాద్యాయులకు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాద్యాయులు దొడ్ల దయానంద్,దుర్గాప్రసాద్ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి శుక్రవారం డ్రైడే కార్యక్రమం

**అక్షర విజేత సిద్దిపేట**జిల్లాలోని గ్రామ, మున్సిపాలిటీల్లో ప్రతి శుక్రవారం రోజున డ్రైడే నిర్వహించాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ మరియు రూరల్ డెవలప్మెంట్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అదికారులను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర స్థాయి సంబంధిత అధికారులతో కలిసి అన్ని జిల్లాల అదనపు కలెక్టర్, సంబంధిత అధికారులతో రాష్ట్ర పంచాయతీ రాజ్ మరియు రూరల్ డెవలప్మెంట్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమే మాట్లాడుతూ
రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్పెషల్ డ్రైవ్ స్వచ్ఛందనం - పచ్చదనం కార్యక్రమం విజయవంతం చేసినందుకు అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమం ఈ 5 రోజులే కాదు ఇది ఒక నిరంతర ప్రక్రియ. గ్రామంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించేటప్పుడు ప్రజల నుండి అనేక సమస్యలు బహిర్గతంమయ్యాయు. ముఖ్యంగా ఈ మూడు నెలలు పాగింగ్ మిషన్స్, బ్లీచింగ్ పౌడర్ ఎల్లప్పుడూ జిపి లో ఉంచుకోవాలి.

వర్షం నీరు ఎక్కువగా నిలిచే ప్రాంతంలో మరియు మోరీలు ఆగిన చోట పెద్ద ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలి. సమాచార మాద్యామాలలో, ఇతర సోషల్ మీడియాలో వస్తున్న సమస్యలను గ్రామాలలో వాస్తవాలను దృష్టిలో ఉంచుకొని గొప్ప ప్రణాళికతో క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలను పరిష్కరించాలి.

ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం పురోగతిలో భాగంగా 18నుండి 60 సంవత్సరాల లోపు మహిళల కొత్త ఎస్ఎచ్ జి బృందాలను ఏర్పరిచే విధంగా డిఆర్డిఎ అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే పాఠశాల విద్యార్థులకు స్కూల్




యూనిఫామ్ అందించే ప్రక్రియ సైతం పూర్తి చేసి స్వతంత్ర దినోత్సవానికి వేసుకునే విదంగా చర్యలు తీసుకోవాలి.

గ్రామంలో పారిశుద్ధ్యం, తాగు నీటి వసతి ఎల్లప్పుడూ గ్రామపంచాయతీ, మండల స్పెషల్ అధికార్లు తరచూ పర్యవేక్షణ చేయాలి. అలాగే పాఠశాలలో విద్యార్థులకు సైన్స్ ఉపాధ్యాయుడు పారిశుధ్యం సీజనల్ వ్యాధులు రాకుండా ఎలా ఎదుర్కోవాలి వంటి విషయాలను ఆరోగ్య అలవాట్ల గురించి చెప్పి వాటిని ఇంట్లో సైతం తెలుపాలని సూచించారు. అలాగే గ్రామ నర్సరీలలో పలు రకాల మొక్కలను పెంచాలని సూచించారు.
అలాగే నేషనల్ అవార్డ్స్ కోసం జిల్లా నుండి 3 బెస్ట్ గ్రామాలను ఎంపిక చెయ్యాలని సూచించారు.

సమికృత జిల్లా కార్యాలయ సముదాయం నుండి జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్, డీఆర్డీఏ పిడి జయదేవ్ ఆర్యా, జెడ్పీ సిఈఓ రమేష్, డిపిఓ దేవకి దేవి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ కుటుంబానికి న్యాయం చేయండి

**తన భర్త మరణానికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలి**

**కేంద్రమంత్రి రాందాస్ అత్తవాలేకి బాధిత కుటుంబ సభ్యుల విన్నపం**

**ఎస్సై కుటుంబానికి నష్టపరహారం ఇవ్వాలి**

**ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు కోటా శివశంకర్**

**అక్షర విజేత/భద్రాద్రి కొత్తగూడెం రూరల్:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ ఆత్మహత్యకు కారణమైన సిఐ జితేందర్ రెడ్డిని నలుగురు కానిస్టేబుళ్లను వెంటనే అరెస్టు చేయాలని బాధిత కుటుంబ సభ్యులతో పాటు పలువురు తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు కోటా శివశంకర్ ఆధ్వర్యంలో కేంద్ర సామాజిక సాధికారికత మంత్రి రాందాస్ అత్తవాలేకి మంగళవారం హైదరాబాదులో వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా కోటా శివశంకర్ మాట్లాడుతూ వేధింపుల కారణంగా ఆత్మహత్యకు పాల్పడిన ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ కేసును ప్రత్యేక కేసుగా పరిగణించి నేషనల్ ఎస్సీ కమిషన్ చైర్మన్ ఢిల్లీలో ప్రత్యేక కోర్టు నిర్వహించాలని కోరారు. బాధ్యత ఎస్సై కుటుంబానికి న్యాయం జరిగే వరకూ పోరాటం తప్పదన్నారు. అనంతరం శ్రీరాముల శ్రీనివాస్ సతీమణి కృష్ణవేణి మాట్లాడుతూ సీఐ జితేందర్ రెడ్డితో పాటు పలువురు కానిస్టేబుళ్లు తన భర్త శ్రీరాముల శ్రీనివాస్ ను తీవ్ర వేధింపులకు గురి చేశారని ఆ వేధింపులను తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడడం జరిగిందని ఈ విషయంలో తన కుటుంబానికి సంపూర్ణ న్యాయం చేయాలని మంత్రి ముందు వేడుకున్నారు. తన భర్త మరణానికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇంతవరకు తన కుటుంబానికి నష్టపరిహారం అందలేదని నష్ట పరిహారం కింద ఐదు కోట్ల ఇవ్వడంతో పాటు తన చదువుకు తగ్గట్టుగా గ్రూప్-1 ఉద్యోగం ఇవ్వాలని మంత్రి ముందు ఆవేదన వెళ్లబుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు కోటా శివశంకర్, కుల వివక్ష నిర్మూలన సమితి రాష్ట్ర అధ్యక్షులు అడ్వకేట్ రాజు, శ్రీరాముల శ్రీనివాస్ సతీమణి కృష్ణవేణి, శ్రీరాముల శ్రీనివాస్ తల్లి రాజీరమ్మ, శ్రీరాముల శ్రీనివాస్ అక్క శంకరమ్మ అన్న రాము తదితరులు పాల్గొన్నారు.



# బాన్సువాడ నియోజకవర్గం పార్టీ శ్రేణులతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమావేశం

**బాన్స్వాడలో ఉప ఎన్నికలు... కేటీఆర్**

**అక్షర విజేత నిజాంసాగర్** కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గ%శీ% లో ఉప ఎన్నికలు ఖాయమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పార్టీ మారిన పోచారం శ్రీనివాస్ రెడ్డికి ప్రజలు కచ్చితంగా బుద్ధి చెబుతారన్నారు. బాన్సువాడ నియోజకవర్గానికి చెందిన పార్టీ శ్రేణులు నందినగర్ నివాసంలో కేటీఆర్ ను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పోచారం శ్రీనివాస్ రెడ్డిని అన్ని రకాలుగా గౌరవించిన పార్టీని వీడటం ఆయనకే నష్టమని చెప్పారు. కార్యకర్తల కష్టం మీద గెలిచి ఆ తర్వాత స్వార్థం కోసం పార్టీని వీడటం కార్యకర్తలను బాధించిందన్నారు. అయితే కష్ట కాలంలో పార్టీకి ద్రోహం చేసిన వాళ్లు ఎంత పెద్ద వాళ్లైనా సరే వదిలిపెట్టేది లేదని కచ్చితంగా కార్యకర్తలు బుద్ధి చెబుతారని కేటీఆర్ హెచ్చరించారు. కాంగ్రెస్ లోకి వెళ్లిన తర్వాత పోచారం శ్రీనివాస్ రెడ్డిని కనీసం అడిగిన వాళ్లు కూడా లేని దయనీయ పరిస్థితి వచ్చిందని చెప్పారు. రేవంత్ రెడ్డి పరిపాలన సమర్థత ఏంటో ప్రజలకు తెలిసిపోయిందని. మార్పు పేరుతో జనాన్ని ఏమారుస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. బాన్సువాడ ఉప ఎన్నికల్లో కచ్చితంగా పోచారం ను ఓడిస్తామని చెప్పారు. త్వరలోనే ప్రశాంత్ రెడ్డి, ఇతర పార్టీ సీనియర్ నాయకులు సహా తాను బాన్సువాడలో పార్టీ శ్రేణులతో సమావేశం ఏర్పాటు చేస్తామని కేటీఆర్ హామీ ఇచ్చారు. పార్టీని మోసం చేసి నాయకులు వెళ్లిపోయినప్పటికీ కార్యకర్తలు మాత్రం పార్టీ వీడలేదని.బీఆర్ఎస్ కు కార్యకర్తలే కొండంత అండ అని ఈ సందర్భంగా కేటీఆర్ అన్నారు. ఉప ఎన్నికల్లో కచ్చితంగా పార్టీ మారిన వ్యక్తులకు ప్రజలు బుద్ధి చెబుతారని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు.గులాబి జెండా మీద గెల?



తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

## చిన్నారికి దశరథ ఫౌండేషన్ ఆర్థిక సహాయం

**అక్షరవిజేత కోదాడ**కోదాడ మండలం కూచిపూడి గ్రామానికి చెందిన మాదాసు మహిమ నడిగూడెం సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో 6 వ తరగతి చదువుతూ



జారిపడగా బ్రెయిన్ సర్జరీ కావడంతో తల్లి బేబీ యం యస్ విద్యా సంస్థల సీ ఈ వో యస్ యస్ రావు ను సంప్రదించారు. దశరథ ఫౌండేషన్(మిర్యాలగూడ) అధ్యక్షులు ఎస్వీవీ ప్రసాద్,ప్రధాన కార్యదర్శి కె.సురేష్ కుమార్ లు స్పందించి దశరథ ఫౌండేషన్ గౌరవ సలహాదారు యస్ యస్ రావు ద్వారా మంగళవారం కోదాడ లోని తన గృహంలో 5000 ఆర్థిక సాయం అందజేశారు.ఈ సందర్భంగా యస్ యస్ రావు మాట్లాడుతూ పాపకు భవిష్యత్ లో అండగా ఉంటామని అన్నారు.దాతలు 7893717479 లేదా 9440033633 లకు గూగుల్ పే కానీ ఫోన్ పే ద్వారా ఆర్థిక సాయం చెయ్యొచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో సత్యనారాయణ రెడ్డి,కళావతి లు పాల్గొన్నారు.

## వయనాడ్ ప్రజలను ఆదుకోండి....

సిపిఎం పిలుపు...



**అక్షరవిజేత కోదాడ** కేరళ రాష్ట్రంలో వయనాడ్ ప్రాంతాల్లో ఇటీవల వచ్చిన వరదలకు అనేకమంది మృతి చెందటంతో పాటు అనేక కుటుంబాల ప్రజలు క్షతగాత్రులు అయినా కుటుంబాలను ఆదుకోవాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలో మంగళవారం విరాళాలు సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కేరళ రాష్ట్రంలో వయనాడ్ లో సంభవించిన వరదల కారణంగా నష్టపోయిన కుటుంబాలను ఆదుకునేందుకు సిపిఎం ఆధ్వర్యంలో విరాళాల సేకరణకు సహకరించిన ప్రజలందరికి ధన్యవాదాలు తెలిపారు .అతివృష్టి అనావృష్టి వచ్చినప్పుడు అక్కడ ప్రజలును ఆదుకునేందుకు ప్రభుత్వాలతో పాటు ప్రజల కూడా తమ వంతు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ విరాళాల సేకరణలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు ,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జుట్టుకొండ బసవయ్య, దేవర వెంకటరెడ్డి, సిపిఎం పట్టణ కార్యదర్శి ముత్యాలు, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఎస్కే సైదా , సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు దాసరి శీను, రైతు సంఘం నాయకులు ఏనుగుల వీరాంజనేయులు, సుంకు శీను ,కొండమీది ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# చేతన ఫౌండేషన్ సేవలు చిరస్మరణీయం

కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు

వంద మంది పేద విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ పంపిణి



**అక్షర విజేత భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** 'చేతన ఫౌండేషన్' దశాబ్ద కాలంగా చేపడుతున్న స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు అభినందనీయమని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని రేగళ్ల గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వందమంది పాఠశాల పిల్లలకు రూ. 25వేల విలువచేసే స్కూల్ బ్యాగులను కూనంనేని చేతులమీదుగా మంగళవారం పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో పంపిణి చేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో నివసిస్తున్న పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి తమవంతు సహకారాన్ని అందించేందుకు ముందుకు రావడం అభినందనీయమని వీరిని ఆదర్శనంగా తీసుకొని గ్రామీణ ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలను విస్తరించేందుకు స్వచ్ఛంద సేవాసంస్థలు ఆర్థిక స్తోమత ఉన్న వ్యక్తులు ముందుకు రావాలన్నారు. ప్రభుత్వ సేవలు మారుమూల పల్లెలకు చేరే పరిస్థితి లేనప్పుడు సేవాసంస్థలు తోడ్పాటు ఒకింత ఆసరాగా నిలుస్తుందన్నారు. చేతన ఫౌండేషన్ సేవలను మరింతగా విస్తరించాలని అందుకు సహరిస్తామని తెలిపారు. పదేళ్లుగా వరదాబాదుతులకు వికలాంగులకు పేద విద్యార్థులకు సహాయం అందించడంతోపాటు ఉచిత వైద్య శిబిరాలు స్వయం ఉపాధికి సంహారం అందిస్తూ చేతన సంస్థ తమ సేవలకు కొనసాగిస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, జిల్లా సమితి సభ్యులు దీటి లక్ష్మీపతి, దారా శ్రీను, కోడి లింగయ్య, కుంజా రాంబాబు, సేవాసంస్థ ఆర్గనైజర్లు ఎస్ కె రషీద్, రూప్లా నాయక్, రవి కుమార్, దాతలు భూక్యా రాంబాబు, దొబ్బల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండా ఎగరాలి,

# దేశభక్తిని పెంపొందించాలి.

మండల ఉపాధ్యక్షుడు సంగీతం సాయిచంద్.

**అక్షర విజేత తల్లాడ:**తల్లాడ మండల పరిధిలోని కుర్నవల్లి, కలకుడిమ గ్రామాలలో తల్లాడ బిజెపి పార్టీ ఉపాధ్యక్షుడు సంగీతం సాయిచంద్ ఆధ్వర్యంలో స్కూల్ చిన్నారులకు జాతీయ జెండాలను మంగళవారం పంపిణీ చేశారు. ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు గడపగడపకు జాతీయ జెండా ఎగరవేసే కార్యక్రమంలో భాగంగా మంగళవారం మువెన్నెల జెండాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు చల్లా నాగులు, మండల ఉపాధ్యక్షుడు సంగీతం సాయిచంద్ మాట్లాడుతూ ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవంలో ప్రతి ఒక్కరూ పాల్గొని దేశభక్తిని చాటుకోవాలని, జాతీయ జెండాలను తమ ఇంటి పైన ఆవిష్కరించాలని కోరారు. గ్రామాలలో పెద్దలు చిన్నారులకు దేశభక్తి పెంపొందించే విధంగా దేశం స్వాతంత్రం సంపాదించుకున్న విధానాన్ని తెలియజేసి పిల్లలను దేశభక్తిని చాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు చల్లా నాగులు, బాలాజీ నాయక్,మండల ఉపాధ్యక్షుడు సంగీతం సాయిచంద్,రాయల రమేష్, చల్లా నరేష్, శీలం పుల్లరెడ్డి,ఉపాధ్యాయులు,పార్టీ కార్యకర్తలు, చిన్నారులు పాల్గొన్నారు.



## మిషన్ భగీరథ అధికారుల కక్కుర్తి... కాంట్రాక్టర్ అవినీతి.

పైన పైననే పైపుల బిగింపు. పగిలిన పైపు

వృధాగా పోతున్న నీరు

పట్టించుకోని అధికారులు

**అక్షర విజేత నిజాంసాగర్**కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండలం వృధాగా పోతున్న మిషన్ భగీరథ నీళ్లు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరును అందించాలని లక్ష్యంతో ,కోట్ల రూపాయలు వెచ్చించి గత ప్రభుత్వం మిషన్ భగీరథ కార్యక్రమానికి శ్రీకారం చుట్టి ,గ్రామ గ్రామానికి స్వచ్ఛమైన నీటిని అందించాలని ఉద్దేశంతో ప్రతి గ్రామానికి పైప్లైన్ నిర్మాణం చేపట్టారు. బాన్స్వాడ నుంచి బోధన్ వరకు బాన్సువాడ చెందిన ఓ మాజీ ప్రజాప్రతినిధి కి ,ఈ పనులు అప్పగించారు. పనుల్లో నాణ్యత లోపాలు జరుగుతున్నాయని పనులు జరుగుతున్నప్పుడే తీసుకువచ్చినప్పటికీ, మిషన్ భగీరథ అధికారులు కాసులకు కక్కుర్తి పడి, కాంట్రాక్టర్ చేసిన పనులకే పెద్ద ఎత్తున బిల్లులు చేసి పెట్టడంతో. మిషన్ భగీరథ పైపులు పగిలి అవినీతిని బయటపెడుతున్నాయి. ఇదే ఘటన కామారెడ్డి జిల్లా బీర్కూర్ ఉర్దూ ఉన్నత పాఠశాల వద్ద గల మంచి రక్షిత మంచినీటి ట్యాంకు మిషన్ భగీరథ పైప్లైన్ కనెక్షన్ ఇచ్చారు. ఇది భూమిలో నుంచి పైప్ లైన్ వేసి రక్షిత మంచినీటి ట్యాంకు నీటిని ఎక్కించవలసిన ఉండగా, కాంట్రాక్టర్ రక్షిత మంచినీటి పథకం వద్ద పైప్ లైన్ నేలపైన వేసి ,పైపు కింద ఒక రాయిని పెట్టి చేతి దులుపుతున్నారు. ఇది ఎప్పటికైనా ప్రమాదమని ముఖంగా హెచ్చరించినప్పటికీ ,సంబంధిత శాఖ అధికారులు నిమ్మక నిరీతినట్లు వ్యవహరించడంతో, అధికారుల కక్కుర్తి, కాంట్రాక్టర్ అవినీతి బయటపడింది. రక్షిత మంచినీటి ట్యాంకు భూమిలో నుంచి పైప్ లైన్ కనెక్షన్ ఇవ్వకుండా నేలపై నుంచే ఇవ్వడంతో, నీటి ఒత్తిడికి పైప్లైన్ ఊడిపోయి నీరంతా పొంగిపొర్లుతుంది. ఈ ఒక్క విషయం చూస్తే మిషన్ భగీరథ అధికారులు, కాంట్రాక్టర్లు ఎంత మేరక?



## మహేశ్వరం మోడల్ స్కూలును సందర్శించిన అడిషనల్ డైరెక్టర్.

మణిపూర్ ట్రిపుల్ ఐటీ లో సీట్ సాధించిన విద్యార్థి శివ ను అభినందించిన ఏడి శ్రీనివాస్ చారి

**అక్షర విజేత మహేశ్వరం** మహేశ్వరం మోడల్ స్కూలును తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్ అడిషనల్ డైరెక్టర్ శ్రీనివాస్ చారి, మరియు అసిస్టెంట్ అకాడమిక్ మానిటరింగ్ అధికారి మంజరీ, మేడం, సందర్శించి పాఠశాలలోని బోటనీ ల్యాబ్ జువాలజీ ల్యాబ్, కెమిస్ట్రీ, ఫిజిక్స్ ల్యాబులను మరియు డిజిటల్ ల్యాబ్స్,లైబ్రరీలను పరిశీలించి ఉపాధ్యాయులను మరియు విద్యార్థులను అభినందించారు.మణిపూర్ ట్రిపుల్ ఐటీలో సీట్ సాధించిన కె.శివ అనే విద్యార్థినీ ఏడి, చేతుల మీదుగా శాలువాతో సత్కరించారు,తొమ్మిదవ తరగతి విద్యార్థులు క్రోమ్ బుక్స్(మిని ల్యాప్ ట్యాప్) ద్వారా వారు నేర్చుకున్న విషయాలను ప్రదర్శించడం పట్ల అడిషనల్ డైరెక్టర్ సార్ ఆనందం వ్యక్తం చేశారు. మరియు ఉపాధ్యాయులతో మాట్లాడి సబ్జెక్టులపై పట్టు సాధించి అవగాహన పెంచుకొని ఉత్తమ ప్రతిభ కనబరచాలని సూచనలు చేశారు.ఆహ్లాదకరమైనటువంటి వాతావరణం,అన్ని రకాల అధునాతనమైన మౌలిక వసతులను వినియోగించుకొని విద్యార్థులందరూ క్రమశిక్షణతో ఉన్నత చదువులు చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని విలువైన సూచనలు ఇవ్వడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ధనుంజయ్,ఉపాధ్యాయులు నాగకళ,రెహానా,మాధవి మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు



అక్షర విజేత

# తెలంగాణ డెయిరీలను ఖతం చేసే కుట్ర జరుగుతోంది: మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్



**అక్షర విజేత ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో** తెలంగాణ పాల డెయిరీలను ఖతం చేసే కార్యక్రమం జరుగుతోందని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. పాలు పోసిన తెలంగాణ పాడి రైతులకు డబ్బులు చెల్లించకుండా వేధిస్తున్నారంటూ ఆయన మండిపడ్డారు. ఈ సందర్భంగా తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి ప్రెస్ మీట్ నిర్వహించారు. గతంలో రైతులు వ్యవసాయంతోపాటు పశువులపైనా ఆధారపడే వారని, రాష్ట్రంలో ఇప్పుడు ఆ పరిస్థితి లేదని ఆయన అన్నారు. నాలుగు నెలలు గడుస్తున్నా పాడి రైతులకు డబ్బులు ఇవ్వకుండా వారిని మనోవేదనకు గురి చేస్తున్నారంటూ మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆంధ్ర డెయిరీలను పెంచి పోషిస్తున్నారా హైదరాబాద్‌లో రోజుకు 30లక్షల లీటర్ల పాలు వినియోగిస్తున్నారని, కానీ తెలంగాణ రైతులు అందించేది కేవలం 5లక్షల లీటర్లు మాత్రమే ఆయన చెప్పారు. అలాంటప్పుడు మిగిలిన 25లక్షల పాలు ఎక్కడ్నుంచి వస్తున్నాయో తెలంగాణ ప్రభుత్వం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. 5లక్షల లీటర్లకు నగదు చెల్లించకుండా తెలంగాణ డెయిరీలని బొందపెట్టి ఆంధ్రా డెయిరీలను పెంచి పోషిస్తున్నారనే అనుమానాలు తలెత్తుతున్నట్లు ఆయన చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ హయాంలో లీటర్‌కు రూ.4 ప్రోత్సాహకం, దానాకు సైతం నగదు అందించినట్లు మాజీ మంత్రి గుర్తు చేశారు. విజయ డెయిరీలో ఉన్న 500కోట్ల పాల ఉత్పత్తులను యాదాద్రి లేదా తిరుమల వేంకటేశ్వరస్వామి ఆలయాలకు విక్రయిస్తే బాగుంటుందని శ్రీనివాస్ గౌడ్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

విజయ డెయిరీని ఖతం చేసే ప్రయత్నం.హైదరాబాద్‌కు రోజుకు సరఫరా అయ్యే 30లక్షల లీటర్ల పాలను ఎవరు సరఫరా చేస్తున్నారో చెప్పాలని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లాభాలు లేక పాడి రైతులు పొట్టచేత పట్టుకుని రాష్ట్రం విడిచి వెళ్లే పరిస్థితిని సృష్టిస్తున్నారంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి రోజూ రాష్ట్రవ్యాప్తంగా 50లక్షల లీటర్ల పాలు అవసరం అవుతాయని, అందుకు అనుగుణంగా పాల ఉత్పత్తి పెరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాలుగు నెలల పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలని లేకుంటే పాడి రైతులతో కలిసి వచ్చే పదిహేను రోజుల్లో పెద్దఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. పాల ఉత్పత్తి తగ్గితే కల్తీ పాల దందా పెరుగుతుందని, అది ఆరోగ్యానికి ఎంతో హానికరమని శ్రీనివాస్ గౌడ్ చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో పదిహేను రోజులకు ఒకసారి రైతులకు నగదు చెల్లించామని, అప్పుడు పాల ఉత్పత్తి పెరిగితే ఇప్పుడు తగ్గుతోందని ఆయన మండిపడ్డారు. విజయ డెయిరీని ఖతం చేసే ప్రయత్నం జరుగుతోందంటూ ఆయన సంచలన ఆరోపణలు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎవరూ సంతోషంగా లేరు.మరోవైపు తెలంగాణ రాష్ట్రంలో హాస్టళ్లు, యూనివర్సిటీలు, గురుకులాల్లో పరిస్థితులు ఘోరంగా ఉన్నాయని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగులు ఎవ్వరూ కాంగ్రెస్ ప్రభుత్వంలో సంతోషంగా లేరని ఆయన చెప్పుకొచ్చారు. ప్రభుత్వ ఉద్యోగులు సైతం కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాట కార్యాచరణ ప్రకటించబోతున్నట్లు మాజీ మంత్రి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇకనైనా కాంగ్రెస్ పాలనపై దృష్టిపెట్టి ప్రజా సమస్యల పరిష్కార దిశగా ముందుకు సాగాలని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ సూచించారు.

# రక్షణ కవచం సేఫ్టీ మోకు పై గౌడ సోదరులకు అవగాహన



**అక్షర విజేత,చొప్పదండి:** కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం లో కాటమయ్య రక్షణ కవచం (సేఫ్టీ మోకు) మీద గౌడ సోదరులకు అవగాహన వర్క్ షాప్ నిర్వహించారు ఈ కార్త్యమంలో రాక్ మరియు మౌంటెన్ క్లైమ్బింగ్ లో నిష్ణాతులైన శిక్షకుల ద్వారా కాటమయ్య రక్షణ కవచం (సేఫ్టీ మోకు) ఉపయోగించు విధానం మరియు మెలుకువలు నేర్పించడం జరిగింది. గీత కార్మికులుకు ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా ఉండాలని కరీంనగర్ గౌడ ముద్దు బిడ్డ బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్, చొప్పదండి ఎమ్మెల్యే సత్యం ఆదేశాల మేరకు ట్రైనింగ్ ప్రోగ్రాం ఇస్తున్నారు.అందులో భాగంగా ట్రైనింగ్ ఏర్పాటు చేసి గీతా కార్మికులకు ట్రైనింగ్ ఏర్పాటు చేసినాము నియోజకవర్గం కు 100 కాటమయ్య రక్షణ కవచం కిట్లు మంజూరు చేసిన బి సి సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు జిల్లా గౌడ సంఘం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు . త్వరలో బి సి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రతి ఒక్క గీతా కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం కిట్లు ఇస్తారు అని తెలియచేసారు. ఆనంతరం వన మహోత్సవం సందర్భంగా తాటి వనం లో ఈత చెట్లు నాటిన ఎక్సైజ్ సుపరిండెంట్ పగిడిపల్లి శ్రీనివాస్, బి సి వెల్ఫేర్ ఆఫీసర్ అనిల్ ఎక్సైజ్‌సిఐ అశోక్ కుమార్ ఎస్సై విజయ భాస్కర్ జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు తాళ్ళపల్లి శ్రీనివాస్ గౌడ్, జిల్లా గౌడ సంఘం కోశాధికారి పొన్నం శ్రీనివాస్ గౌడ్, చొప్పదండి మండల గౌడ సంఘం అధ్యక్షులు పెరుమాండ్ల గంగయ్య గౌడ్ ముద్దం తిరుపతి గౌడ్ బొడిగెనందయ్య బొడిగె హనుమంతు బుర్ర మల్లికార్జున్ పొన్నం లచ్చయ్య బూరుగుకుమార్ స్వామి బొడిగె శ్రీనివాస్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పరదిదాటి వైద్యం చేస్తున్న ఆర్ఎంపీలు..అదిక మొత్తంలో బైటపడిన మందులు



**అక్షర విజేత గద్వాల్ టౌన్**జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం, కొండేరు గ్రామం ఇటిక్యాల మండలం, లో మోహన్ మరియు రమేష్ నిర్వహిస్తున్న, ప్రథమ చికిత్స కేంద్రాలను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్యాధికారి డాక్టర్. ఎస్. కె . సిద్ధప్ప ఆదేశాల మేరకు ఈ ఆకస్మిక తనిఖీ లో జిల్లా అధికారులు ప్రథమ చికిత్స కేంద్రాలలో అధిక మొత్తంలో మందులు యాంటీబయాటిక్స్, స్టెరాయిడ్స్, పెయిన్ కిల్లర్స్, క్యాల్షియం ఇంజక్షన్స్, బీ కాంప్లెక్స్ ఇంజక్షన్స్, చిన్నపిల్లలకు ఇచ్చే సిరప్స్ పెద్దలకు ఇచ్చే యాంటీబయాటిక్ ఇంజక్షన్స్, ఆస్తమా రోగం కు కు సంబంధించిన మెడిసిన్స్, వివిధ ప్రవేటు ఆసుపత్రులకు సంబంధించిన రెఫరల్ స్లిప్పులు ఉండడం, ఐ. వి స్టాండ్స్, బెడ్స్ గమనించారు., అదేవిధంగా రక్త పరీక్షల కొరకు దగ్గర్లోని ల్యాబ్ లకు రోగులను రెఫర్ చేసి టెస్టులను చేయించి చికిత్స లు కూడా చేస్తున్నట్లు అధికారులు వారి దగ్గర ఉన్న రోగుల టెస్ట్ రిపోర్టులను జిల్లా అధికారులు పరిశీలించారు..ఈ సందర్భంగా ప్రథమ చికిత్స లు నిర్వహిస్తున్న వారు ప్రథమ చికిత్స లు చేయకుండా అన్ని రకాల వ్యాధులకు చికిత్సలు చేస్తున్నందువల్ల, ప్రథమ చికిత్స కేంద్రం బోర్డుపై డాక్టర్ సింబల్ ఉంచుకోవడం వల్ల, మరియు, ప్రథమ చికిత్స కేంద్రాలలో ఎక్కువ మొత్తంలో మెడిసిన్స్, ఐ వి స్టాండ్స్, బెడ్స్ క్లినిక్ సెట్ అప్ ఉన్నందువల్ల, మోహన్ నిర్వహిస్తున్న ప్రథమ చికిత్స కేంద్రం ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు మూసి వేయడం జరిగింది. తదనంతరం నివేదికను ఈరోజు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి నివేదికను అందజేయడం జరుగుతుంది అని అదికారులు తెలిపారు.ఈ తనిఖీ కార్యక్రమంలో..మాతా శిశు సంరక్షణ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ . ప్రసన్న రాణి మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్య సిబ్బంది , కె. మధుసూదన్ రెడ్డి డిప్యూటీ. డెమో, మరియు నరసయ్య హెల్త్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

# హిందువులపై దాడులను తీవ్రంగా ఖండించిన



రామకోటి సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు

**అక్షర విజేత గజ్వేల్ :** బంగ్లాదేశ్ లో హిందువుల పై జరుగుతున్న దాడులకు నిరసనగా మంగళవారం నాడు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ హిందూ సంఘాల ఆధ్వర్యంలో జై శ్రీరాం అంటూ నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో పాల్గొన్న శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు మాట్లాడుతూ ప్రపంచంలో హిందువులకు రక్షణ కరువైందన్నారు. హిందువులకు అన్ని విధాల రక్షణ కల్పించాలని డిమాడ్ చేశారు.హైదవ సోదరులు యెలగందుల రాంచంద్రం, పనిధర్ శర్మ, దూబకుంట ప్రభాకర్, గంగిశెట్టి ఉమేష్, ప్రశాంత్ పాల్గొన్నారు.

# కాయితి ప్రభాకర్ రెడ్డి సేవలు మరువలేము

. 3వ వర్ధంతి సభలో చంద్రాయన్ పల్లి కాంగ్రెస్ గ్రామ కమిటీ



**అక్షరవిజేత,చారకొండ:**కల్వకుర్తి మండలం తాంద్ర గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెల్దండ మండలం మాజీ సింగిల్ విండో చైర్మన్ కాయతి ప్రభాకర్ రెడ్డి మూడవ వర్ధంతి కార్యక్రమంలో చారకొండ మండలం చంద్రాయన్ పల్లి గ్రామ కాంగ్రెస్ కమిటీ నాయకులు,యువ నాయకులు పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షులు నారయ్య మాట్లాడుతూ ఉమ్మడి వెల్దండ మండలం సింగిల్ విండో చైర్మన్ గా ఉన్నప్పుడు ఉమ్మడిగా రైతులకు ఎన్నో సేవలు చేసి,రైతులకు ఆకర్షితులైనారు.ప్రభాకర్ రెడ్డి చేసిన సేవలు మరువలేమని అన్నారు.ఈ కార్యక్రమంలో వెల్దండ మండల మాజీ ఉపాధ్యక్షులు సాంబయ్య గౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సొప్పరీ పర్వతాలు, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు చిలికేశ్వరం నారయ్య,ఉపాధ్యక్షులు కొట్ర సురేష్,కోశాధికారి బాలస్వామి,గ్రామ కమిటీ నాయకులు,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు మహేశ్వరం ప్రభుత్వ ఆస్పటల్ కు కేఎల్ఆర్ రక

ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించనున్న కాంగ్రెస్ నేతలు



**అక్షర విజేత మహేశ్వరం** మహేశ్వరం పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి పర్యటించనున్నారు. ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం సి హేచ్ సి లో 13 ఖాళీలకు కాంగ్రెస్ ప్రభుత్వం 10 మంది వైద్య సిబ్బందిని నియమించింది. జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి కేఎల్ఆర్ తీసుకెళ్లటంతో ఖాళీల భర్తీని పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్యమంత్రి దామోదర రాజనర్సింహా, శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు కేఎల్ఆర్. ఆస్పత్రిలో మౌలిక వసతులు, పేదలకు అందుతున్న చికిత్స వివరాలను తెలుసుకునేందుకు రేపు (14న) ఉదయం 10 గంటలకు మహేశ్వరం చేరుకోనున్నారు.

అక్షర విజేత

# భర్త ఇంటి ముందు బైఠాయించిన భార్య:



అక్షర విజేత,మానకొండూరు:తానుండగా మరో యువతి తో సహజీవనం చేస్తున్నాడని భర్త ఇంటి ముందు భార్య బైఠాయించింది. కరీంనగర్ జిల్లా, శంకరపట్నం కు చెందిన బొంగోని ప్రవీణ్ కు తిమ్మాపూర్ మండలం, నల్లగొండ గ్రామానికి చెందిన శిరీషతో ఆరేళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి పాప పుట్టిన అనంతరం వీరి కుటుంబంలో కలహాలు మొదలై వేరుగా ఉంటున్నారు. అయితే ఇటీవల ప్రవీణ్ వేరే అమ్మాయితో సహజీవనం చేస్తున్నాడు అని తెలుసుకున్న భార్య శిరీష అత్త ఇంటి ముందు బైఠాయించింది.

# ఉప్పర సంఘం యువజన సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా సత్యం సాగర్.



అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:సగర(ఉప్పర)సంఘం యువజన సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా సవారి సత్యం సాగర్ ను నియమితులయ్యారు.ఈ మేరకు ఆయనకు రాష్ట్ర సగర యువజన సంఘం అధ్యక్షులు మార్క సురేష్ సాగర్ మంగళవారం నియామకపత్రాన్ని అందజేసి,అభినందించారు.ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ,, సగర యువజన సంఘం అభివృద్ధి కోసం,మస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.నాపై నమ్మకముంచి ప్రధానకార్యదర్శి గా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులకు, కార్యదర్శులకు, సంఘానికి ప్రత్యేక కృతజ్ఞతలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సగర సంగం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పర శేఖర్ సాగర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌడక్క, సత్యం సాగర్, రాష్ట్ర సగర సంఘం కోశాధికారి కుమారస్వామి, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సగర సంఘం మాజీ అధ్యక్షులు ఆర్.బి. ఆంజనేయులు,మరియు సీనియర్ జర్నలిస్ట్ మారుతీ సాగర్,మరియు సగర బంధువులు పాల్గొన్నారు...

# 19,20,21,తేదీలలో మున్నూరు కాపు గ్రామ కమిటీల నియామకం



అక్షర విజేత వర్ధన్నపేటవర్ధన్నపేట మండల పరిధిలో ఉన్న ప్రతి గ్రామంలో మున్నూరు కాపు గ్రామ కమిటీలను ఈనెల 19,20,21 తేదీల్లో చేపట్టనున్నట్టు మున్నూరు కాపు సంఘం సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా వర్ధన్నపేట మున్నూరు కాపు మండల అధ్యక్షుడు కుల్ల యాకాంతం మాట్లాడుతూ.. మున్నూరు కాపుల బలోపేతం చేయడానికి మరియు కాపుల్లో ఐక్యతను తీసుకొని రావడానికి ఈ గ్రామ కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని,తద్వారా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మున్నూరు కాపు నుండి అత్యధికంగా పోటీలో ఉండే అవకాశం ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.గ్రామ కమిటీలను ఏర్పాటు చేసిన అనంతరం కార్యాచరణ ప్రకటిస్తాం అని వర్ధన్నపేట మండల మున్నూరు కాపు అధ్యక్షుడు కుల్ల యాకాంతం ఒక ప్రకటనలో తెలిపారు.

# చేగువేరా ఆదర్శ వివాహ వేదిక 70వ వివాహ మహోత్సవం

## సమాజంలో కులం మతం పోవాలంటే ఆదర్శ వివాహాలు ఒక్కటే మార్గం.

అక్షర విజేత ఖమ్మం టౌన్ :- సమాజంలో కులం మతం పోవాలంటే ఆదర్శ వివాహాలు ఒక మార్గమని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, పుచ్చలపల్లి సుందరయ్య చెప్పారని, ఆ మార్గంలో యువత నడవాలని బివికె జనరల్ మేనేజర్ వై. శ్రీనివాసరావు అన్నారు. భారత ప్రజాతంత్ర యు జన సమైక్య డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చేగువేరా ఆదర్శ వివాహం వేదిక ద్వారా ఈరోజు సుందరయ్య భవనంలో " శ్రీకాంత్– కుసుమల "ఆదర్శ వివాహాన్ని నవీన్ అధ్యక్షతన బి వి కే జనరల్ మేనేజర్ వైస్ శ్రీనివాసరావు ఆచార్యులుగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బీవీకే జనరల్ మేనేజర్ వై. శ్రీనివాసరావు మాట్లాడుతూ సమాజంలో కులం మతం పోవాలంటే ఆదర్శ వివాహాలు ఒక్కటే మార్గమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఐద్వా ల్లా కార్యదర్శి మాచర్ల భారతి మాట్లాడుతూ నేటి యువత ఆడంబరాలకు పోయి లక్షల రూపాయలు పిల్లల కోసం ఖర్చు చేస్తున్నారని, దానివల్ల అప్పుల భారం పెరుగుతుంది తప్ప ఉపయోగం లేదని అందుకే నిరారంబరంగా ఆదర్శవాలు చేసుకోవాలని నేటి యువతకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు శ్రీరామ్ నాయక్,జిల్లా కార్యదర్శి భూక్య వీరభద్రంలు మాట్లాడుతూ




తల్లిదండ్రులను ఒప్పించి ప్రేమ వివాహాలు చేసుకోవాలని, అదే నిజమైన విజయమని ఆయన ఈ సందర్భంగా వారు అన్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లల ప్రేమను అంగీకరించాలని పరువు పేరుతో వాళ్ళ జీవితాలతో ఆటలు ఆడొద్దు అని వారు అన్నారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ .బషీరుద్దీన్ మాట్లాడుతూ కులం మతం ప్రాంతం జాతీయ నీతి పరువు పేరుతో నిజమైన ప్రేమకు అడ్డంగా వస్తే డివైఎఫ్ఐ అండగా ఆయన ఈ సందర్భంగా అన్నారు. ఈ వివాహ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు సత్తెనపల్లి నరేష్, కూరపాటి శ్రీను, కొంగర నవీన్, శీలం వీరబాబు,పవన్, ఐద్వా నాయకురాలు మెరుగు రమణ,బేగం, భాగం అజిత, రజిత, సుగుణమ్మ,నారాయణ,రమణ,సురేష్, తో పాటుగా పెళ్ళికొడుకు పెళ్ళికూతురు బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖమ్మం జిల్లా భారీ బహిరంగసభను విజయవంతం చేయండి

## జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుర్గా ప్రసాద్.

అక్షర విజేత ఖమ్మం:-మొట్ట మొదటి సారి మన ఖమ్మం జిల్లాకు ముఖ్యమంత్రిగా విచ్చేయుచున్న రేవంత్ రెడ్డి కి భారీ స్వాగత ఏర్పాట్లు జరుతున్నాయని ,15-02-2024 న వైరాలో జరిగే భారీ బహిరగసభను జయప్రదం చేయాలని ఈరోజు జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జరిగిన ప్రెస్ మీట్ లో జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు కోరారు.ఆగస్టు 15లోగా రైతులకు ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేసి తీరుతామని సవాల్ చేసిన సీఎం రేవంత్. అన్నట్లుగానే ఎల్లుండి మూడో విడత రైతు రుణమాఫీ ప్రారంభించనున్న రేవంత్ రెడ్డి. దేశ చరిత్రలోనే 32.50 లక్షల మంది రైతులకు రుణ విమూక్తి కల్పించేందుకు రూ.31 వేల కోట్లు కేటాయించి రికార్డు సృష్టించిన తెలంగాణ ప్రభుత్వం. మొదటి విడతగా రూ.లక్ష లోపు రుణాలు తీసుకున్న 11,14,412 మంది రైతులకు రూ.6034.97 కోట్లు విడుదల చేసిన రేవంత్ సర్కార్. ఇక రెండో విడత కింద రూ. లక్ష నుంచి లక్షన్నర వరకు రుణాలు తీసుకున్న దాదాపు 6,40,823 మంది రైతుల ఖాతాల్లో రూ.6190.01 కోట్లు జమ చేసిన ప్రభుత్వం. మూడో విడతలో లక్షన్నర నుంచి రూ.2 లక్షల వరకు తీసుకున్న రుణాలను ప్రభుత్వం మాఫీ చేయనుంది. ఈ కార్యక్రమాన్ని సీఎం రేవంత్ ఖమ్మం జిల్లా వైరా మండలంలో ప్రారంభిస్తారు. అదే విధంగా కృష్ణా, గోదావరి జలాలను ఖమ్మం జిల్లాలో పారించుటకు చేసిన ప్రభుత్వ కృషిని కాంక్షిస్తూ రైతులు, జిల్లా కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు అభిమానులు అందరూ అధిక సంఖ్యలో విచ్చేసి బహిరంగసభను జయప్రదం చేయాలని కోరారు.ఈ ప్రెస్ మీట్ లో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ శాసనమండలి సబ్యులు పోట్ల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మీనారాయణ,జిల్లా మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య,అనుబంధ సంఘ అద్యక్షులు సయ్యద్ గౌస్, పుచ్చకాయల వీరభద్రం,సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, మోక్కా శేఖర్ గౌడ్ తదితర నాయకులు పాల్గొన్నారు.



# డెంగ్యూ,టైఫాయిడ్ జ్వరాలతో ప్రజలు అప్రమత్తంగా వుండాలి.

**సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు పాటించాలి**

**బయట దొరికే ఫుడ్ జోలికి పోకపోవడం మంచిది**

**ఎప్పటి ఆహారం అప్పుడే వేడివేడిగా తినడం శ్రేయస్కరం**

**కాచి చల్లార్చిన మంచినీరు త్రాగడం మంచిది**

**బాలింతలు వృద్ధులు చిన్నపిల్లలు అవసరం ఉంటే తప్ప బయటకి రావద్దు**

**మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ:**

అక్షర విజేత,మానకొండూరు:డెంగ్యూ, టైఫాయిడ్ జ్వరాలు ప్రబలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రజలను కోరారు. విష జ్వరాలతో పాటు డెంగ్యూ, టైఫాయిడ్ వంటి జ్వరాలు ప్రబలుతున్నాయని ఆయన అన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రావడం పరిపాటి అయినప్పటికీ ఈసారి అందుకు భిన్నంగా డెంగ్యూ, టైఫాయిడ్ వంటి జ్వరాలు సోకుతున్నాయని, ఈ జ్వరాలు బారిన పడ్డవారు జలుబు, జ్వరం ఒళ్ళు నొప్పులతో బాధపడుతుంటారని ఆయన తెలిపారు. డెంగ్యూ తో పాటు వైరల్ ఫీవర్ లక్షణాలు కూడా ఒకేలా ఉండడంతో సాధారణ జ్వరం వచ్చిన ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారని, డెంగ్యూ జ్వరం సోకిన, సాధారణ జ్వరమని ప్రజలు నిర్లక్ష్యం చేయకూడదని, డెంగ్యూ జ్వరాల కారణంగా ప్లేట్లెట్లు పడిపోయే అవకాశం ఉందని, లక్షణాలను గుర్తించి వెంటనే ఆస్పత్రులను ఆశ్రయించాలని ఆయన సూచించారు. జిల్లా ప్రభుత్వ వైద్యశాల తో పాటు, జిల్లావ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో



అవసరమైన మందులు సిద్ధంగా ఉన్నాయని, వైద్యులు, వైద్య సిబ్బంది కూడా అందుబాటులో ఉన్నారని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విష జ్వరాలు, డెంగ్యూ, టైఫాయిడ్ వంటి వ్యాధులపై చర్యలు తీసుకుంటున్నదని, యుద్ధప్రాతిపాదికన ప్రభుత్వ ఆసుపత్రులకు మందులను సరఫరా చేస్తున్నదని, జ్వరాల బారిన పడ్డవారు సకాలంలో చికిత్స పొందుతే డెంగ్యూ సులువుగా నయమవుతుందని ఆయన పేర్కొన్నారు. డెంగ్యూ రోగులు ప్లేట్లెట్లు, బీపీ తగ్గకుండా చూసుకోవాలని, జ్వరం తగ్గిన ప్లేట్లెట్లు తగ్గకుండా చూసుకోవాలని అన్నారు. సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు పాటించాలని, బయట దొరికే తినుబండారాలు, ఆహార పదార్థాల జోలికి పోకుండా ఇంటి ఆహారమే తీసుకోవాలని, ఎప్పటికప్పుడు చేసుకున్న వేడివేడి ఆహారాన్ని మాత్రమే స్వీకరించాలని కాచి వడబోసిన మంచినీరు మాత్రమే త్రాగాలని, కొబ్బరి నీళ్లు, మజ్జిగ లాంటి ద్రవాలు తీసుకుంటే మంచిదని, బాలింతలు, చిన్నపిల్లలు, వృద్ధులు అవసరం ఉంటే తప్ప బయటకు రావద్దని ఆయన సూచించారు.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక

# అట్టహాసంగా యాదాల సతీష్ జన్మదిన వేడుకలు.

## శుభాకాంక్షలు తెలిపిన పలువురు ప్రముఖులు.

**అక్షర విజేత కోటనందూరు.** కాకినాడ జిల్లా,తొండంగి మండలం ఆవుల మందకు చెందిన యువతేజాలు,తండ్రి దగ్గరనుంచి అప్పుడు ఇప్పుడూమరెప్పుడూ యనమల వెంటే నడుస్తున్న యాదాల సతీష్,యాదాల రామకృష్ణ ఆక్వారంగంలో కాలుమోపి యువ పారిశ్రామిక వేత్తలుగా ఎదిగారు.సత్యదేవ హ్యాచరీ స్థాపించి ఆక్వా లో అప్రతిహతంగా వెలుగొందుతున్నారు.ఇటీవలఆలిండియా శ్రిఫ్ హ్యాచరీస్ అసోసియేషన్ కాకినాడ చాప్టర్ జనరల్ సెక్రటరీగా ఎన్నికయిన యాదాల సతీష్ జన్మదిన వేడుకలు అట్టహాసంగా జరిగినవి.పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు, ఎమ్మెల్యే యనమల దివ్య సతీష్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఉదయం నుండి స్నేహితులు, బంధువులు, అభిమానులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అన్నవరం సమీపంలో గల వన్ రెస్టారెంట్ లో జరిగిన యాదాల సతీష్ జన్మదిన వేడుకలకు తుని,తొండంగి, కోటనందూరు మండలాలకు చెందిన కూటమి నేతలు హాజరయ్యారు.ముఖ్యఅతిధిగా విచ్చేసిన యువ నేత యనమల రాజేష్ కు యాదాల సతీష్,రామకృష్ణ బ్రదర్స్ ఘన స్వాగతం పలికారు.అనంతరం కూటమినేతలు,అభిమానుల ఆనందోత్సవాల



మధ్య కేక్ కట్ చేసిన సతీష్ కు సీనియర్ నేతలు యనమల రాజేష్, సుర్ల లోవరాజు, చింతంనీడి అబ్బాయి మోతుకూరి వెంకటేష్, కొయ్యా శ్రీను ప్రభృతులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు.ఈకార్యక్రమంలోఇనుగంటి సత్యనారాయణ,గాడి రాజబాబు,మల్ల గణేష్, బెండపూడి నాయుడు, యనమల పెదబాబు,యనమల భాస్కర రావు,కొయ్యా కేశవ్,చొక్కా అప్పారావు,యాదాల అప్పల రాజు,చొక్కా కాశీ,కోడా వెంకటరమణ,కాలిబోయిన చంద్రరావు,కొయ్యా మల్లేష్,యాదాల బెబ్బులి తదితరులు పాల్గొన్నారు.

# కుల గణనతోనే బీసీల సమస్యలకు పరిష్కారం

## నారాయణవరపు శ్రీనివాసరావు జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు.

**అక్షర విజేత ఖమ్మం టౌన్ :**-దేశంలో ఆర్థిక అసమానతలు పోవాలన్న, అట్టడుగు వర్గాల జీవితాలను అభివృద్ధి మార్గంలోకి తేవాలన్న దేశవ్యాప్తంగా కులగణన నిర్వహించడం ఒక్కటే మార్గమని బీసీ సంఘాల నాయకులు అన్నారు మంగళవారం నాడు స్థానిక ఖమ్మం శ్రీ శ్రీ సర్కిల్లో గల మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం ముందు జూలూరు గౌరీ శంకర్ రచించిన 'మా వాటా మాకే'అనే పుస్తకాన్ని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, మరియు ఆర్. జె. సి కృష్ణ, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూడేపల్లి కృష్ణమాచారి, లిక్కి కృష్ణారావులు బీసీమేధావులతోకలిసిపుస్తకఆవిష్కరణ చేశారుఅనంతరం వారు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల ముందే బిసి జనగణనలో కులాలు వారిగా లెక్కలు తీసి ఆ తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికల్లోకి పోవాలని దాని ద్వారా మాత్రమే బీసీ నాయకత్వానికి న్యాయం జరుగుతుందని వారు తెలిపారు. గత పార్టీలు ఉన్న రిజర్వేషన్లు తగ్గించి బీసీలపై వివక్ష చూపించాయని అదే మార్గంలో కాంగ్రెస్ పార్టీ కూడా ముందుకు పోతే నష్టం తప్పదని వారు తెలిపారు. త్వరలో చేపట్టబోయే నామినేటెడ్ పదవులలో బీసీలకు ఎక్కువ అవకాశాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.కార్యక్రమంలోజాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగనబోయిన పుల్లారావు, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి సుగుణ, బొడ్డు కృష్ణ , బట్టు బాలకృష్ణ, మోదేపల్లి వెంకటాచారి, కర్రీ కమలాకర్, బలుసుపాటి కరుణితేజ, పుల్లాచారి, ఉమామహేశ్వర చారి అద్దంకి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర గ్రంధాల చైర్మన్ రియాజ్ ను కలిసిన తుంగతుర్తి రవి

## పీర్జాదిగూడలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని వినతి
## ప్రభుత్వ పాఠశాలలను సందర్శించాలని విజ్ఞప్తి
## ఈనెల 21వ తేదీన ప్రభుత్వ పాఠశాలలు
## సందర్శించనున్న రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్

**(అక్షర విజేత, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బ్యూరో) :**పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించాలని, పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్ ఈనెల 21వ తేదీన పీర్జాదిగూడ ప్రభుత్వ పాఠశాలలను సందర్శిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ... అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఆధునిక సౌకర్యాలతో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్ కు విజ్ఞప్తి చేశామని, అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు తగు సూచనలు ఇవ్వాల్సిందిగా విజ్ఞప్తి చేసామని అన్నారు. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు జి శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రజా పరిషత్ ప్రధానోపాధ్యాయుడు టీ.రామయ్య, పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ కమిటీ నాయకులు ముదిగొండ రమేష్, మహ్మద్ మజర్, యాసారం నగేష్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళా శక్తి కార్యక్రమం

**అక్షర విజేత సిద్దిపేట** అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ గరిమా అగ్రవాల్ జిల్లాలోని 5 మునిసిపల్ మెప్మా సిబ్బంది తో మహిళా శక్తి కార్యక్రమం పై పురోగతి పై రివ్యూ సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఇప్పటి వరకు మునిసిపల్ వారీగా గా వచ్చిన దరఖాస్తుల వివరాలు తదితర అంశాల గురించి మెప్మా పిడి హన్మంత రెడ్డి వివరించడం జరిగినది. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ వచ్చిన దరఖాస్తులను వెంటనే స్క్రూటీనీ చేసి దరఖాస్తు లను వెంటనే ఆయా బ్యాంక్ లకి పంపించాలని అన్నారు. లీడ్ బ్యాంక్ మేనేజర్ హరిబాబు ని వెంటనే ఆయా బ్యాంక్ లతో సంప్ర దింపులు జరిపి గ్రౌండింగ్ పూర్తి చేసేలా చొరవ తీసుకోవాలి అని ఆదేశాలు ఇవ్వడం జరిగినది ఇట్టి సమావేశంలొ యూనియన్ బ్యాంక్ ప్రతినిధి అరుణ్, స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియా ప్రతినిధి జయంత్ మరియు ఏపీజీవీబీ బ్యాంక్ ప్రతినిధి రవికుమార్ మరియు మెప్మా సిబ్బంది సాయికృష్ణ, రాజు సంతోషిమత, సరిత, రేణుక, రమ్య శ్రవణ్, శశిధర్ తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి స్టేడియంలో పంద్రాగస్టు ముందస్తు సాధన

**అక్షర విజేత/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:**సింగరేణి కాలరీస్ కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో కొత్తగూడెం ప్రకాశం



స్టేడియం నందు ఈనెల 15వ తేదీన నిర్వహించే 78వ స్వాతంత్ర్య దినోత్సవ ప్రధాన వేడుకలలో ముఖ్యఅతిధిగా సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ పాల్గొని జాతీయ పతాకావిష్కరణ చేయనున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం జిఎం సెక్యూరిటీ జిఎం(పర్సనల్) ఐఆర్ అండ్ పిఎం బి.ఆర్.దీక్షితులు ఆధ్వర్యంలో సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది, కొత్తగూడెం పట్టణంలోని వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు స్కౌట్స్ అండ్ గైడ్స్ కలర్ పార్టీ బ్యాండ్ పార్టీ బృందాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచే గౌరవ కవాతు వందనం(మార్చ్ ఫాస్ట్) కార్యక్రమాల ప్రదర్శనల ముందస్తు సాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ జాకీర్ హుస్సైన్, స్పోర్ట్స్ సుపర్వైసర్ ఎంసి.పోస్ నెట్, సెక్యూరిటీ ఇన్స్పెక్టర్ కే.సత్యనారాయణ, సెక్యూరిటీ సిబ్బంది, సీనియర్ స్కౌట్ లీడర్లు పాల్గొన్నారు.

# దేశభక్తిని పెంపొందించడమే హర్ ఘర్ తిరంగా యోజన లక్ష్యం : వైయస్సార్

**అక్షర విజేత, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బ్యూరో) :**భారతీయ జనతా యువ మోర్చా అధ్యక్షులు సెవెళ్ళ మహేందర్ ఆధ్వర్యంలో తిరంగా యాత్ర సాలార్ జంగ్ మ్యూజియం (పిస్తా హౌస్) నుంచి చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయం వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా బీజేవైఎం రాష్ట్ర ప్రభారి కాసం వెంకటేశ్వర్లుతో కలిసి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మేడ్చల్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి రాష్ట్ర యువ మోర్చా నాయకులతో కలిసి పాల్గొని అనంతరం భాగ్యలక్ష్మి అమ్మవారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... యువత దేశ భక్తిని పెంపొందించకుని జాతీయతావాదులుగా మారాలని, దేశ ద్రోహులను తరిమికొట్టడానికి ఏకం కావాలని సూచించారు.వంద లాది సంవత్సరాలు బ్రిటీష్ పాలకుల చేతిలో బందీలుగా దుర్భర జీవితాన్ని కొనసాగించిన లక్ష లాది మంది స్వాతంత్ర్య సమరయోధుల, అమర వీరుల బలిదానాల ఫలితంగా మంగళవారం రోజున దేశంలో ప్రతీ ఒక్కరు స్వేచ్ఛ వాయువులు పీల్చుకోగలుగు తున్నారని అన్నారు. నాటి బ్రిటీష్ల హయాంలో మువ్వన్నెల జెండా చేతబడితే కారాగాల్లో వేసి చిత్రహింసలకు గురిచేసేవారని, అస్తమించ ని బ్రిటీష్ సామ్రాజ్య పతనానికి దేశభక్తి భావవే కారణమైందని అన్నారు. అంతటి మహోన్నత చరిత కలిగిన మువ్వన్నెల జెండాను ప్రతీ ఒక్కరు తమ ఇళ్లపై, కార్యాలయాలపై, వాహనాలపై ఎగరవేసి దేశభక్తిని చాటుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గొంగళ్ల బాలేష్, మేడ్చల్ యువ మోర్చా అధ్యక్షులు బండారు పవన్ రెడ్డి, ఘట్ కేసర్ మున్సిపల్ యువమోర్చా అధ్యక్షులు విక్రాంత్ రెడ్డి, ఉపాధ్యక్షులు అనిల్ గౌడ్, పోచారం మున్సిపల్ ప్రధాన కార్యదర్శి గుండె నరేష్,పోచారం మున్సిపల్ కిసాన్ మోర్చా అధ్యక్షులు వీరారెడ్డి, నాయకులు రావుల శ్రీకాంత్, యువమోర్చా నాయకులు అశోక్ గౌడ్, పవన్, వంశీ తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయుడు చేడే శ్రీనివాస్ చొరవతో ఆదరణ సేవా ఫౌండేషన్ కు సరుకుల వితరణ



అక్షర విజేత, మధిర ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సిహరిణి తమ ఫౌండేషన్ కి సరుకుల కొరత ఉన్నదని, మీ ద్వారా ఫౌండేషన్ కి సరుకులు అందించే ఏర్పాటు చేయగలరని ఉపాధ్యాయుడు చేడే శ్రీనివాస్ కి తెలియపరచగా శ్రీనివాస్ చొరవ తీసుకుని తనకు ఆత్మీయులైన నూరుద్దీన్ కు తెలియపరచగా నూరుద్దీన్ వారి శ్రీమతి తో కలిసి నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు చేడే శ్రీనివాస్, విశ్రాంతి ఉపాధ్యాయుడు కోట జయరాజు మరియు ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి హరిణి పాల్గొన్నారు.

# 17న గోలేటి లో కొమరం భీమ్ జిల్లా స్థాయి యోగ పోటీలు

జిల్లా అధ్యక్షులు కేసరి ఆంజనేయులు గౌడ్



అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-కొమరం భీమ్ జిల్లా యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 17న జిల్లాస్థాయి యోగ పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షులు కేసరి ఆంజనేయులు గౌడ్. జిల్లా ప్రధాన కార్యదర్శి కొలిపాక కిరణ్ కుమార్ తెలిపారు పోటీలలో పాల్గొనే విద్యార్థులు బోనఫైడ్ ఆధార్ కార్డుతో హాజరుకావాలని రెబ్బెన మండలం గోలేటి సి.ఈ.ఆర్ క్లబ్ లో ఉదయం 7 గంటల నుండి పోటీలు ప్రారంభం కానున్నాయి ఈ పోటీలకు 9 సంవత్సరాల వయసు నుంచి 18 సంవత్సరాల వయసు వరకు బాల బాలికల విభాగంలో సెలక్షన్స్ ఉంటాయని ఇక్కడ ఎంపికైన వారు రాష్ట్ర స్థాయి యోగ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు మరిన్ని వివరాల కోసం ఆర్గనైజింగ్ సెక్రటరీ కేసరి అలేఖ్య 8096923672 సంప్రదించాలన్నారు

# బెజ్జూర్ సహకార సంఘం కార్యాలయం ముట్టడి

అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-కొమురం భీం జిల్లా బెజ్జూర్ మండల కేంద్రంలోని వ్యవసాయ సహకార సంఘం సీఈఓ పర్ష సంజీవ్ కుమార్ రైతుల నుండి డాక్యుమెంట్ తీసుకుని రైతుల అకౌంట్లో రుణమాఫీ నగదు జమ చేయకుండా రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు దీంతో మంగళవారం కాంగ్రెస్ నాయకులు అర్షద్ హుస్సేన్ రైతులతో కలిసి సహకార సంఘం కార్యాలయం ముందు నిరసన తెలిపారు ఈ సందర్భంగా అర్షద్ హుస్సేన్ మాట్లాడుతూ రైతుల అకౌంట్లో రుణమాఫీ నిధులను వెంటనే జమ చేయాలని డిమాండ్ చేశారు



# ఫార్ములేషన్ ప్రైవేట్ సంస్థలను సందర్శించినా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్

(అక్షర విజేత, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బ్యూరో) :మేడ్చల్ జిల్లా శామీర్ పేట మండలంలో మంగళవారం రోజున జీనోమ్ వ్యాలిలోని కెమో ఇండియా ఫార్ములేషన్ ప్రైవేట్ లిమిటెడ్, భారత్ బయోటెక్, బయోలాజికల్ ఇ లిమిటెడ్ ను సందర్శించినా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు. వ్యక్తిగత ఆరోగ్యం, పర్యావరణం పై ఎటువంటి ప్రతికూల ప్రభావం చూపకుండా సురక్షితమైన ఔషధాలు తయారు చేయాలని ఫార్మ సంస్థలకు సూచించినారు. ప్రామాణిక ఆపరేటింగ్ విధానంలో ఔషధాల తయారీలో క్రమబద్ధమైన పద్ధతిలో పరిశోదనలు చేస్తూ వాటి యొక్క నాణ్యత పరమైన ప్రమాణాలను పాటిస్తూన్న తీరును పరిశీలించినారు. ప్రపంచ స్థితిగతులకు అనుగుణంగా ఔషధాలు తయారి చేయడం పై పెరుగుతున్న జనాభాకు తగ్గట్టుగా ఔషధాలను ఉత్పత్తి చేయడంపై దృష్టి సారించాలన్నారు. ప్రపంచ నిర్దిష్ట ప్రమాణాల నిబంధనల అనుగుణంగా ఔషధాలు తాయారు చేయలన్నారు. నూతన ఔషధాల ఆవిష్కరణ విధానములో చేయుచున్న పరిశోధనలను మరింతగా అభివృద్ధి చేయాలన్నారు. ఉత్పత్తియైన ఔషధాలను తరచుగా నాణ్యత పరమైన తనిఖీని (క్వాలిటీ కంట్రోల్) నిర్వహించాలన్నారు. ఔషధాల తయారీలో బాగంగా డ్రగ్స్ ను శుభ్రపరచడం, స్టెరిలైజేషన్, నాన్ స్టెరిలైజేషన్, కాలుష్య నివారణకు చర్యలు చేపట్టాలని ఈ సందర్భముగా తెల్పినారు. ఔషధాలలో ఉత్పత్తి కోసం వివరణాత్మకమైన పరిశోధన మరియు అభివృద్ధి కై చర్యలు చేపట్టాలని ఔషధాల నిల్వ రవాణా కోసం



అంతర్జాతీయ ప్రమాణాల చర్యలు తీసుకోవడంకై నైపుణ్యాలను పెంపొందించడానికి ఉద్యోగులకు తరచుగా శిక్షణ ఇవ్వాలి. ఔషధాల నిల్వల కోసం నాణ్యత పరమైన తగు భద్రతా చర్యలు, ఊహించని ప్రమాదాల సమయంలో ఉద్యోగుల పట్ల భద్రతా పరమైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఔషధాల ఉత్పత్తిని పెంచి సామాన్య ప్రజలకు వ్యయబారం కాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమములో పాల్గొన్న అధికారులు ప్రశాంత్ కుమార్, జనరల్ మేనేజర్ డిఐసి, కె. చంద్ర శేఖర్ బాబు, డిప్యూటీ డైరెక్టర్, ఎం.వి.వెంకటశేఖర్, జి. సాయి కృష్ణ, ఇండస్ట్రియల్ ప్రమోషన్ ఆఫీసర్ లు, టి ఎస్ ఐ ఐ సి అధికారులు: అనురాధ, జోనల్ మేనేజర్, డి వినయ్ కుమార్, ఐలయ్య కమిషనర్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# సీఎం మీటింగ్ కి కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలి రావాలి.. సుధాకర్ రెడ్డి

అక్షర విజేత ఎర్రుపాలెం:ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మండల అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన రుణమాఫీకి కట్టుబాటు ఉన్నందున 15వ తారీఖున పంద్రాగస్టు సీతారామ ప్రాజెక్ట్ ప్రారంభోత్సవానికి విచ్చేయుచున్న రైతు బాంధవుడు ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి సభకు మండలము నుంచి అత్యధిక భారీగా తరలిరావాలని మండల కాంగ్రెస్ ప్రజానీకానికి ఆయన పిలుపునిచ్చారు. తొలుత సీతారాం ప్రాజెక్టు ప్రారంభించిన అనంతరం వైరాలో జరిగే భారీ సభలో పాల్గొంటారని తుది విడత పూర్తి రైతు రుణమాఫీ చేస్తారని ఆయన ఆకాంక్షించారు.అనంతరం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో ఐలూరి వెంకటేశ్వర్ రెడ్డి,పిసిసి సభ్యులు ప్రతాపరెడ్డి,మండల ఉపాధ్యక్షులు బండారు నరసింహారావు,మీడియా ఇంచార్జి మల్లెల లక్ష్మణరావు, కడియం శ్రీనివాసరావు,ఎస్.కె ఇస్మాయిల్, భాష,కంచర్ల వెంకట నరసయ్య, గుడేటి బాబురావు, రాజీవ్ గాంధీ, శ్రీనివాసరావు, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు



# సెర్ప్ ఆధ్వర్యంలో పశువుల పెంపకం పై అవగాహన

అక్షర విజేత:చిగురుమామిడి:కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని రైతు వేదికలో ఇందిరా మహిళా శక్తి పాడిపశువుల వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులతో టి సెర్ప్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా పశువైద్య అధికారి రామకృష్ణ మాట్లాడుతూ పాడి పశువుల పాల దిగుబడి పెరగడానికి ఖచ్చితంగా వేరే రాష్ట్రం నుండి పశువులను కొనుగోలు చేయాలని, మంచి మేలు జాతి గల పశు వు,త్రికోణాకారంగా ఉండే పాలనాడి ఎక్కువగా ఉండే, బలిష్టంగా ఉండే పశువును ఎంపిక చేసుకోవాలన్నారు, అలాగే పశువు ఈనిన తర్వాత అర గంటలోపు దూడకి పాలు పట్టించాలని,పచ్చగడ్డి 70 శాతం ఎండుగడ్డి 30 శాతం వేయాలని, పశువుల పాక శుభ్రంగా ఉంచుకొని అధిక దిగుబడులు సాధించాలన్నారు, పరిశుభ్రమైన నీరు పశువులకు పెట్టాలని, టీకాలు వేయించాలని తెలిపారు. అలాగే ఎంపీడీవో ఖాజా మోహీనుద్దీన్ మాట్లాడుతూ పశువుల పాకలకు సన్న, చిన్న కారు రైతులకు షెడ్డు నిర్మాణానికి ఉపాధి హామీ పథకం కింద 90,000 రూపాయల వరకు ఇస్తున్నామని తెలిపారు.టి సెర్ప్ చిగురుమామిడి అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ మట్టెల సంపత్ మాట్లాడుతూ సెర్ప్ నుండి బ్యాంకు లింకేజి ద్వారా ఋణం, స్త్రీనిధి ద్వారా ప్రతి పశువుకు 93,270 రూపాయలు ఇచ్చి పశువుకు లబ్ధిదారు సభ్యురాలికి ఇన్సూరెన్స్ సౌకర్యం 48 నెలలు కల్పించడం జరుగుతుందనీ తెలిపారు.అదేవిధంగా పెరటి కోళ్ల పెంపకం లబ్ధిదారులకు 50 కోడిపిల్లలకు 12,500 రూపాయలు 100 కోళ్లకు 23000 రూపాయలు ఋణం ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం సభ్యులు, లబ్ధిదారులు పాల్గొన్నారు



# వయనాడ్ ప్రజలను ఆదుకోండి....

సిపిఎం పిలుపు...

అక్షరవిజేత కోదాడ కేరళ రాష్ట్రంలో వయనాడ్ ప్రాంతాల్లో ఇటీవల వచ్చిన వరదలకు అనేకమంది మృతి చెందటంతో పాటు అనేక కుటుంబాల ప్రజలు క్షతగాత్రులు అయినా కుటుంబాలను ఆదుకోవాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలో మంగళవారం విరాళాలు సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కేరళ రాష్ట్రంలో వయానాడ్ లో సంభవించిన వరదల కారణంగా నష్టపోయిన కుటుంబాలను ఆదుకునేందుకు సిపిఎం ఆధ్వర్యంలో విరాళాల సేకరణకు సహకరించిన ప్రజలందరికి ధన్యవాదాలు తెలిపారు .అతివృష్టి అనావృష్టి వచ్చినప్పుడు అక్కడ ప్రజలను ఆదుకునేందుకు ప్రభుత్వాలతో పాటు ప్రజల కూడా తమ వంతు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ విరాళాల సేకరణలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు ,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జుట్టుకొండ బసవయ్య, దేవర వెంకటరెడ్డి, సిపిఎం పట్టణ కార్యదర్శి ముత్యాలు, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఎస్కె సైదా , సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు దాసరి శీను, రైతు సంఘం నాయకులు ఏనుగుల వీరాంజనేయులు, సుంకు శీను ,కొండమీది ప్రసాద్, పాల్గొన్నారు.

అక్షర విజేత

# కోదాడ పట్టణంలో బిజెపి ఆధ్వర్యంలో జాతీయ జెండా ర్యాలీ.

**అక్షరవిజేత కోదాడ** ఈరోజు కోదాడ పట్టణంలో తిరంగాయాత్ర కార్యక్రమమును భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. దేశంలో వివిధ రాజకీయ పక్షాలు, ధార్మిక సంస్థలు దేశ ప్రజలను కులాల పేరుతోను ,మతాల పేరుతోనూ, వర్గాల పేరుతోనూ విభజిస్తూ దేశాన్ని బలహీన పరచుటకు ప్రయత్నిస్తున్నారు. దానిని తిప్పి కొట్టే విధంగా భారతదేశంలోని ప్రజలందరూ మతాలకు, కులాలకు వర్గాలకు అతీతంగా త్రివర్ణ పతాకం కింద ఈ దేశ సమైక్యతను సమగ్రతను కాపాడుటకు మేమందరము ఒకటిగా ఉన్నాము అని తెలియజేయడంకు గాను ఈరోజు ఈ యొక్క తిరంగా యాత్ర చేయడం జరిగింది .దీని ద్వారా దేశంలోని విచ్ఛిన్నకర శక్తులకు ,విదేశీ శక్తులకు మా యొక్క ఐక్యతను దెబ్బతీసే శక్తి ఎవరికీ లేదని చెప్పి తెలియజేస్తూ అలాంటి ప్రయత్నాలు ఎవరు చేసినా ఎప్పుడు చేసినా ఐక్యంగా ప్రతిగడిస్తామని సంకేతాన్నిస్తూ మేమంతా ఒకటే అని ఈ ప్రదర్శన ద్వారా తెలియజేసినాము. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు శ్రీమతి నూనె సులోచన, నియోజకవర్గం జాయింట్, కో కన్వీనర్ బొలిశెట్టి కృష్ణయ్య, మన్ కీ బాత్ జిల్లా కన్వీనర్ వంగవీటి శ్రీనివాసరావు,రాష్ట్రనాయకులు




ఓరుగంటి కిట్టు, జిల్లా కార్యవర్గ సభ్యుడు ఓరుగంటి పురుషోత్తం, జె ల్లా జనార్ధన్, నాగేంద్ర చారి ,వంగాల పిచ్చయ్య సాయి శర్మ, సెల్లా వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, సంపేట భాగ్యరాజు, దుగ్గి వెంకటేష్, పైడిమర్రి సతీష్, నాగేశ్వరరావు, రామారావు ఈశ్వర్ రావు వినాయకరావు, మతీన్ హుస్సేన్ యల్లేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# పంద్రాగస్టున ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలి

**బిజెపి జిల్లా అధ్యక్షుడు కె.వి.రంగా కిరణ్**

**బిజెపి ఆధ్వర్యంలో జాతీయ గీతాలాపన**

**అక్షర విజేత/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** హర్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమంలో భాగంగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు కె.వి రంగా కిరణ్ ఆధ్వర్యంలో మంగళవారం కొత్తగూడెం పట్టణంలోని మున్నేరు వాగు బ్రిడ్జి వద్ద నుండి పోస్ట్ ఆఫీస్ సెంటర్ వరకు బిజెపి నాయకులు కార్యకర్తలు విద్యార్థులు జాతీయ జెండాలు చేత బూని ప్రదర్శన నిర్వహించడం జరిగింది. అనంతరం అంబేద్కర్ సెంటర్ వద్ద సామూహిక జాతీయ గీతాలాపన ఆలపించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కేవీ రంగా కిరణ్ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు పూర్తి చేసుకుని 78వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ మదిలో మెదిలిన ఆలోచనకు అనుగుణంగా భారతీయ జనతా పార్టీ జాతీయ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు స్వాతంత్రం కోసం పోరాటం చేసి అమరులైన వారిని గుర్తు చేసుకుంటూ ఈ కార్యక్రమం నిర్వహించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరిలో జాతీయత భావం పెంపొందుతుందని ఆగస్టు 15న ప్రతి ఒక్కరు ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశంపై ప్రేమ అభిమానాన్ని చాటి చెప్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగస్వామ్యులైన వివేకవర్ధని ప్రియదర్శిని యాజమాన్యంకి విద్యార్థులకు సహకరించిన పోలీస్ సిబ్బందికి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ సభ్యులు కుంజా ధర్మ మహబూబాబాద్ పార్లమెంట్ కన్వీనర్ ముస్కు శ్రీనివాసరెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి తాటిపాముల ఐలయ్య జిల్లా కార్యదర్శి నోముల రమేష్ బైరి నిర్మల జిల్లా నాయకులు ఆవుల సుబ్బారావు కొత్తగూడెం టౌన్ అధ్యక్షులు గొడుగు శ్రీధర్ లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షులు గాంధీ పాల్వంచ టౌన్ అధ్యక్షులు రాపాక రమేష్ ఎస్టి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సాయికిరణ్ కటికల రంజిత్ గుమలాపురం సత్యనారాయణ సాంబ తదితరులు పాల్గొన్నారు.



# అక్రమంగా రవాణా చేస్తున్న ప్రభుత్వ రేషన్ బియ్యం 40 క్వింటాళ్ల పట్టుకున్న పోలీసులు

**అక్షర విజేత సిద్దిపేట** తొగుట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎల్లారెడ్డిపేట గ్రామ శివారులో ఆలపు రాజు, సోలంకి సంతోష్, కస్తూరి చింటు, గొల్లన రవి, నలుగురు కలిసి ట్రాలీ ఆటో టి ఎస్ 08యు బి-3009 వాహనంలో ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ప్రభుత్వ రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్నారని నమ్మదగిన సమాచారంపై టాస్క్ ఫోర్స్ పోలీసులు మరియు తొగుట పోలీసులు వెళ్లి కలిసి పట్టుకుని అక్రమ రవాణా చేస్తున్న రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. తొగుట పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు, మాట్లాడుతూలి పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం జిల్లాలో ఎక్కడైనా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక పిడిఎస్ రైస్ అక్రమ రవాణా చేసిన నిల్వ ఉంచిన, చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జూదం, గ్యాంబ్లింగ్ చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామాలలో,పట్టణాలలో ఇసుక అక్రమ రవాణా చేసిన, పిడిఎస్ రైస్ అక్రమంగా దాచిపెట్టిన రవాణా గ్యాంబ్లింగ్, పేకాట, గుట్కాలు కలిగి ఉన్న రవాణా చేసిన మరియు మరిఏదైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.



# మల్యాల మేజర్ గ్రామపంచాయతీలో వేలం

**అక్షర విజేత మల్యాల కొండగట్టు** మల్యాల మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయం షాపింగ్ కాంప్లెక్స్,డైలీ మార్కెట్ అండ్ వారసంత మరియు వాటర్ ప్లాంట్స్ కోసం 2024 - 25 సంవత్సరమునకు మంగళవారం మండల స్పెషల్ ఆఫీసర్ డిఏఓ బొంగరాల వాణి అధ్యక్షతన గ్రామపంచాయతీ అధికారులు నిర్వహించన వేలంలో డెలి మార్కెట్/వరసంత దొంతర వేణి శేఖర్ 2,30,500,సంత జలెందర్ రెడ్డి వాటర్ ప్లాంట్స్ 1,15,500 లకు దక్కించు కున్నారు,పలువురుషాపింగ్ కాంప్లెక్స్ దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయితీ అధికారి ప్రవీణ్,పంచాయితీ కార్యదర్శి సంగెం శ్రీకాంత్, జూనియర్ అసిస్టెంట్స్ వై.బాబు,రమేష్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నేషనల్ హైవే నుండి నేలకొండపల్లి పట్టణం కు ఎగ్జిట్ ఎంట్రీ కోసం దీక్ష.

**అక్షర విజేత నేలకొండపల్లి** నేలకొండపల్లి మండల ప్రజలు



అభివృద్ధి కోసం నేషనల్ హైవే దారి వలన అభివృద్ధి జరుగుతుంది అని, కోట్ల రూపాయల భూములు వదులుకున్న రైతుల త్యాగం ఫలితం. కానీ త్వరలో నేలకొండపల్లి లో రైల్వే నిర్మాణం కాబోతుంది పురాతన నగరం అని నేలకొండపల్లి కి రైల్వే స్టేషన్, స్టాపింగ్ ఇచ్చి సెంటర్ రైల్వే గుర్తించిన సంగతి తెలిసిందే, ఇదే తరహా లో నేషనల్ హైవే దారి నుండీ ఎగ్జిట్ మరియు ఎంట్రీ ఇవ్వాలి అని డిమాండ్ చేస్తున్నాము. త్వరలో నేలకొండపల్లి మున్సిపాలిటీ గా మారె అవకాశం ఉంది, నియోజకవర్గం లో పెంచితే నేలకొండపల్లి నియోజకవర్గం ఏర్పడే అవకాశం కూడా ఉంది, అతి పురాతన స్థలాలు దక్షిణ ఆసియా లో అతి పెద్ద బౌద్ధ స్థూపం,దేవాలయాలు, భక్త రామదాసు గారి జన్మ స్థలము ప్రపంచ ప్రసిద్ధ గ్రానైట్ నిక్షేపాలు ఇంత పేరు ప్రాఖ్యత నేలకొండపల్లి నుండీ వెళు _న్న హైవే దారి నుండీ ఎగ్జిట్ %డ%ఎంట్రీ ఇవ్వాలి ప్రజల డిమోండ్, ఎగ్జిట్ %డ%ఎంట్రీ కోసం ఒక రోజు దీక్ష ను విజయవంతం చేయాలి అని మేధావులు, సామాజిక కార్యకర్తలు, ప్రజాసంఘాలు, అన్నీ పార్టీ నాయకులు రేపు ఆగస్టు 14 న తలపెట్టిన దీక్ష ను సంగీభవం తెలిపి విజవంతం చేయగలరు అని విన్నపం పసుమర్తి శ్రీనివాస్.

# హర్ ఘర్ తిరంగా ర్యాలీ గోలేటిలో

**ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలి**

**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కేసరి ఆంజనేయులు గౌడ్**



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కొమరం భీమ్ జిల్లా. రెబ్బెన మండలం. గోలేటిలో భారత ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పంద్రాగస్టున త్రివర్ణ పతాకాన్ని ప్రతి ఇంటి పై జాతీయ జెండా ఎగర వెయ్యాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కేసరి ఆంజనేయులు గౌడ్ కోరుతూ గోలేటి నగర వీధుల్లో 150 అడుగుల జాతీయ జెండా తో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ర్యాలీ కొనసాగించి జాతీయ గీతాన్ని ఆలపించారు.దేశ స్వాతంత్ర్య పోరాటంలో అమరుల్కెన నాయకులను వీరులని స్మరించుకొని దేశ ఐక్యత కోసం ప్రతీ ఇంటిప్కెన జెండా ఎగరవేయాలని అన్నారు ఈ ర్యాలీ లో సింగరేణి హ్కైస్కూల్ సెయింట్ ఆగ్నిస్ విద్యార్థులు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వై కృష్ణకుమారి. జిల్లా ఉపాధ్యక్షులు గుల్బం చక్రపాణి. అసెంబ్లీ కన్వీనర్ సొల్లు లక్ష్మి. హెచ్ ఎం లు సంతోష్ మాసాడి రవితేజ పిఈటి భాస్కర్ ఉపాధ్యాయులు బాబు నాయక్ వేణు. మనోహర్ కవిత. పద్మావతి స్నేహలత సుమ కుందారపు నరేష్ తదితరులు పాల్గొన్నారు



## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే సత్యం



అక్షర విజేత మల్యాల కొండగట్టుమల్యాల మండల కేంద్రంలోని బ్లాక్ ఆఫీస్ వద్ద గల రైతు వేదిక నందు స్థానిక చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మంగళవారం కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులు 13 మంది లబ్ధిదారులకు 13,01,508 రూ నగదు చెక్కులను పంపిణీ చేశారు.

మొక్కలు నాటిన ఎమ్మెల్యే

కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ అనంతరం మండల ప్రజా పరిషత్ మల్యాల కార్యాలయ ఆవరణలో వన మహోత్సవం లో భాగంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మొక్కలు నాటారు. కార్యక్రమంల ఎమ్మార్వో మునీందర్,ఎంపీడీవో స్వాతి ఎంపీఓ ప్రవీణ్ అధికారులు,మండల కాంగ్రెస్ నాయకులు దొంగ ఆనందరెడ్డి ,దారం ఆదిరెడ్డి,శ్రీనివాస్ గౌడ్,లక్మారెడ్డి,నర్సింహా ఒడ్డి,సతీష్ రెడ్డి,తిరుపతి, రామాంజనేయులు,అనిల్,రవి.వంశీ,ఇమామ్, హరినాథ్,ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మల్యాల మండలంలో స్వచ్ఛందగా బంద్



అక్షర విజేత మల్యాల కొండగట్టుబంగ్లాదేశ్ లో హిందువులపై,హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ దాడులలో మృతి చెందిన వారికి మద్దతుగా హిందూ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో మల్యాల మండలంలో హొటల్లు వ్యాపార సంస్థలు మూసివేశారు.ప్రైవేటు విద్యా సంస్థలు,షాపింగ్ సెంటర్లు, వర్తక వాణిజ్య వ్యాపార సంస్థలు అందరూ స్వచ్ఛందంగా బందులో పాల్గొన్నారు.హిందూ సంఘాలు కలియ తిరుగుతూ బందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు ప్రముఖ కూడళ్లలో బందోబస్తు నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో హిందూ ఐక్య వేదిక నాయకులుమరియు బజరంగ్ దళ్ కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## మల్యాల మేజర్ గ్రామపంచాయతీలో వేలం

అక్షర విజేత మల్యాల కొండగట్టుమల్యాల మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయం షాపింగ్ కాంప్లెక్స్,డైలీ



మార్కెట్ అండ్ వారసంత మరియు వాటర్ ప్లాంట్స్ కోసం 2024 - 25 సంవత్సరమునకు మంగళవారం మండల స్పెషల్ ఆఫీసర్ డిఏఓ బొంగరాల వాణి అధ్యక్షతన గ్రామపంచాయతీ అధికారులు నిర్వహించన వేలంలో డెలి మార్కెట్/వరసంత దొంతర వేణి శేఖర్ 2,30,500,సంత జలెందర్ రెడ్డి వాటర్ ప్లాంట్స్ 1,15,500 లకు దక్కించు కున్నారు,పలువురుషాపింగ్ కాంప్లెక్స్ దక్కించుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల పంచాయితీ అధికారి ప్రవీణ్,పంచాయితీ కార్యదర్శి సంగెం శ్రీకాంత్, జూనియర్ అసిస్టెంట్స్ వై.బాబు,రమేష్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గతంలో రుణ అర్హులైన రైతులు
# ఇప్పుడు ఎందుకు అర్హులు కారు

సమాచార హక్కు చట్టం జిల్లా అధ్యక్షులు కాట కుమారస్వామి

అక్షర విజేత నర్సంపేట కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట తప్పకుండా రైతుల పక్షాన నిలబడి రుణమాఫీ చేయడం రైతులు చాలా సంతోషంగా ఉన్నారు ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ప్రత్యేక అభినందనలు తెలుపుతూ రైతులు గత వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేసిన రుణమాఫీని గుర్తు చేసుకుని సంతోషిస్తున్నారు వరంగల్లోని కొన్ని సహకార సంఘాల తీరు మాత్రం రైతులను ఇబ్బందులకు గురి చేసే విధంగా వారి సొంతంగా వ్యవహరిస్తున్నారు ఒకే మాటపై రుణమాఫీ చేసినప్పుడు వారు ఆ రుణమాఫీ ఆ రైతులు అర్హులు అయినప్పుడు మరి వారిని తీసి సర్టిఫికెట్లు గత సంవత్సరం లోపు లోన్లు కేటాయించి ముందు ఇసి సర్టిఫికెట్లు మీకు కనబడలేదా గత సంవత్సరం రుణాలకు అర్హులు అయినప్పుడు రుణమాఫీ చెందిన తర్వాత ఎందుకు హారువులు కావడం లేదు తేమని బాధించడం రైతులు ఇబ్బందులకు గురి చేయడం సహకార సంఘాలలో కొన్ని సంవత్సరాల నుంచి వెళ్లి వాడదనం ఇన్సూరెన్స్ చెల్లించినప్పటికీ మరి వారు రుణమాఫీ అరుగులైన తర్వాత ఈ విధంగా చేయడం ప్రభుత్వానికి చెడ్డపేరు తేవడం వంటి చర్యలు చేస్తున్నారు సన్న కారు చిన్న రైతులకు నష్టం జరుగుతుంది ఒకవైపు ప్రభుత్వాన్ని రైతుల కోసం కిందిస్థాయి నుంచి పర్యవేక్షించి సహకారం అందించగలరు ఎగరానికి 60000 రూపాయలు కానీతక్కువ రుణాలు ఇస్తూ వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారు ప్రత్యేకంగా వరంగల్ లోని మండలాల సహకార సంఘాలు అదే తీరు వివరిస్తున్నారు సమస్యపై అధికారులపై ప్రభుత్వం వెంటనే స్పందించి పూర్తిస్థాయిలో రైతులకు సహాయం అందేలా చూస్తూ ప్రభుత్వ పథకాలు అభాసుపాలు కాకుండా చూడడం ప్రతి పౌరుని ప్రథమ హక్కు పని వరంగల్ పరిరక్షణ కమిటీ అధ్యక్షులు కాట కుమారస్వామి ప్రభుత్వానికి విన్నపం చేశారు,

## డిస్ట్రిక్ట్ లెవెల్ మానిటరింగ్ కమిటీ కార్యక్రమం

అక్షర విజేత సిద్దిపేటకేంద్ర ప్రభుత్వ సెంట్రల్ సెక్టార్ స్కీం ఫర్ ఫార్మేషన్ అండ్ ప్రమోషన్ ఆఫ్ 10,000 ఎఫ్ పిఓ లలో భాగంగా డిస్ట్రిక్ట్ లెవెల్ మానిటరింగ్ కమిటీ మీటింగ్ మంగళవారం రోజు అదనపు కలెక్టర్ ఆధ్వర్యం జిల్లా కార్యాయాల లో జరపడం జరిగింది . సిద్ధిపేట జిల్లాలో ఈ సీఎస్ఎస్ స్కీం వల్ల 11 మండల క్లస్టర్లలో ఏర్పడిన 11 ఎఫ్ పి ఓ లను రివ్యూ చెయ్యటం జరిగింది . అందులో భాగంగ రివ్యూ నిమిత్తమై అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ అధ్యక్షతన మంగళవారం డిస్ట్రిక్ట్ లెవెల్ మానిటరింగ్ కమిటీ మీటింగ్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సమావేశం జరిగింది.జిల్లాలోని ఫీపీసీఎల్ ల పనితీరును మెంబర్షిప్ ఆక్టివిటీ టర్నోవర్ అండ్ నెట్ ప్రాఫిట్ యొక్క వివరాలు రివ్యూ చేయడం జరిగింది.ఫీపీసీఎల్ ఏ విధంగా ముందుకు వెళ్లాలనుకుంటున్నారో అడిగి తెలుసుకోడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ

జిల్లాలో ని ఎఫ్ పిఓ సెంటర్లలో రైతుల సభ్యత్వాల సంఖ్య పెంచాలని సిఈఓ, డైరెక్టర్లకి తెలిపారు.ఈ ఎఫ్ పిఓ సెంటర్ ముఖ్య ఉద్దేశం జిల్లాలో గల రైతులు కేంద్ర స్థాయి పథకాలను ఉపయోగించుకుంటూ వ్యవసాయ మరియు అనుబంధ రంగంలో అభివృద్ధి చెందడం. పీఎం ఎఫ్ఎంఈ, ఉపాధి హామీ పథకాలలో




పండ్ల తోటలకు సంబంధించి మరియు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఎంపిక చేసుకుని రైతులు ఉపాధి పొందాలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉద్యాన వన శాఖలో కూరగాయల పెంపకం, డ్రిప్ ఇరిగేషన్ మరియు ఆయిల్ పంప్ ప్లాంటేషన్ కు సంబంధించి రైతులను మేలు చేసే యునిట్లను చెప్పి ప్రోత్సహించాలి. ఈ పథకాలను అభివృద్ధి చెందడానికి మీకు ఇలాంటి సమస్యలేనా ఏ విధమైన తోడ్పాటు అందించడానికి జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ సమావేశంలో నాబార్డు డిడిఎం నిఖిల్, డిఆర్డిఏ పిడి జయదేవ్ ఆర్య, ఎల్డిఎం హరిబాబు, డిఏఓ మహేష్, డిహెచ్ఎస్ఓ సువర్ణ పాల్గొన్నారు

## వికారాబాద్ జిల్లా సేవాలాల్ సేన కార్యవర్గ సమావేశం

అక్షరవిజేత,పరిగి :ఈరోజు వికారాబాద్ జిల్లాలో సేవాలాల్ సేన కార్యవర్గ సమావేశం జిల్లా సేవాలాల్ సేన కన్వీనర్ జాటోవత్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా సేవాలాల్ సేన రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాకు నూతన జిల్లా అధ్యక్షుడిగా మరియు తాలూకా మరియు మండల అధ్యక్షులు ఏర్పాటు చేయడానికి ఈ సమావేశం ముఖ్య ఉద్దేశ్యం అని తెలియజేశారు.గతంలో వికారాబాద్ జిల్లాలో సేవాలాల్ సేన కార్యక్రమాలు ఎన్నో ఏర్పాటు చేయడం జరిగింది తాండాలలో త్రాగునీటి సమస్యను పరిష్కారం చేయడం జరిగింది నూతన గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేయడానికి కృషి చేయడం జరిగింది ఇట్లా పలు సమస్యలకు పరిష్కారం కావడం జరిగింది ముందు జిల్లా సేవాలాల్ సేన కార్యవర్గం జిల్లా అధ్యక్షులను స్ఫూర్తిగా తీసుకొని రాబోయే అధ్యక్షుడు అదేవిధంగా పనిచేసి గ్రామస్తులకు సమస్యలు ఉన్న దగ్గర ముందుండి పరిష్కారం చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు రాబోయే రోజుల్లో రాజ్యాధికారం సాధించడం మన లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరుతూ నూతన కార్యవర్గం ఏర్పాటు కోసం ఈ నెల 18 తారీఖు ఆదివారం నాడు పరిగి పట్టణంలో ఏర్పాటు చేయడం జరుగుతుంది కాబట్టి అధిక సంఖ్యలో సేవాలాల్ సేన సభ్యులు తెలిపారు .ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన ఉద్యోగ సంఘాల రాష్ట్ర నాయకులు హరినాథ్ నాయక్, రాజు నాయక్,మాజీ రాష్ట్ర అధికార ప్రతినిధి రవి నాయక్, వైస్ ఎంపీపీ మాజీ మాజీ సర్పంచులు రవి నాయక్, ఎంపీటీసీలు,వికారాబాద్ జిల్లా మాజీ కార్యవర్గ సభ్యులు రాజు నాయక్ గోపాల్ నాయక్, చందర్ నాయక్,గోపాల్ నాయక్,సురేష్ నాయక్, కొడంగల్ నెహ్రూ నాయక్ వివిధ మండలాల సేవాలాల్ సేన కుటుంబ సభ్యులు,ఉద్యోగ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## 10వ వార్డులో దోమల మందు పాగింగ్

అక్షర విజేత/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని మంగళవారం రామవరం పదో వార్డులో విష జ్వరాల బారిన ప్రజలు పడకుండా ముందస్తు చర్యలో భాగంగా దోమల మందు పాగింగ్ (పొగ )కొట్టించటం జరిగిందని పదో వార్డ్ కౌన్సిలర్ మునిగడప పద్మ తెలిపారు. వర్షాకాలం సీజన్ వ్యాధులను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు విష జ్వరాల ప్రబలుతున్నాయని ఎమ్మెల్యే కూనంనేని ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్ శేషాంజనం స్వామి యంత్రాన్ని పంపించడం జరిగిందని ప్రజలు పరిసర ప్రాంతాన్ని శుభ్రంగా ఉంచుకొని విష జ్వరాల బారిన పడకుండా ఉండేందుకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ సిబ్బంది తాళ్ల రాజేషు ఓర్సు సందీపు బాబా కుమార్ అల్లకొండ గోపి తదితరులు పాల్గొన్నారు.



అక్షర విజేత
తెలుగు జాతీయ దినపత్రిక
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# విజయ దండోరా మహార్యాలీ సభసమావేశానికి తరలిన ఎమ్మార్పీఎస్ శ్రేణులు

**అక్షర విజేత మల్యాల కొండగట్టు**మల్యాల మండలం లోని వివిధ గ్రామాల నుండి ఎమ్మార్పీఎస్ శ్రేణులు మంగళవారం హైదరాబాద్ కు మంద కృష్ణ మాదిగ విచ్చేస్తూన్న సందర్బంగా "విజయ దండోరా "మహార్యాలీ సభసమావేశానికి తరలి వెళ్లారు.ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జి ముప్పారపు రవిందర్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు మ్యాక లక్ష్మణ్ గారి స్వహస్తాలతో మహనీయులకు (అంబెద్కర్,బాబు జాగ్జీవన్ రామ్ ) పూలమాలలు వేసినారు.సమావేశనికి ముఖ్య నాయకులు నాలువల సంజీవ్, మారంపెల్లి గంగాధర్,మునుగురి అజయ్ కో కన్వీనర్, పూడూరి గంగస్వామి,సిద్దెంకి శాంతికుమార్,రాజు, మరుపాక విషు,మహేష్,నచ్చయ్య,తిరుపతి,రాజన్న దొనకొండ వినోద్ సైదల అంజయ్య ఈత చెట్టు, తడగొండ శ్రీనివాస్,విజయెందర్,నవీన్,దొనకొండ పోచయ్య,అనిల్,లక్ష్మీరాజయ్య,కట్కూరి రాజయ్య, బెజ్జంకి గంగయ్య,పర్లపెల్లి గణేష్,గజ్జెల అనిల్, బోనగిరి గంగాధర్,నవీన్,వినోద్,ఏనుగంటి లింగయ్య, బోనగిరి శేఖర్ తదితరులు తరలి వెళ్లారు.



# పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుంది-మాజీ ఎమ్మెల్యే.

**అక్షర విజేత / బుట్టాయిగూడెం.** బుట్టాయిగూడెం మండలం దుద్దుకూరు గ్రామంలో తన నివాసం వద్ద మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు చెక్కును మల్లెల చంటి నాయుడు కి అందించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందని ఎక్కడ చూసినా తమ పార్టీ కార్యకర్తలపై దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తమ పార్టీ నాయకులపై అక్రమ కేసులు నమోదు చేసి ఇబ్బంది పెడుతున్నారని తెలియజేశారు. గత నెల 27 వ తారీఖున కూటమి నేతల దాడిలో గాయపడిన పోలవరం నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ మల్లెల చంటి నాయుడు కి చెక్కును అందిస్తూ, పార్టీ అన్ని విధాలుగా చంటి నాయుడికి అండగా ఉంటుందని, అధైర్య పడవద్దు అని, మళ్లీ అధికారం లోకి వచ్చిన వెంటనే పార్టీ వెన్నుదన్ను గా ఉంటుందని , పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని భరోసా ఇచ్చారు. పదవులు ఎవ్వరికి శాశ్వతం కాదని, ఇటువంటి ధోరణి మంచిది కాదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో జగన్మోహన్ రెడ్డి చేపట్టబోయే ఓదార్పు యాత్రలో భాగంగా చంటి నాయుడుని కలసి అతని కుటుంబ సభ్యులను ఓదారుస్తారని ఆయన తెలియజేశారు.



## పంద్రాగస్టున సింగరేణి

# ఉత్తమ ఉద్యోగులకు సన్మానం



సింగరేణి జిఎం పర్సనల్ సామ్యూల్ సుధాకర్

అక్షర విజేత/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని సింగరేణిలోని 11 ఏరియాల నుండి 12 మంది ఉద్యోగులను ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక చేయడం జరిగింది. క్రమము తప్పకుండా విధులకు హాజరవుతూ భాధ్యతయుతముగా నడుచుకుంటూ ఎటువంటి ప్రమాధాలకు గురి కాకుండా రక్షణ రక్షణ చర్యలు పాటిస్తూ అత్యధిక ఉత్పత్తి సాధించుటకు కృషి చేసినందుకు గాను ఈ 12 మందిని ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక చేయడం జరిగిందని జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్సి పి.సామ్యూల్ సుధాకర్ మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.

ఉత్తమ ఉద్యోగులు వీరే....

బొబ్బాల మల్లారెడ్డి ఈపి ఆపరేటర్ కేటికేఓసి-2 భూపాలపల్లి ఏరియా, అబ్దుల్ రజాక్ ఈపి ఆపరేటర్ ఓసిపి-1 ఆర్జి3 ఏరియా, బానొత్ కార్తీక్ ఫోర్మెన్(ఆటో మెకానిక్) అడ్రియాల ప్రాజెక్ట్, సల్లా భిక్షపతి ఈపి ఆపరేటర్ జిడికె ఓసిపి-3 ఆర్జి 2 ఏరియా, ఉడుతా బుచ్చయ్య రాంకర్ షటిల్ కార్ ఆపరేటర్ జిడికె -11 ఇంక్లయిన్ ఆర్జి-1 ఏరియా, ఎంజారపు విజయ్ కుమార్ ఈపి ఫిట్టర్ ఖైరగుడ ఓసిపి బెల్లంపల్లి ఏరియా, పోట్టా రాజ లింగయ్య హెడ్ ఓవర్ మ్యాన్ శాంతి ఖని మందమర్రి ఏరియా, కర్రే భీరయ్య ఎస్డిఎల్ ఆపరేటర్ ఆర్కే-6 ఇంక్లయిన్ శ్రీరాంపుర్ ఏరియా, షేక్ మైబాషా ఎలెక్ట్రిషియన్ ఏరియా వర్క్ షాప్ మణుగూరు ఏరియా, కొంగర వెంకటేశ్వర్లు ఫిట్టర్ కేఓసి ఇల్లందు ఏరియా, ఐనవెల్లి శ్రీనివాసరావు ఫిట్టర్ కిస్టారమ్ ఓసి కొత్తగూడెం ఏరియా, మహమ్మద్ నిసారుద్దీన్ సీనియర్ అసిస్టంట్ ఎస్టిపిసి 12 మంది ఉద్యోగులకు కొత్తగూడెం ప్రకాశం స్టేడియం నందు జరుగు 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ముఖ్య అతిథి చేతుల మీదుగా సన్మానంతో పాటు బహుమతి ప్రధానోత్సవం జరుగుతుందని జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్సి పి.సామ్యూల్ సుధాకర్ తెలిపారు.

# దేవరకొండ మహిళ ఇంట్లో షాపింగ్కి వెళ్లి వచ్చేసరికి దొంగతనం...

**అక్షరవిజేత, దేవరకొండ టౌన్**దేవరకొండ పట్టణం గాంధీ నగర్కి చెందిన %=ుజ% ఉద్యోగి నేనావత్ చందు సువర్ణ ఇంట్లో దొంగతనం జరిగింది. మూడు గంటల సమయంలో తాను షాపింగ్కి వెళ్లగా ఇంటి తాళం పగలగొట్టి బీరువాలో ఉన్న 6 తులాల బంగారు గొలుసు, 60 తులాల వెండి, 19 వేల నగదు అపహరించారని సువర్ణ పోలీసులకి ఫిర్యాదు చేశారు. గంటన్నరలోనే చోరీ చేశారని ఆమె విలపించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని %వా×% తెలిపారు...



# నేలకొండపల్లి మండలం చెరువు మాదారం లిఫ్ట్ ఇరిగేషన్ చైర్మన్ గా యాలగాల భూషయ్య

**అక్షర విజేత నేలకొండపల్లి** నేలకొండపల్లి మండలం చెరువు



మాదారం పరిధిలోని లిఫ్ట్ ఇరిగేషన్ చైర్మన్ ఎన్నుకోవడం కోసం అప్పల నరసింహాపురం రాయి గూడెం కట్టు కాసారం గ్రామాల రైతులు లిఫ్ట్ చైర్మన్ నా అప్పల నరసింహాపురం గ్రామం గ్రామ మాజీ సర్పంచ్ యలగాల భూషయ్య ను ఎన్నుకోవడం జరిగినది ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతు నాయకులు జానకి రామయ్య %వఇ% నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అప్పల నరసింహాపురం మాజీ సర్పంచ్ మన్నెం నగేష్ అయినాల భాస్కర్ రాయి గూడెం బోయిన వేణు తీగ రమణయ్య కొర్లకుంట నాగేశ్వరావు తీగ వెంకటేశ్వర్లు %వఇ ఎజూజూ% నేలకొండపల్లి తీగ కొండలు తీగ రాములు దేగల రోశయ్య %జూఎఎ% సోషల్ మీడియా కో కన్వీనర్ నరసింహ యాదవ్

# పత్రి భానుప్రసాద్ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

**అక్షర విజేత వర్ధన్నపేట**రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎన్నికలలో భాగంగా ఈరోజు వర్ధన్నపేట మున్సిపల్ పట్టణకేంద్రంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ లో వర్ధన్నపేట పట్టణ



కాంగ్రెస్ అధ్యక్షులు మైస సురేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయనైనది.ఈ సందర్బంగా మైస సురేష్ కుమార్ మాట్లాడుతూ..వర్ధన్నపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా పోటీ చేస్తున్న పత్రి భాను ప్రసాద్ పరిచయ కార్యక్రమం మరియు రాబోయే యూత్ ఎన్నికలకు కొత్త ఓటర్లను అధిక సంఖ్యలో నమోదు చేయించుకొని శాసనసభ్యులు కెఆర్ నాగరాజు ఆధ్వర్యంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా కెఆర్ దిలీప్ కుమార్ వర్ధన్నపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా పత్రి భాను ప్రసాద్ అధిక మెజారిటీతో గెలిపించు కుందాం అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యండి.ఆఫ్సర్.కౌన్సిలర్స్ సమ్మెట సుదీర్, తుమ్మల రవీందర్, నాయకులు సిలివేరు శ్రీధర్ యాదవ్, యండి అన్వర్, చీటూరి రాజ్ కుమార్, సమ్మెట రాంబాబు,దుబ్బాక శివ,కొండేటి సుధాకర్,విలాసారపు వెంకన్న,గోధుమల విక్కీ,నుంజ కృష్ణ, పాక సుజాత, రాజేందర్,బానోత్ రమేష్, బానోత్ బిక్షపతి,భూక్యా శ్రీలత రాము, చింటు, లక్షణ్ తదితరులు

# మల్యాల మేజర్ గ్రామపంచాయతీలో వేలం

**అక్షర విజేత మల్యాల కొండగట్టు**మల్యాల మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయం షాపింగ్ కాంప్లెక్స్,డైలీ మార్కెట్ అండ్ వారసంత మరియు వాటర్ ప్లాంట్స్ కోసం 2024 - 25 సంవత్సరమునకు మంగళవారం మండల స్పెషల్ ఆఫీసర్ డిఏఓ బొంగరాల వాణి అధ్యక్షతన గ్రామపంచాయతీ అధికారులు నిర్వహించన వేలంలో డెలి మార్కెట్/వరసంత దొంతర వేణి శేఖర్ 2,30,500,సంత జలెందర్ రెడ్డి వాటర్ ప్లాంట్స్ 1,15,500 లకు దక్కించు కున్నారు,పలువురుషాపింగ్ కాంప్లెక్స్ దక్కించుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల పంచాయితీ అధికారి ప్రవీణ్,పంచాయితీ కార్యదర్శి సంగెం శ్రీకాంత్, జూనియర్ అసిస్టెంట్స్ వై.బాబు,రమేష్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అక్షర విజేత

## పెద్ద కొడబ్గల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ సస్పెన్షన్

జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ.



అక్షర విజేత నిజాంసాగర్కామారెడ్డి జిల్లా పెద్దకోడగల్ మండలఓ లోన్ రైతు వద్ద 20 వేల రూపాయల లంచం తీసుకొని ఆ రైతుకు పట్టా ఇవ్వడానికి ఇబ్బందులకు గురిచేయడంతో ప్రజావాణి కార్యక్రమం ఫిర్యాదు ఇవ్వగా రైతు పట్టాదారు పాస్ పుస్తకం ఇవ్వడానికి రోజులు తిప్పుతున్న రెవెన్యూ ఇన్స్పెక్టర్ తీరును నిరసిస్తూ ఆత్మహత్యయత్నమునకు పాల్పడ్డ ఘటన కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గ పెద్ద కోడాప్గల్ చోటుచేసుకుంది . ఈ విషయంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ పండరిని సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆదేశాలు జారీ చశారు. వడ్ల గ్రామం చెందిన అంజయ్య తన పొలం పట్టాదార్ పాస్ పుస్తకం కోసం ఆర్ఐ పండరి కి 20 వేల రూపాయల లంచం తీసుకుని రోజుల తరబడి ఆఫీసుల చుట్టూ తిప్పుకోవడంతో, ఆయన పనితీరును నిరసిస్తూ అంజయ్య పురుగుల మందు తాగి రెవెన్యూ కార్యాలయం ముందు ఆత్మహత్యయత్నమునకు పాల్పడ్డారు సోమవారం రోజున. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ సీరియస్ గా తీసుకొని తక్షణం దీనిపై విచారణ జరిపి రైతుకు న్యాయం చేయాలని తాసిల్దార్ కు ఆదేశాలు జారీ చేశారు. లంచం తీసుకుని అన్నదాత అంజయ్యకు ఇబ్బందులకు గురి చేసిన రెవిన్ ఇన్స్పెక్టర్ పండరిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు మంగళవారం సాయంత్రం జారీ అయ్యాయి. ఇప్పటికైనా అవినీతి అధికారులు తమ పద్ధతి మార్చుకోవాలని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

## వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



అక్షర విజేత : వరంగల్ బ్యూరోహనుమకొండ సుబేదారి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ పరిధిలో ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎంఆర్ఎఫ్) 9 మంది లబ్ధిదారులకు సుమారు 4 లక్షల రూపాయల విలువ గల చెక్కులను పంపిణీ చేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తోందని అన్నారు. ఆరోగ్య శ్రీ లో వర్తించని వ్యాధులకు, ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు వైద్యానికి అయ్యే ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వైద్య చికిత్సకు తగిన ఆర్థిక సాయం బాధితులకు అందిస్తోందని అన్నారు. ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ తూర్పాటి సులోచన,సారయ్య డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్, సీనియర్ నాయకులు సౌరం అభిలాష్ , చిన్ని, పస్తం శంకర్, పత్రి రాజేష్, యూత్ నాయకులు సౌరం టోని, గంధం సారంగపాణి మరియు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీసు కార్యాలయాన్ని సందర్శించిన తెలంగాణ రాష్ట్ర పోలీస్ ఉన్నతాధికారి డా. జితేందర్

సంగారెడ్డి జిల్లా పోలీసుల పని తీరు

బాగుందన్న తెలంగాణ రాష్ట్ర డిజిపి

శాంతి భద్రతల పరిరక్షణ మా భాధ్యత,

రోడ్డు ప్రమాదాలపై ప్రత్యేక చొరవ చూపాలి

గంజాయి సాగు, అక్రమ రవాణా, మాదకద్రవ్యాల దుర్వినియోగంపై ఉక్కు పాదం మోపాలి

మట్కా, పేకాట ఆనవాళ్ళు జిల్లాలో ఉండటానికి వీలులేదు

అలవాటు పడిన నేరస్తులపై ప్రత్యేక నిఘా ఉంచాలి

డైల్-100 కాల్స్ కు త్వరితగతిన స్పందించాలి:

డిజిపి డా. జితేందర్



అక్షరవిజేత,సంగారెడ్డి ప్రతినిధి:తెలంగాణ రాష్ట్ర పోలీస్ ఉన్నతాధికారి డా. జితేందర్ ఐ.పి.యస్. సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయాన్ని సందర్శించి, గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం కార్యాలయ ఆవరణలో మల్టీ జోన్-2 ఐ.జి వి.సత్యనారాయణ ఐ.పి.యస్ తో కలిసి మొక్కలు నాటారు.జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఐ.పి.యస్. జిల్లా పోలీసు కార్యాలయంలోని వివిధ సెక్షన్ లను, నూతనంగా ప్రారంభించిన సైబర్ ల్యాబ్, కాన్ఫరెన్స్ హాల్ లను చూపించడం జరిగింది. అనంతరం జిల్లా పోలీసు అధికారులతో ఏర్పాటు చేసిన క్రైమ్ రివ్యూ సమావేశంలో ఎస్పీ రూపేష్ మాట్లాడుతూ డిపిఒ కార్యాలయాన్ని ఆధునీకరించిన తీరును పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చూపుతూ జిల్లాలో జరుగుతున్న వివిధ రకాల నేరాలు, రోడ్డు ప్రమాదాలు, వాటి నివారణకు తీసుకున్న చర్యలు మరియు జిల్లాలో మాదక ద్రవ్యాల నిర్మూలనకు ఏర్పాటు చేసిన %ూ-చీఎ% గురించి డిజిపికి వివరించడం జరిగిందనీ, అనంతరం డిజిపి పోలీసు అధికారులు ఒక్కొక్కరితో మాట్లాడుతూ ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో జరుగుతున్న నేరాలు, హిస్టరీ షీటర్స్, శాంతి భద్రతల గురించి అడిగి తెలుసుకున్నారు. ఇతర రాష్ట్రాలతో సరిహద్దులు కలిగి ఉండటం వలన పొరుగు రాష్ట్రాల నుండి ఎక్కువ అక్రమ రవాణా జరగటానికి అవకాశం ఉన్నందున వాహనాల తనిఖీ పకడ్బందీగా నిర్వహించాలని, జిల్లా ద్వారా ఎలాంటి అక్రమ రవాణా జరగకుండా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు. వాహనాల తనిఖీలలో భాగంగా ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు.జిల్లాలో మట్కా, పేకాట వంటి నిషేధిత ఆటలు ఆడడానికి వీలులేదని, ఎవరైనా మట్కా నిర్వహిస్తున్నట్లు గాని, గంజాయి సాగు, అక్రమ రవాణా చేస్తున్నట్లుగాని, మట్కా, పేకాట ఆడుతున్నట్లుగాని గుర్తించినట్లయితే అట్టి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని యస్.హెచ్.ఒ లకు సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణకు పత్యేక చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట ప్రధాన కూడళ్లలో సిసి కెమెరాలు ఏర్పాటు , బ్లింకింగ్ లైట్స్, బోలార్డ్స్ ఏర్పాటు చేసే విధంగా చూడాలన్నారు. అనుక్షణం పెట్రోలింగ్ నిర్వహిస్తూ ఎలాంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ముఖ్యంగా డయల్-100 కాల్స్ విషయంలో బ్లూకోర్ట్ సిబ్బంది త్వరితగతిన స్పందించాలని, అతి తక్కువ కాల వ్యవధిలో నేర స్థలాన్ని చేరుకున్నట్లైతే నేరం యొక్క గ్రావిటీని తగ్గించవచ్చు అని, నేరం జరగకుండ ఆపవచ్చు అన్నారు. అధికారులు సిబ్బంది పోలీసు స్టేషన్ కు వచ్చిన వారితో మర్యాదగా మాట్లాడాలని, సత్: ప్రవర్తనతో ఉండాలని సూచించారు. ఫిర్యాది సమస్యను ఓపికగా విని, వారి సమస్య పరిష్కారం దిశగా సూచనలు చేయాలన్నారు.అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిజిపి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకున్న చర్యల గురించి జిల్లా పోలీసు యంత్రాంగాన్ని అభినందించారు. గంజాయి, మాదక ద్రవ్యాల నిర్మూలకు ఏర్పాటు చేసిన %ూ-చీఎ% అభినందనీయమని, దీని ద్వారా మంచి ఫలితాలు రాబట్టడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో మహిళల రక్షణ కొరకు చేపట్టిన మై ఆటో సేఫ్ కార్యక్రమం మంచి కార్యక్రమం అని, పరిశ్రమల రక్షణ, ఉద్యోగుల రక్షనార్ధమై %ూూజ% (సొసైటీ ఫర్ సంగారెడ్డి సెక్యూరిటీ కౌన్సిల్) ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లా ఎస్పీ చేస్తున్న కృషి, సంగారెడ్డి జిల్లా పోలీసు యంత్రాంగం పనితీరును డిజిపి అభినందించారు. అనంతరం ఉత్తమ పనితీరును కనబరిచిన రామ్ మోహన్ డియస్పి, ఇన్స్పెక్టర్ శివలింగం, ఇన్స్పెక్టర్ మల్లేశం, ఇన్స్పెక్టర్ రమేష్, ఇన్స్పెక్టర్ విజయకృష్ణ, శ్రీకాంత్ ఎస్.ఐ, ఆసిఫ్ ఎస్.ఐ, హెడ్ కానిస్టేబుల్, ప్రభాకర్ జానకిరామ్, ఆర్.ఐ. హన్మిరెడ్డి ఆర్.ఐ. రాజశేఖర్ రెడ్డి ఎ.ఒ. కళ్యాణి సూపర్డెంట్ వెంకటేశం, విజయ్ పవార్ సిసి లకు డిజిపి రివార్డులు అందించారు.ఈ కార్యక్రమంలో మల్టీ జోన్-2 ఐ.జి వి.సత్యనారాయణ ఐ.పి.యస్, అదనపు ఎస్పీ ఎ. సంజీవ రావ్, సంగారెడ్డి డియస్పి సత్యయ్య గౌడ్, పటాన్ చెర్వు డియస్పి రవీందర్ రెడ్డి, జహీరాబాద్ డియస్పి రామ్ మోహన్ రెడ్డి, నారాయణఖేడ్ డియస్పి వెంకట్ రెడ్డి మరియు జిల్లా ఇన్స్పెక్టర్స్, ఎస్ఐ.లు తదితరులు పాల్గొన్నారు.

# 100 అడుగుల జాతీయ జెండాకు నిర్వహాణ గ్రహణం



అక్షర విజేత : తొర్రూరు, మహబూబాబాద్ ప్రతినిధి పట్టణ కేంద్రంలో ప్రభుత్వ జడ్పీ ఎస్ ఎస్ ప్రభుత్వ పాఠశాలలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఆనాటి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో అభివృద్ధి కమిటీ చైర్మన్ బాధ్యతలు స్వీకరించిన వ్యక్తి నిర్వహణ కమిటీ పేరుతో లక్షల్లో నిధులు సేకరించి, 100 ఫీట్ల జాతీయ జెండాను ఏర్పరిచి, జెండా చినిగినా కూడా పట్టించుకోకపోవడంతో చర్చనీయాంశంగా మారింది. లక్షల్లో వసూలు చేసి లక్షణంగా గాలికి వదిలేయడంతో, జాతీయ జెండా అవమానానికి గురికాక తప్పలేదని స్థానికులు బావాటంగా చర్చించుకుంటున్నారు. స్వాతంత్ర దినోత్సవం సంతరిస్తున్న సమయంలో ఇలాంటి పరిస్థితులు జాతీయ జెండాకు రావడం దౌర్భాగ్యం.ఆనాడు జెండా నిర్వహణ కమిటీ కి బాధ్యత వహించిన వ్యక్తులు, జెండా వైపు తొంగి చూడకపోవడం ఏంటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. మాజీ మంత్రి అండదండలతో ప్రభుత్వ పాఠశాలలో ఎలాంటి అనుమతులు లేకుండా, ఇష్టారాజ్యంగా 100 అడుగుల జాతీయ జెండాను నిర్మించి, "పేరు పెద్ద ఊరు దిబ్బగా"మార్చడం గమనార్హం. జెండాను బాధ్యతగా నిర్మించి, పర్యవేక్షణ మరిచిన నిర్వహణ కమిటీ పై, ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు . జెండా నిర్మాణ పేరుతో లక్షల్లో నిధులు సమీకరించి, ఆచరణలో హాలసత్వం వహించడం, విశేషం. ప్రభుత్వ స్కూల్లో జాతీయ జెండాను నిర్మించి పర్యవేక్షణ విస్మరించిన వారే హైకోర్టు ఆశ్రయించి ప్రభుత్వ ఉపాధ్యాయులకు నోటీసులు ఇవ్వడం హాస్యస్పదంగా మారింది. బాధ్యత మరిచిన వ్యక్తులే, "ఉట్టికేగలేనమ్మ ఆకాశానికి ఎగురుతానన్న చందంగా"వీళ్ళ తీరు ఉండడం విశేషం. ఈ అంశంపై జిల్లా కలెక్టర్, విచారణ చేపట్టి, 100 అడుగుల జెండా నిర్మాణానికి, సంబంధించి వ్యక్తులపై సమగ్ర విచారణ చేపట్టి, జాతీయ జెండాను, అవమానానికి గురిచేసిన కమిటీ సభ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకొని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ప్రజలు విశ్వసిస్తున్నారు.

Printed, published and owned by B.ANILKUMAR,H.NO 2-6 , tharigoppula, jangaon dist ; pin : 506224 , Telangana state, published at DAIWIK PUBLICATIONS PVT.LTD.Printed at SNEHITHA PRINTERS ,HNO :2-6 , tharigoppula ,jangan Dist .Pin 506224 , Telangana state .
Editor B.ANILKUMAR ,RNI NUMBER TELTEL/2021/81079 ,Cell :7702866885 , vijethatelugudaily@gmail.com